శ్రీ

ఆంధ్ర రఘువంశము.

ఆదిపూడి సోమనాథరాయ

ప్రణీతము

పద్యకావ్యము

సంపూర్ణ సంస్కృత రఘువంశసమేతము

మొదటికూర్పు.

కాకినాడ:

స్కృప్ అండ్ కంపెనియందు

ముద్రితము.

౧౯౧౩

కాంశ] కాపీరైటు రిజిష్టర్డు. [దీనివెల రు ౧-౦-

894.8131
SOM-A

26675
30.7.75

పీఠిక

నిర్గతాసు న వా కస్య కాళిదాసస్య సూక్తిషు
ప్రీతిర్మధురసార్ద్రాసు మంజరీష్వివ జాయతే। † (బాణకవి.)

మహోన్నతదశ ననుభవించిన ప్రతిదేశమునకును లలామభూతుఁడైన యొక కవి యుండును. ఇతరకవులను గుఱించి దేశస్థు లెట్టియభిప్రాయభేదములు కలవారైనను ఆ కవిశేఖరుని యెడమాత్ర మనన్యసామాన్యగౌరవము కలవారలై యుందురు. ఆకవిపుంగవుని దివ్యవాణియే యాదేశమందలి వాఙ్మయవృక్షమునకు నాలవాలంబు. జనుల యౌన్నత్యభావాభివృద్ధికి నదియే ముఖ్యాధారంబు. ఇంతయేల? ఆదేశమందలి జనుల నిత్యకృత్యములందును ఆకవిసార్వభౌముని ప్రతిభయే ప్రతిబింబితంబగుచుండును. గ్రీసుదేశపు హోమరు, ఇటలీవాఁడగు డ్యాంటి, ఇంగ్లీషువారి షేక్స్పియర్, మన కాళిదాసుఁడు మొదలగు మహనీయు లాయాదేశపుఁ గవిపుంగవులకుఁ గులగురువులై యున్నవారు. హోమర్ కవినిగూర్చి గ్రీకువా రపరిమితభక్తిప్రేరితులై ఏడు పట్టణములవారు 'అతఁడు మాపట్టణముననే పుట్టె' నని హోరాహోరిగ వాదాడుచుండిరి. డ్యాంటి కవినిగుఱించి యిటాలియనులకు నభిమానము మెండు. షేక్స్పియరు విషయమై యింగ్లీషువారికిఁ గలభక్తి 'హిందూదేశమునైన వదులుకొందుముగాని షేక్స్పియరును వదల' మని యొకానొక పండితుఁడు చెప్పినమాటవలననే స్పష్టమగుచున్నది! మన దేశమగు భరతఖండంబునందంతటను వేలకొలఁది సంవత్సరములనుండియుఁ 'గవి కులగురుం' డనియుఁ, 'గవితాదేవికి విలాసం' బనియు * నసమానయశంబువడసినవాఁడు కాళిదాసుఁడు. ఈతఁడీఖండంబునఁగాక ఖండాంతరంబులయందును రసికులచేఁ గవిశ్రేష్ఠుండని పొగడ్తగన్నవాఁడు ‡ కావున హిందూదేశముయొక్క జాతీయకవి కాళిదాసుఁడనియే చెప్పవలసియున్నది.

ఇట్లు కవిసార్వభౌముఁడైన కాళిదాసునికీర్తిదుందుభి యీదేశమునందు వేలకొలఁది సంవత్సరములనుండియు నెడతెగక మ్రోగుచున్నను మనవారికిఁగల చరిత్రవిషయకమైన యౌదాసీన్యమువలన, మనకు నీకవిశ్రేష్ఠుని గుఱించి యేమియుఁ దెలియదు. అతఁ

---

† తేనెతోమాగి యార్ద్రతఁజెందినమంజరిఁ జూచిన నెట్టియానందము కలుగునో, కాళిదాసుని చక్కని కవిత్వము వినిన నట్టియానంద మేరికిఁగలుగకుండును?

* 'కవి కులగురుః కాళిదాసోవిలాసః' అను జయదేవునివాక్యము సుప్రసిద్ధమే.

‡ శాకుంతలనాటకముఁజూచి యానందముఁ బట్టలేక శార్మణ్యపండితుండగు గటె నృత్యముచేసెనన్న జనవార్త యింగ్లీషుభాషాజ్ఞానము గలవారందఱు నెఱింగినదియే.

డేజాతివాఁడు? ఎచ్చటివాఁడు? ఏకాలపువాఁడు? అతని తలిదండ్రులెవ్వారు? అను ప్రశ్నములకు నిశ్చయాత్మకంబులయిన ప్రత్యుత్తరంబు లిచ్చుటకు నేమియు సాధనములు లేవు. పౌరస్త్యపాశ్చాత్యపండితులుకొందఱిందునుగుఱించి యిదమిత్థమని తేల్చుటకు వాఙ్మయంబునంతయుఁ బెక్కుతెఱంగులఁ బరిశోధించి చూచిరి. కాని యేదియు నిశ్చయముగఁ దెల్పఁజాలరైరి. కాళిదాసుఁడు సారస్వతుఁడని యొక్కఁడును, ఆంధ్రుఁడని మఱియొక్కఁడును; కాశ్మీరజుఁడని యొక్కఁడును, ఉజ్జయినీ నివాసుఁడని మఱియొక్కఁడును; విక్రమార్కుని కాలమువాఁడని యొక్కఁడును, భోజరాజ సమకాలికుఁడని మఱియొక్కఁడును, చెప్పుచుఁ బండితులు పలుపోకలఁ బోవుచున్నవారు!

వేర్వేఱు వాదములన్నియుఁజూడ శాకుంతల రఘువంశాది కావ్యకర్తయగు కాళిదాసుఁడు గౌడబ్రాహ్మణుఁడనియు, ఉజ్జయినీ నివాసుఁడనియు, ఆఱవ శతాబ్దమునందుండినవాఁడనియుఁ బెక్కుపండితుల యభిప్రాయమైయున్నట్లు కానవచ్చుచున్నది.

కాలిదాసునిచే రచింపఁబడిన కావ్యములు నాలుగు: రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ఋతుసంహారము; నాటకములు మూఁడు: శాకుంతలము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రము. ఇవన్నియు గుమ్మడికాయయంతేసి ముత్యములే. కాని యిందును భేదముచేయవలయునన్న కావ్యములలో రఘువంశమును, నాటకములలో శాకుంతలమును ననుపమేయకావ్యసృష్టియని చెప్పవలసియున్నది.

ప్రస్తుతవిషయము రఘువంశము, దాని యాంధ్రీకరణము. ఇది గీర్వాణప్రౌఢప్రబంధములకు శిరోభూషణము. ‘తేనేసోఁక నోరు తియ్యనయగునీతి’ సాధారణవ్యుత్పత్తిజ్ఞానముగలవారికిని జక్కఁగనర్థమిచ్చు ద్రాక్షాపాకంబునకు సొగసైన తార్కాణంబు. ఇందు సూర్యవంశపు రాజపుంగవులవంశము పందొమ్మిది సర్గములలో వర్ణింపఁబడియున్నది. మొదటి పదునేడుసర్గములలో దిలీపుఁడు, రఘువు, అజుఁడు, దశరథుఁడు, రాముఁడు, కుశుఁడు, అతిథి యను రాజులవర్ణనంబును, పదునెనిమిదవసర్గమునందు నతిథివంశజులవర్ణనంబును, పందొమ్మిదవసర్గమునందుఁ జివరవాఁడైన యగ్నివర్ణుని శృంగారచేష్టావర్ణనంబును గలవు.

ఈమహాకావ్యమును ఇదివఱకుఁ దెనుఁగుచేసిన పూర్వకవి అవుసూరి కిచ్చయ్యకాని యీతని భాషాంతరమునకును, శ్రీ సోమనాథరావుగారి యాంధ్రీకరణమునకును భేదముకలదు. కిచ్చయ మూలమును శబ్దశః తెనిఁగింపలేదు. మూలమందలి భావమును మనస్సునందిడుకొని దానిని దన యిష్టము వచ్చినశబ్దముల వర్ణించెను. శ్రీయుత సోమనాథరావుగారు, మూలమందలి శబ్దముతోడను, అర్థముతోడను భాషాంతరము తులఁదూగినట్లుండవలయు నన్నయుద్దేశముతోఁ దెలింగించియున్నవారు. అందుచే మూలమునందు లేని పదముగాని, భావముగాని వీరిభాషాంతరమునందు నుండదు. ఇట్లు భాషాంతరముచేయు

టంగా ఈ యుభయకవులును వేఱుత్రోవలంబోయిరి. సంస్కృతగ్రంథములను తెలిఁగిం చిన నన్నయ తిక్కనాది పూర్వకవులందఱును కిచ్చయ మార్గమునె యవలంబించియు న్నారు. అనఁగా వారు మూలమునందలి కథను మాత్రము గైకొని స్వతంత్రకావ్యములను రచించిరి. వారియుద్దేశము స్వతంత్రకావ్యములను వ్రాయుట. ఇప్పుడు సోమనాథరావు గారు త్రొక్కినది నూతనమార్గము. ఇట్లు చేయుట ప్రతిపదార్థము చెప్పుటయే. గద్యము నందుఁ బ్రతిపదార్థము చెప్పుట సులభము గాని భావయుక్తమైన యర్థమునన్నట్లు పద్యము నందుఁ జెప్పుట మిక్కిలి కష్టసాధ్యము. శ్రీ సోమనాథరావుగారు మూలమునందలి యొక్కొకపద్యములోని యర్థము తెలుఁగున నొక్కొకపద్యమునందు వర్ణించిరి. కిచ్చయ కవిత్వమునకును సోమనాథరావుగారి కవిత్వమునకును గలభేదము తెల్పుటకై యీక్రింది యుదాహరణముల నిచ్చుచున్నాఁడను:—

మూలము. సర్గ. ౧. శ్లో. ౩.

మందః కవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః॥

కిచ్చయ్య

ఉ॥ ఉన్నతమర్త్యలభ్యపద ♦ మొందెడవన్నతి నూర్ధ్వబాహుఁడై
యున్న సగర్వఖర్వమను ♦ జోత్తముకైవడి మందబుద్ధినై
కొన్ననరుండు సాధుకవి ♦ కుంజరకీర్తి గ్రహింపనెంచినన్
సన్నుతి చేయఁబోవుదురొ ♦ సత్కవులైన సమస్తభూజనుల్॥

సోమనాథరావుగారు

మందుఁడను నేను గవియశ ♦ మందఁగోరి । పరమపరిహాసమున కిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికినందంగఁ ♦ బోలుఫలముఁ । బడయఁగోరెత్తు నప్పొట్టి ♦ వానికరణి॥

మూలము. సర్గ. ౬. శ్లో. ౨౮.

అనేనపర్యాసయతాశ్రుబిందూన్ । ముక్తాఫలస్థూలతమాన్ స్తనేషు
ప్రత్యర్పితాః శత్రువిలాసినీనా । మున్ముచ్యసూత్రేణ వినైవ హారాః॥

కిచ్చయ్య

చ॥ పొలఁతిరో! విన్ముముత్తియపుఁ ♦ బూసలఁబోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథి ధాత్రిపవ ♦ ధూస్తనపాళిని బ్రస్తరించు నీ
కవితమహౌజుఁడైన మహి ♦ కాంతుని చేత సమర్పితంబులై
యలరె గృహీఽసూత్రకము ♦ లై తనుమౌక్తికతారహారముల్॥

సోమనాథరావుగారు

అశ్రుబిందులు ముత్తెమ్ము♦లంత వేసి । వైరికాంతలచనులపైఁ ♦ బ్రస్తరించి
యితఁడు మున్గొన్నసరులకుఁ ♦ బ్రతిగ నిడిన । దారములులేనిదండల ♦ తీరుగొలిపె॥

మహానదీప్రవాహం బెచ్చటఁ జూచినను కనులకు మనోహరంబుగఁ గానఁబడునట్లు ఈకావ్యమందలి ప్రతిసర్గమును, ప్రతిశ్లోకమును కవియొక్క యపూర్వప్రతిభను వెల్లడి చేయుచుఁ, జదువరులచిత్తవృత్తిని ఆకర్షించుకొనును. కావున నీకావ్యమునం దీభాగము బాగున్నది. ఈభాగము బాగులేదు, అని చెప్పుట యసాధ్యము. అయినను ౨ వ సర్గములోని సింహదిలీపుల సంవాదము. ౩ వ సర్గములోని ఇంద్రరఘువుల సంవాదము. ౬ వ సర్గములోని ఇందుమతీస్వయంవరము. ౭ వ సర్గములోని యుద్ధవర్ణనము. ౮ వ సర్గములోని అజునిశోకము. ౯ వ సర్గములోని వసంతర్తువర్ణనము. ౧౩ వ సర్గములోని పుష్పకారూఢుఁడైన రామునిచేఁజేయఁబడిన భూస్థలాదివర్ణనము. ౧౬ వ సర్గములోని స్త్రీరూపధారిణియైన అయోధ్యాపురికిని కుశునకును జరగిన సంవాదము. చివరసర్గమునందలి శృంగారవర్ణనము. అనునవి ఈకావ్యమను రత్నరాశిలోని కించిత్ స్థూలరత్నములు. ఈకథాభాగముల నెన్నిసారులు చదివినను తనివితీరదనియే నాయభిప్రాయము. కావున రఘువంశమును ఆంధ్రీకరించినకవి యీఘట్టముల నెట్లు తెనిఁగించెనో చూచినఁజాలును ఈవర్ణనములు రసవంతములుగనున్న కావ్యమంతయు రసవంతముగ నున్నదనియే యర్థము.

పైనివర్ణింపఁబడిన ప్రకరణములన్నియు శ్రీసోమనాథరావుగారి రఘువంశమునందు రసవంతములుగ వర్ణింపఁబడుటయే గాక జనసామాన్యమునకుఁగూడ సహజముగ నర్థమగునట్లు సులభశైలిని వ్రాయఁబడినవి.

ఇట్లు శ్రీయుతసోమనాథరావుగారు ఈమహాకవియొక్క మహాకావ్యమందలి యర్థమంతయు గీర్వాణభాష నెఱుఁగనివారుకూడ సులభముగఁ దెలిసికొనునట్లు తెనిఁగించి యాంధ్రలోకముయొక్క కృతజ్ఞతకుఁ బాత్రులైరని చూచుటకు వారిమిత్రుఁడనగు నేనెంతయు సంతసించుచున్నాఁడను.

కె. వి. లక్ష్మణరావు.

ఉపోద్ఘాతము.

26615
25-3-73

మత్పుత్రికారత్నంబగు శ్రీమతి మండువ శకుంతలాదేవి ౧౮౯౬ వ సం॥రము మే ౮ వ తేదీకి సరియగు దుర్ముఖినామసంవత్సర వైశాఖ బహుళ ౧౧ శుక్రవారమున నుదయించెను. అంత విద్యావంతురాలు కాకపోయినను సుగుణసంపదలో మాత్ర మేస్త్రీరత్నమునకును దీసిపోక కనికరము, అడఁకువ, యోర్పు, పరిశుద్ధమైన ఋజువర్తన, దైవభక్తి మొదలగు సుగుణములచే నొప్పారుచుండెను. ఈ సుగుణసౌందర్యరాశిని ౧౬ వ యేట అనఁగా ౧౯౧౧ వ సం॥రం జూన్ ౧౧ వ తేదీకి సరియయిన విరోధికృన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధపూర్ణిమా భానువాసరమున హైదరాబాదు బాకారములోని మన్మిత్రులగు మ॥ శ్రీ దిట్టకవి లక్ష్మీనారాయణరావు పంతులుగారి తోఁటలోఁ జిత్రకళావిశారదులగు మ॥ శ్రీ మండువ వేంకటరావు పంతులుగారికిచ్చి మత్పోషకులగు పిఠాపురము నగాలభూపతుల సహాయంబున యథావిధిగ వివాహంబు జరగింపఁ గలిగితిని. బంధువుల యొక్కయుఁ గొందఱు మిత్రులయొక్కయు నాదరణకు దూరముగావలసివచ్చినను సరకుగొనక కేవలము సుగుణసంపదనే వరియించి బీదరాలైన నాకుమార్తెను వివాహముచేసికొన్నందులకై మ॥ శ్రీ వేంకటరావు పంతులుగారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

వివాహానంతరము కొన్నిమాసములకు శకుంతలాదేవి జబ్బుపడినందున భార్యాభర్తలిరువురును పిఠాపురమునకు వచ్చి దసరా దీపావళులు దీరిన తరువాత వేంకటరావుగారు బొంబాయికి వెళ్లి ౪౦ రూపాయల వేతనముమీఁద నొక ఫొటోగ్రాఫిక్ కంపెనీలోఁ గుదురుకొని శకుంతలమ్మను బంపుమని వ్రాసిరి. ౧౯౧౨ వ సం॥ర ఫిబ్రవరి ౯ వ తేదీని స్వయముగా నేనే మాయమ్మాయిని దీసికొనివెళ్లి ౧౧ వ తేదీని బొంబాయిలో నామె భర్తగారి స్వాధీనముచేసి వచ్చితిని. అదే మార్చి ౧౦ వ తేది సాయంకాలము గదిలోఁ గూర్చుండి శ్రీమద్భాగవతములోని ప్రహ్లాదచరిత్రను జదువుచుండఁగాఁ బైవెలుఁగుచున్న దీపముయొక్క గాజుబుడ్డి పగిలి యొకముక్క శకుంతలమ్మపైఁ బడెను. భయపడి తటాలున నెగురఁగా దీపము తలకుఁదగిలి యొడలిమీఁద నూనెతోఁ గూడఁ బడి చీరయంతయు నొక్కసారిగ నంటుకొని భగ్గున మండఁజొచ్చెను. ఇంతలో వెలుపలనున్న భర్త పరువెత్తుకొనివచ్చి చేయిమూతులఁ గాల్చుకొని యెన్నియోవిధముల నార్పఁ బ్రయత్నించినను కార్యములేకపోయెను. శకుంతల తత్సమయమున భర్తనుగూర్చి మీరు చేతులను గాల్చుకొనకుఁడని యెన్నియోవిధముల వేఁడికొనెనఁట. ఇంతలో నిరుగుపొరుగులవారు వచ్చి కాలియున్న శకుంతల దేహముపై నీరుదెచ్చి పోసిరి. దానితో శరీరమంతయుఁ నిముసములో నుబ్బిపోయెను. తత్క్షణమే సమీపమందున్న తేజపాల్ వైద్యశాలకుఁ గొంపోఁ

బడెను. పోవునపుడు పరమేశ్వరునిగూర్చి ‘పరమాత్మా! నాకెవ్వరును లేరు. నీవె తల్లివి. నీవె తండ్రివి’ అని బిగ్గఱగా విలపించెనఁట.

ఇట్లు నాప్రియపుత్రిక బొంబాయి వైద్యశాలలో ౧౯౧౨ వ సం॥ మార్చి ౧౧ వ తేదీకి సరియగు విరోధికృన్నామసంవత్సర ఫాల్గుణ బహుళ అష్టమీ సోమవారము రాత్రి ౭ గంటలకుఁ బరమేశ్వరుని పాదారవిందములఁ జేరికొనియెను. నేనును నాధర్మపత్నియు నపారమైన దుఃఖసాగరములో మునిఁగిపోయితిమి.

నన్నోదార్చుటకై యొకనాఁడు వసిష్ఠులవంటి బ్ర॥ శ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు నాయింటికి విజయముచేసి పైనుండి పుష్పహారముపడి మృతినొందిన రఘువంశములోని యిందుమతీదేవియొక్క చరిత్రను దెలిపి నన్నూరడించిరి. అప్పుడే నాచేతనైనట్లు రఘువంశమును దెనిఁగించి మాయమ్మాయికి నంకితమొనర్పవలెననెడికోరిక నాకు జనియించెను. ఏప్రల్ ౧౦ వ తేదీనాఁడు ప్రారంభించి మధ్య నెన్నియంతరాయములు తటస్థించినను బరమేశ్వరుని సంపూర్ణానుగ్రహముచే అక్టోబరు 26 వ తేదీనాటికి ముగింపఁగలిగితిని. నాకుఁ గలిగిన కొన్నిసందేహములనుగూడ బ్ర॥ శ్రీ మల్లయ్యశాస్త్రిగారే నివారించుచు వచ్చిరి. బ్ర॥ శ్రీ పేరి పేరయ్యశాస్త్రిగారు మిక్కిలి యోపికతో ౧౦ సర్గలను బరిశీలించిరి. బ్ర॥ శ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు దీనిని అవ్యాజవాత్సల్యముతో నామూలాగ్రముగఁ బరికించి యచ్చుతప్పులనుగూడ దిద్ది నాకు మహోపకారమొనర్చిరి. నాశ్రేయస్సునే యెప్పుడునుగోరు మన్మిత్రులగు మ॥ శ్రీ కే. వి. లక్ష్మణరావు పంతులు ఎం. ఏ. గారు ఎన్నియో గొప్పకార్యములుండినను గూడఁ దీరికచేసికొని దీనికిఁ బీఠికను వ్రాసిరి. శోకసమయమున నన్నెందఱో మిత్రులు పరామర్శించిరి. ఎందఱో స్నేహితులు నేను ‘దేహి’ యని చేయిచాపఁగానే ధనమునొసంగి యీపుస్తకము వెలువడునట్లు చేసిరి. స్కేప్ అండ్ కంపెనీవారు తమచేతనైనంత చవుకగను జక్కగను శీఘ్రముగను దీని నచ్చొత్తించిరి. వీరి కందఱికిని నాకృతజ్ఞతాపూర్వక వందనముల హృదయపూర్వకముగా సమర్పించుచున్నాఁడను. మా శకుంతలమ్మను ఈపుస్తకరూపముగాఁ జిరకాలము జీవింపఁజేయుటకుఁ బరమకరుణాళువగు పరమేశ్వరునిం బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు
సజ్జనసేవకుఁడు,
ఆదిపూడి సోమనాథరావు.

పీఠాపురము,
౨౦ మార్చి ౧౯౧౩

శ్రీమతి మందువ శకుంతలాదేవి.

అంకితము.

గీ. శ్రీకరుని దుఃఖహరుని లో ♦ కైకగురునిఁ
గవివరమనోంబుజాతభా ♦ స్కరునిఁ గొలిచి
కాళిదాసుని రఘువంశ ♦ కావ్యమునకుఁ
దెనుఁగుఁగావించి నానేర్చు ♦ తీరునందు. ౧

గీ. ఇందుమతివలె మరణము ♦ నందినట్టి
విమలగుణమణిఖని యయి ♦ వెలిఁగినట్టి
సుతశకుంతలకిడితి నం ♦ కితముగాఁగ
దనరుగాకిది యాచంద్ర ♦ తారకముగ. ౨

శ్రీ

రఘువంశమ్

ప్రథమః సర్గః.

వాగర్థావివసంపృక్తౌ । వాగర్థప్రతిపత్తయే
జగతః పితరౌవందే । పార్వతీ పరమేశ్వరౌ॥ ౧

క్వసూర్యప్రభవోవంశః । క్వచాల్ప విషయామతిః
తితీర్షుర్దుస్తరంమోహా । దుడుపేనాస్మిసాగరం॥ ౨

మందఃకవియశఃప్రార్థీ । గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యేఫలేలోభా । దుద్బాహురివవామనః॥ ౩

అథవాకృతవాగ్ద్వారే । వంశేస్మిన్పూర్వసూరిభిః
మణౌవజ్రసముత్కీర్ణే । సూత్రస్యేవాస్తిమేగతిః॥ ౪

సోహమాజన్మశుద్ధానా । మాఫలోదయకర్మణాం
ఆసముద్రక్షితీశానా । మానాకరథవర్త్మనాం॥ ౫

యథావిధిహుతాగ్నీనాం । యథాకామార్చితార్థినాం
యథాపరాధదండానాం । యథాకాలప్రబోధినాం॥ ౬

త్యాగాయసంభృతార్థానాం । సత్యాయమితభాషిణాం
యశసేవిజిగీషూణాం । ప్రజాయైగృహమేధినాం॥ ౭

శైశవేభ్యస్త విద్యానాం । యౌవనే విషయైషిణాం
వార్ధకేమునివృత్తీనాం । యోగేనాంతేతనుత్యజాం॥ ౮

రఘూణామన్వయంవక్ష్యే । తనువాగ్విభవోపిసన్
తద్గుణైః కర్ణమాగత్య । చాపలాయప్రచోదితః॥ ౯

శ్రీ

ర ఘు వం శ ము.

ప్రథమాశ్వాసము.

గీతములు.

వాక్కు నర్థంబు గలసిన ♦ పగిదిఁ గలసి । యఖిలజగములతలిదండ్రు ♦ లయినయట్టి
పార్వతీపరమేశుల ♦ భక్తిఁ గొలుతు । నమలవాగర్థ విజ్ఞాన ♦ మమరుకొఱకు. ౧

అల్పమౌనాదుమతి యేడ ♦ యతులమైన । సూర్యవంశచరిత్రంపు ♦ సుద్ది యేడ
తెలివితక్కువచేఁ జిన్న ♦ తెప్పనెక్కి । దాఁటఁగోరితి నౌర దు ♦ స్తరపుజలధి॥ ౨

మందుఁడను నేను గవియశ ♦ మందఁగోరి । పరమపరిహాసమున కిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికి నందంగఁ ♦ బోలుఫలము । బడయఁ గేలెత్తు నప్పొట్టి ♦ వానికరణి॥ ౩

కాని యీవంశమునఁ బూర్వ ♦ కవివిచిత్ర ♦ వాగ్రచితమైన ద్వారంబు ♦ వఱలుఁగాదె
వజ్రకృతరత్నరంధ్రంబుఁ ♦ బట్టిపోవు । దారమునుబోలెఁ బోయెద ♦ దానిఁబట్టి॥ ౪

జన్మమాదిగ శుద్ధులై ♦ చనుచునుండ్రు । ఫలములగుదాఁకఁ గార్యముల్ ♦ సలుపుచుండ్రు
జలధివఱకున్న ధరనేలి ♦ చెలఁగుచుండ్రు । నాకపర్యంతరథమార్గ ♦ మమరియుండ్రు॥

విధివిహితమైనయట్టి స ♦ ద్విధిని వేల్చి । తగిన కామితములనర్థి ♦ తతులఁ దనిపి
తప్పులకునెల్ల సరియైన ♦ దండమొసఁగి । సమయవిస్ఫూర్తి సతతంబు ♦ సంచరింత్రు॥

కడుధనమ్ము గడింత్రు త్యా ♦ గమ్ముకొఱకు । నతిమితమ్ము వచింత్రు స ♦ త్యమ్ముకొఱకు
గెల్వఁగోరుచునుందురు ♦ కీర్తికొఱకుఁ । గాంతురు గృహస్థధర్మమ్ము ♦ సంతుకొఱకు॥ ౭

అఖిలవిద్యలు బాల్యాన ♦ నభ్యసించి । యౌవనంబున విషయసౌ ♦ ఖ్యములఁ గాంచి
ముదిమిగదిసిన మునివృత్తిఁ ♦ బొదలుచుండి । యంతమున యోగులగుచు దే ♦ హముత్యజింత్రు॥

ఇట్టి రఘువంశవీరుల ♦ యుద్ధచరిత । నుడివెదను వాక్చమత్కృతి ♦ న్యూనమైనఁ
గర్ణములఁజేరి తద్గుణ ♦ గణము నాకు । గొప్పచాపల్యమును బురి ♦ కొల్పెఁగాన॥ ౯

తంసంతః శ్రోతుమర్హంతి । సదసద్వ్యక్తిహేతవః
హేమ్నః సంలక్ష్యతేహ్యగ్నౌ । విశుద్ధిః శ్యామికాపివా॥

వైవస్వతో మనుర్నామ । మాననీయోమనీషిణాం
ఆసీన్మహీక్షితామాద్యః । ప్రణవశ్ఛందసామివ॥

తదన్వయే శుద్ధిమతి । ప్రసూతే శుద్ధిమత్తరః
దిలీపఇతిరాజేందు । రిందుః క్షీరనిధావివ॥

వ్యూఢోరస్కోవృషస్కంధః । సాలప్రాంశుర్మహాభుజః
ఆత్మకర్మక్షమం దేహం । క్షాత్రోధర్మ ఇవాశ్రితః॥

సర్వాతిరిక్తసారేణ । సర్వతేజోభిభావినా
స్థితః సర్వోన్నతేనోర్వీం । క్రాన్త్వామేరురివాత్మనా॥

ఆకార సదృశప్రజ్ఞః । ప్రజ్ఞయాసదృశాగమః
ఆగమైః సదృశారంభ । ఆరంభ సదృశోదయః॥

భీమకాంతైర్నృపగుణైః । స్సబభూవోపజీవినాం
అధృష్యశ్చాభిగమ్యశ్చ । యాదోరత్నైరివార్ణవః
రేఖామాత్రమపిక్షుణ్ణా । దామనోర్వర్త్మనః పరం
నవ్యతీయుః ప్రజాస్తస్య । నియంతుర్నేమి వృత్తయః॥

ప్రజానామేవ భూత్యర్థం । సతాభ్యోబలిమగ్రహీత్
సహస్రగుణముత్స్రష్టు । మాదత్తే హిరసంరవిః॥

సేనాపరిచ్ఛదస్తస్య । ద్వయమేవార్థసాధనం
శాస్త్రేష్వకుంఠితాబుద్ధి । ర్మౌర్వీధనుషిచాతతా॥

తస్యసంవృతమంత్రస్య । గూఢాకారేంగితస్యచ
ఫలానుమేయాః ప్రారంభాః । సంస్కారాః ప్రాక్తనాఇవ॥

జుగోపాత్మానమత్రస్తో । భేజేధర్మమనాతురః
అగృధ్నురాదదేసోర్థ । మసక్తః సుఖమన్వభూత్॥

జ్ఞానేమౌనం క్షమాశక్తౌ । త్యాగేశ్లాఘావిపర్యయః
గుణాగుణానుబంధిత్వా । త్తస్యసప్రసవాఇవ॥

వైఁడినిగ్గులమో కాదో ♦ వహ్నియందె। యరయఁదగి యుండునట్టులే ♦ యార్యులెన్నఁ
దప్పులొప్పుల నరయఁగాఁ ♦ దగినవారు। గాన వారలె పరికింత్రు ♦ గాకదీని॥ ౧౦

వేదములకెట్టు లోంకార ♦ మాదియగునొ। యట్లె ధరణీశులకునెల్ల ♦ నాదియగుచుఁ
దనరె వైవస్వతుండను ♦ మనువుపుట్టి। బుధజనావళికెల్లను ♦ బూజ్యుఁడగుచు॥ ౧౧

అతనిపరిశుద్ధవంశాన ♦ నవతరించెఁ। బరమపావనుఁడగు దిలీ♦ప ప్రభుండు
రాజచంద్రుండు చంద్రుండు ♦ తేజమొప్ప। క్షీరవార్ధిఁబుట్టిన ♦ చెన్నుగోఁప॥ ౧౨

ఆనృపస్కంధు నురమెన్న ♦ నతివిశాల। మమ్మహాభుజుదీర్ఘ దే♦హమ్ము చూడ
సాలనృశోభ మాతఁడో ♦ స్వకీయార్హ। తనువుఁదాలిచిపొల్చు క్షా♦త్రముదలంప॥ ౧౩

సర్వమునుమించి శక్తి తే♦జములచేత। విక్రమంబున నుర్వర ♦ నాక్రమించి
మించెనానృపు దేహంబు ♦ మేరువట్టు। లుర్వి సర్వోన్నతంబయి ♦ యొప్పుచుండి॥ ౧౪

అతని మూర్తికిఁదగియుండు ♦ నతనిప్రజ్ఞ। యతని ప్రజ్ఞకుఁదగియుండు ♦ నతనివిద్య
యతని విద్యకుఁదగియుండు ♦ నతనిపనులు। అతనిపనులకు ఫలములు ♦ నట్లెయుండు॥ ౧౫

గమ్యుఁడు నగమ్యుఁడైయొప్పె ♦ సౌమ్యభీమ। రాజగుణముల నాశ్రిత♦రాజి కతఁడు
రత్నములఁ గ్రూరజలచర ♦ వ్రాతములను। రాజిలుచునుండు నామహా♦ర్ణవముకరణి॥ ౧౬

మనువునుండియు నలిగిన ♦ మార్గమందు। నొక్కగీఁతయు దాఁటక ♦ యుర్విపాలు
ప్రజలు నడచుచునుందురు ♦ రథనియంత। నేర్పుమీఱఁగ నడపిన ♦ నేమిగతిని॥ ౧౭

ప్రజలయభివృద్ధియే దృష్టి ♦ పథమునందు। నునిచి యారాజుపన్నులఁ ♦ గొనుచునుండు
వేయి మడుఁగుల నియ్యఁగా ♦ వేఁడివెలుఁగు। కోరియేకాదె రసమును ♦ గొనుచునుండు॥

అతని పరికరమెన్నఁగా ♦ నతని బలమె। యర్థసాధకములు రెండె ♦ యతని కవని
శాస్త్రములఁజొచ్చి చెదరని ♦ సారబుద్ధి। యతులమైవింట నొప్పెడు ♦ నల్లెత్రాడు॥

గుప్తమైన విచారమ్ము ♦ గూఢమైన। హావభావముగల యట్టి ♦ యానృపాలు
కార్యజాతమ్ము పూర్వ సం♦స్కారమట్లు। ఫలముచేతనె యూహింప ♦ నలవియుండు॥

భయములేకయె తన్నుఁ గా♦పాడికొనియె। నాతురములేకయే ధర్మ ♦ మాచరించె
నాసలేకయె గ్రహియించె ♦ నర్థములను। సక్తిలేకయె భోగించె ♦ సౌఖ్యములను॥ ౨౧

జ్ఞానమం దొప్పెమౌనంబు ♦ శక్తియందు। క్షమయుఁ ద్యాగంబునందు శ్లా♦ఘాపరక్తి
యతనిలోఁ బలనిట్లు గు♦ణాళి గలసి। తనరుచుండెను మిగుల సో♦దరులపగిది॥ ౨౨

అనాకృష్టస్యవిషయై । ర్విద్యానాం పారదృశ్వనః
తస్యధర్మరతేరాసీ । ద్వృద్ధత్వంజరసావినా॥ ౨౩

ప్రజానాం వినయాధానా । ద్రక్షణాద్భరణాదపి
సపితాపితరస్తాసాం । కేవలం జన్మహేతవః॥ ౨౪

స్థిత్యైదండయతోదండ్యా । న్పరిణేతుః ప్రసూతయే
అప్యర్థకామౌతస్యాస్తాం । ధర్మఏవమనీషిణః॥ ౨౫

దుదోహగాం సయజ్ఞాయ । సస్యాయమఘవాదివం
సంపద్వినిమయేనోభౌ । దధతుర్భువనద్వయం॥ ౨౬

నకిలానుయయుస్తస్య । రాజానోరక్షితుర్యశః
వ్యావృత్తాయత్పరస్వేభ్యః । శ్రుతౌతస్కరతాస్థితా॥ ౨౭

ద్వేష్యోపిసంమతఃశిష్ట । స్తస్యార్తస్యయథౌషధం
త్యాజ్యోదుష్టః ప్రియోప్యాసీ । దంగులీవోరగక్షతా॥ ౨౮

తంవేధావిదధేనూనం । మహాభూతసమాధినా
తథాహిసర్వేతస్యాస । న్పరార్థైకఫలాగుణాః॥ ౨౯

సవేలావప్రవలయాం । పరిఖీకృతసాగరాం
అనన్యశాసనాముర్వీం । శశాసైకపురీమివ॥ ౩౦

తస్యదాక్షిణ్యరూఢేన । నామ్నామగధవంశజా
పత్నీసుదక్షిణేత్యాసీ । దధ్వరస్యేవదక్షిణా॥ ౩౧

కళత్రవంతమాత్మాన । మవరోధేమహత్యపి
తయామేనేమనస్విన్యా । లక్ష్మ్యాచవసుధాధిపః॥ ౩౨

తస్యామాత్మానురూపాయా । మాత్మజన్మసముత్సుకః
విలంబితఫలైఃకాలం । సనినాయమనోరథైః॥ ౩౩

సంతానార్థాయవిధయే । స్వభుజాదవతారితా
తేనధూర్జగతోగుర్వీ । సచివేషునిచిక్షిపే॥ ౩౪

అథాభ్యర్చ్యవిధాతారం । ప్రయతౌపుత్రకామ్యయా
తౌదంపతీవశిష్ఠస్య । గురోర్జగ్మతురాశ్రమం॥ ౩౫

ఇంద్రియమ్ముల నానృపుఁ ♦ డీడ్వఁబడక । యతుల విద్యావిశారదుఁ ♦ డగుచుఁ వెలిఁగి
ధర్మరతుఁడౌట నతని సమృ♦ద్ధ్వమొందె । జరనుగల్గెడు వికృతి లే♦శమ్ము లేక॥ ౨౩

జనులరక్షించి పోషించి ♦ సంస్కరించి । యెంతయునుదయ నాథరా ♦ కాంతుఁ డేలి
వాస్తవంబగు తండ్రిగాఁ ♦ బరిణమింప । జన్మమునకునుమాత్రమే ♦ జనకులైరి॥ ౨౪

అమలశీలుఁడు విద్వాంసుఁ ♦ డఖిలభుండు । స్థితికి శిష్టార్హులౌవారి ♦ శిక్షసేయ
బిడ్డలను గాంచఁగాఁగోరి ♦ పెండ్లియాడ । నర్థకామమ్ములతని ధ♦ర్మాత్తృఁజేసె॥ ౨౫

అవనిపతియజ్ఞమునకయి ♦ యవనిఁ బిదికె । దేవపతి సస్యములకయి ♦ దివిని బిదికె
నిరువురిట్టులు తమతమ ♦ సిరులమార్చి । పోషణమొనర్చుచుండిరి భువిని ♦ దివిని. ౨౬

ప్రజలరక్షించునాతని ♦ భవ్యయశముఁ । బరధరాధిపు లనుకరిం♦పంగఁగలరె
పరధనమునుండి విడివడి ♦ సరగవచ్చి । తస్కరత్వంబుశ్రుతిలోనె ♦ తగులువడియె॥ ౨౭

ఆర్తునకు నౌషధంబట్టు ♦ లతనికెప్పుడు । శత్రువైనను శిష్టుండు ♦ సమ్మతుండు
పాముకఱచిన వ్రేలట్లు ♦ పరమమిత్రుఁ । డైనఁద్యాజ్యుండుదుష్టుఁడౌ ♦ మానవుండు॥ ౨౮

ఆమహాభూతములదేన ♦ నావిధాత । చేసెనో దానిచేతనే ♦ చేసెనతనిఁ
గాకయుండిన నాపరా♦ర్థైకఫలమె । యతని సర్వగుణమ్ముల ♦ నట్టులున్నె॥ ౨౯

ప్రబలమహావార్ధి పరిఖయై ♦ పరిఢవిల్ల । వేలచుట్టును జలధియై ♦ వేడ్కనింప
నన్యశాసనమింతయు ♦ నందనట్టి । ధరణి నేలెను దానొక్క ♦ పురముఁబోలె॥ ౩౦

శుద్ధదాక్షిణ్య సుగుణ ప్ర♦సిద్ధురాలు । మగధవంశానఁ బుట్టిన ♦ మాన్యురాలు
యజ్ఞదక్షిణకరణి వి♦ఖ్యాతురాలు । పరసుదక్షిణ యాతని♦పత్నియయ్యె॥ ౩౧

అంతిపురమున నెందఱో ♦ యతివలున్న । నామనస్విని తనపత్ని ♦ యగుటవలనఁ
గోరి సామ్రాజ్యలక్ష్మిఁ గై♦కొనుటవలనఁ । దన్ను సుకళత్రినంతుఁగఁ♦దలఁచెనతఁడు॥ ౩౨

ఆమెలోఁ దన్నుఁబోలిన ♦ యాత్మజన్ముఁ । బడయఁగాఁగోరి వాంఛిత ♦ ఫలముగనక
దీర్ఘమౌ కాలమునుబుచ్చె ♦ దేవియిపుడొ । యపుడొ గర్భిణియగునను♦నాసతోడ॥ ౩౩

సంతతికినైన విధులను ♦ సలుపు కొఱకుఁ । దన భుజమ్ములనుండిన ♦ ధరణిభార
మెల్లమెల్లన డించియూ ♦ నృపవరుండు । చక్కఁగానుంచె సారసి♦సచివులందు॥ ౩౪

ఆపవిత్రులు దంపతు ♦ లంతభక్తి । బ్రహ్మనర్చించి పుత్త్రునిఁ ♦ బడయనెంచి
గురుఁడగువసిష్ఠుఁజూచెడు ♦ కోర్కెమీఱ । నతని యాశ్రమమునుగూర్చి ♦ యరిగిరపుడు॥

స్నిగ్ధగంభీరనిర్ఘోష । మేకంస్యందనమాస్థితౌ
ప్రావృషేణ్యంపయోవాహం । విద్యుదైరావతావివ॥ ౩౬
మాభూదాశ్రమపీడేతి । పరిమేయపురస్సరౌ
అనుభావవిశేషాత్తు । సేనాపరివృతావివ॥ ౩౭
సేవ్యమానౌసుఖస్పర్శైః । సాలనిర్యాసగంధిభిః
పుష్పరేణూత్కిరైర్వాతై । రాధూతవనరాజిభిః॥ ౩౮
మనోభిరామాః శృణ్వంతౌ । రథనేమిస్వనోన్ముఖైః
షడ్జసంవాదినీఃకేకా । ద్విధాభిన్నాః శిఖండిభిః॥ ౩౯
పరస్పరాక్షిసాదృశ్య । మదూరోజ్ఝితవర్త్మసు
మృగద్వంద్వేషుపశ్యంతౌ । స్యందనాబద్ధదృష్టిషు॥ ౪౦
శ్రేణీబంధాద్వితన్వద్భి । రస్తంభాంతోరణస్రజం
సారసైఃకలనిర్హ్రాదైః । క్వచిదున్నమితాననౌ॥ ౪౧
పవనస్యానుకూలత్వాత్ । ప్రార్థనాసిద్ధిశంసినః
రజోభిస్తురగోత్కీర్ణై । రస్పృష్టాలకవేష్టనౌ॥ ౪౨
సరసీష్వరవిందానాం । వీచివిక్షోభశీతలం
ఆమోదముపజిఘ్రంతౌ । స్వనిఃశ్వాసానుకారిణం॥ ౪౩
గ్రామేష్వాత్మవిసృష్టేషు । యూపచిహ్నేషుయజ్వనాం
అమోఘాః ప్రతిగృహ్ణంతౌ । వర్ఘ్యానుపదమాశిషః॥ ౪౪
హైయంగవీనమాదాయ । ఘోషవృద్ధానుపస్థితాన్॥
నామధేయానిపృచ్ఛంతౌ । వన్యానాం మార్గశాఖినాం॥ ౪౫
కాప్యభిఖ్యాతయోరాసీ । ద్వ్రజతోఃశుద్ధవేషయోః
హిమనిర్ముక్తయోర్యోగే । చిత్రాచంద్రమసోరివ॥ ౪౬
తత్తద్భూమిపతిఃపత్న్యై । దర్శయన్ప్రియదర్శనః
అపిలంఘితమధ్వానం । బుబుధేనబుధోపమః॥ ౪౭
సదుష్ప్రాపయశాఃప్రాప । దాశ్రమంశ్రాంతవాహనః
సాయంసంయమినస్తస్య । మహర్షేర్మహిషీసఖః॥ ౪౮

మధురగంభీరనినదస♦మ్మానితంబు । స్యందనం బెక్కి వారున్న ♦ యపుడు చూడ
వర్షమేఘము మీఁదను ♦ వఱలుచుండు । విద్యుదైరావతమ్ముల ♦ విధముదోఁచె॥ ౩౬

పీడ యాశ్రమములకిడఁ ♦ గూడదనుచు । నుచితపరివారమే వెంట ♦ నునిచికొనిన
వారి మహనీయతరనుప్ర♦భావగరిమ । నెంతయో సేన యున్నటు ♦ లింపునింపె॥ ౩౭

సాలవృక్షాళిలోపలి ♦ సౌరభమును । దాల్చివనరాజి నిటునటు ♦ వాల్చివాల్చి
పుష్పాడినిగూడి చల్లఁగాఁ♦బొదలి మెదలు । మందమారుతమున సేవ్య ♦ మానులైరి॥ ౩౮

నేమిశబ్దోన్ముఖంబులై ♦ నెమ్మలంత । స్వాంతముప్పొంగు షడ్జను ♦ స్వరముచేత
రెండువిధములఁ గూయఁగా ♦ నిండువేడ్క । వినిరి వారలు వీనుల ♦ విందుగాఁగ॥ ౩౯

దృష్టి సారించి సారించి ♦ తేజివంకఁ । గొంతదూరమ్మునందుండి ♦ వింతవింత
చూచు మృగమిథునమ్ముల ♦ చూడ్కులందు । నంచితానోన్యదృష్టి సా♦మ్యంబుఁగనిరి॥

స్తంభములు లేని తోరణ ♦ సృజము వోలెఁ । జాలుగాఁదీటి మధుర ని♦స్వనముఁ జేసి
పొదలు సారసపక్షుల ♦ పోల్కివారు । మోము లెత్తి చూచి సమ్మ♦దముఁగనిరి॥

కోర్కి సిద్ధించుననియెడు ♦ గురుతుగాఁగఁ । బవనుఁడనుకూలముగ వీచి ♦ పరఁగుకతన
నశ్వరింఖాసముద్భూత ♦ మైనరజము । ముంగురుల వేష్టనమ్మను ♦ ముట్టదయ్యె॥ ౪౨

అలలచేఁ గల్గు శైత్యమ్ము ♦ నలవరించి । హారియౌ తమనిశ్శ్వాస ♦ మనుకరించు
సరసిలోపలి యరవింద ♦ సౌరభమును । నాసికానందముగఁ గ్రోలి ♦ రాసతీణి॥ ౪౩

అమలమా యాపచిహ్నాళి ♦ నలరుచుండి । మున్నుఁ దమచేతనీఁబడి ♦ చెన్నుమీఱు
గ్రామముల యాజికులువచ్చి ♦ ప్రేమనిచ్చు । నర్ఘ్యములతోడి దీవెన ♦ లందికొనిరి॥

అపుడు కాచిన కమ్మని ♦ యావునెయ్యి । గోపవృద్ధులు గొనిరాఁగఁ ♦ గూర్మినెఱపి
మార్గముననున్న తరుల నా♦మముల నెల్ల । నడిగి తెలియుచు నరిగె నా ♦ యవనివిభుఁడు॥ ౪౫

శిరమునుదాఁటి చంద్రుండు ♦ చిత్తతోడ । వెలుఁగుతీవిని వెలిఁగిరి ♦ విమలధౌత
వస్త్రములఁదాల్చి వారని♦ర్వాచ్యమైన ♦ దివ్యసౌందర్య విభవసం♦దీప్తులగుచు॥ ౪౬

ధరణిపతియగు నాప్రియ♦దర్శనుండు । బాధసముఁడు ధర్మపత్నికిఁ ♦ బ్రాజ్యగతికి
నదియు నిదియును జూపుచు ♦ నరుగుకతన । నెంతమార్గముగడచెనో ♦ యెఱుఁగఁడయ్యె॥

సంజయొడ మెడుసరికి దు♦ష్ప్రాపయశుఁడు । పట్టమహిషీసఖుండగు ♦ ప్రభువరుండు
సంయమి ఋషీంద్రునాశ్రమ♦స్థలముసేరె । హయములెంతయుఁ బరుగిడి ♦ యలసియుండ॥

వనాంతరాదుపావృత్తైః । సమిత్కుశఫలాహరైః
పూర్యమాణమదృశ్యాగ్ని । ప్రత్యుద్యాతైస్తపస్విభిః॥ ౪౯

ఆకీర్ణమృషిపత్నీనా । ముటజద్వారరోధిభిః
అపత్యైరివనీవార । భాగధేయోచితైర్మృగైః॥ ౫౦

సేకాంతేమునికన్యాభి । స్తత్క్షణోజ్ఝితవృక్షకం
విశ్వాసాయవిహంగానా । మాలవాలాంబుపాయినాం॥ ౫౧

ఆతపాత్యయసంక్షిప్త । నీవారాసునిషాదిభిః
మృగైర్వర్తితరోమంథ । ముటజాంగణభూమిషు॥ ౫౨

అభ్యుత్థితాగ్నిపిశునై । రతిథీనాశ్రమోన్ముఖాన్
పునానంపవనోద్ధూతై । ర్ధూమైరాహుతిగంధిభిః॥ ౫౩

అథయంతారమాదిశ్య । ధుర్యాన్విశ్రామయేతిసః
తామవారోపయత్పత్నీం । రథాదవతతారచ॥ ౫౪

తస్మైసభ్యాఃసభార్యాయ । గోప్త్రేగుప్తతమేంద్రియాః
అర్హణామర్హతేచక్రు । ర్మునయోనయచక్షుషే॥ ౫౫

విధేఃసాయంతనస్యాంతే । సదదర్శతపోనిధిం
అన్వాసితమరుంధత్యా । స్వాహయేవహవిర్భుజం॥ ౫౬

తయోర్జగృహతుఃపాదా । న్రాజారాజ్ఞీచమాగధీ
తౌగురుర్గురుపత్నీచ । ప్రీత్యాప్రతిననందతుః॥ ౫౭

తమాతిథ్యక్రియాశాంత । రథక్షోభపరిశ్రమం
పప్రచ్ఛకుశలంరాజ్యే । రాజ్యాశ్రమమునింమునిః॥ ౫౮

అథాథర్వనిధేస్తస్య । విజితారిపురఃపురః
అర్థ్యామర్థపతిర్వాచ । మాదదేవదతాంవరః॥ ౫౯

ఉపపన్నంననుశివం । సప్తస్వంగేషుయస్యమే
దైవీనాంమానుషీణాంచ । ప్రతిహర్తాత్వమాపదాం॥ ౬౦

తవమంత్రకృతోమంత్రై । ర్దూరాత్ప్రశమితారిభిః
ప్రత్యాదిశ్యంతఇవమే । దృష్టలక్ష్యభిదఃశరాః॥ ౬౧

అంతఁ బరిసరవనముల ♦ యందునుండి । ఫలసమిత్కుశలను దాల్చి ♦ ప్రాణులందుఁ
దాపసులువచ్చి నిండిరి ♦ తద్వనమునఁ । బొదలితమ్ము సదృశ్యాగ్ని ♦ యెదురుకొనఁగ॥

ద్వారమునకడ్డముగనిల్చి ♦ తమకుఁగాఁగఁ । బెట్టునివ్వరిధాన్యంబుఁ ♦ బ్రీతిఁదినుచు
మిగులమచ్చికఁ జెలిగిన ♦ మృగచయంబు । మునిసతులబిడ్డలట్టివి ♦ మూఁగియుండె॥ ౫౦

తరులకు జలంబువోసిన ♦ తత్క్షణంబ । తలఁగుచుండిరి మునికన్య ♦ లెలమితోడఁ
బాదులను నీరములు ద్రాగు ♦ పక్షులకును । బూర్ణవిశ్వాస మెదలోనఁ ♦ బుట్టుకొఱకు॥

ఆరఁబోసిన నివ్వరి ♦ నాతపాంత । మందునొకమూల పర్ణశా ♦ లాంగణమునఁ
గుప్పవోసిన నటవచ్చి గుంపుగూడి । నెమరువేసెను మృగములు ♦ నెమ్మిమీఱ॥ ౫౨

ప్రజ్వలితమైనవహ్నిని ♦ బ్రకటపఱచి । యాహుతి సుగంధయుక్తమై ♦ యనిలధూత
మైనధూమమ్ముచేత నా ♦ యతిథివరులు । పూతులై పొల్చిరాశ్రమో ♦ న్ముఖులు సుఖులు॥

అంత సారథిఁజూచి య ♦ య్యశ్వములకుఁ । దగినవిశ్రాంతి యీఁదెల్పి ♦ తానురథము
డిగ్గి మెల్లఁగఁదనపత్ని ♦ డించుకొనియె । నా దిలీపనృపాలుఁ డా ♦ హ్లాదకరుఁడు॥ ౫౪

అర్హుఁడు సభార్యుఁడును మఱి ♦ న్యాయచక్షుఁ । డైన యారక్షకుని సభ్యు ♦ లైనమునులు
మించి యింద్రియచయము ని ♦ ర్జించినట్టి । వారు పూజించి రఖిలోప ♦ చారములను॥ ౫౫

'స్వాహ'తోఁ గూడియొప్పెడు ♦ వహ్నివోలె । నయ్యరుంధతి తోఁబొల్చు ♦ నావసిష్ఠ
మునితపోనిధిఁ గాంచిరి ♦ యుచితవిధుల । నాచరించినవిూఁద సం ♦ ధ్యాంతమందు॥ ౫౬

మగధవంశజయగు పట్ట ♦ మహిషితోడ । వారిపాదాబ్జములనంటె ♦ నానుమతీశుఁ
డంతగురుఁడును గురుపత్ని ♦ యమితదయను । వారిదీవించిచేసిరి ♦ గారవమును॥ ౫౭

రథగమనవేగకల్పిత ♦ శ్రమము నెల్ల । నతిథిసత్కారములఁబాసి ♦ యలరుచుండు
రాజ్యమను నాశ్రమము నేలు ♦ రాజఋషిని । ఋషియడిగె రాజ్యకుశలాది ♦ విషయములను॥

అంత నరిపురములనోర్చి ♦ యశముగన్న । ధవపతి దిలీపనృపతి య ♦ థర్వనిధిని
నవ్వసిష్ఠునిగూర్చి స ♦ మంచితార్థ । భరిత గంభీరవాక్కులఁ ♦ బలికెనిట్లు॥ ౫౯

నాకుఁగల్గెడు దైవమా ♦ నవములైన । యాపదల హరియింపంగ ♦ నర్హులగుచు
మీరలుండఁగ మానింద్రి ♦ మేలెకాక । యన్యమెటుకల్గు నాదు స ♦ ప్తాంగమందు. ౬౦

దూరమందుండి వైరులఁ ♦ ద్రుంచునట్టి । తావకసుమంత్రగచితమం ♦ త్రములచేత
దృష్టిపథలక్ష్యములనె ఛే ♦ దించునట్టి । మామకశరాళియున్నది ♦ మఱికనట్లు॥ ౬౧

హవిరావర్జితంహోత । స్త్వయావిధివదగ్నిషు
వృష్టిర్భవతిసస్యానా । మవగ్రహవిశోషిణాం॥ ౬౨

పురుషాయుషజీవిన్యో । నిరాతంకానిరీతయః
యన్మదీయాః ప్రజాస్తస్య । హేతుస్త్వద్బ్రహ్మవర్చసం॥ ౬౩

త్వయైవంచింత్యమానస్య । గురుణాబ్రహ్మయోనినా
సానుబంధాఃకథంనస్యుః । సంపదోమేనిరాపదః॥ ౬౪

కింతువధ్వాంతవైతస్యా । మదృష్టసదృశప్రజం
నమామవతిసద్వీపా । రత్నసూరపిమేదినీ॥ ౬౫

నూనంమత్తః పరంవంశ్యాః । పిండవిచ్ఛేదదర్శినః
నప్రకామభుజఃశ్రాద్ధే । స్వధాసంగ్రహతత్పరాః॥ ౬౬

మత్పరందుర్లభంమత్వా । నూనమావర్జితంమయా
పయఃపూర్వైఃస్వనిఃశ్వాసైః । కవోష్ణముపభుజ్యతే॥ ౬౭

సోహమిజ్యావిశుద్ధాత్మా । ప్రజాలోపనిమీలితః
ప్రకాశశ్చాప్రకాశశ్చ । లోకాలోకఇవాచలః॥ ౬౮

లోకాంతరసుఖంపుణ్యం । తపోదానసముద్భవం
సంతతిఃశుద్ధవంశ్యాతు । పరత్రేహచశర్మణే॥ ౬౯

తయాహీనంవిధాతర్మాం । కథంపశ్యన్నదూయసే
సిక్తంస్వయమివస్నేహా । ద్వంధ్యమాశ్రమవృక్షకం॥ ౭౦

అసహ్యపీడంభగవన్ । ఋణమంత్యమవేహిమే
అరుంతుదమివాలాన । మనిర్వాణస్యదంతినః॥ ౭౧

తస్మాన్ముచ్యేయథాతాత । సంవిధాతుంత్వమర్హసి
ఇక్ష్వాకూణాందురాపేఽర్థే । త్వదధీనాహిసిద్ధయః॥ ౭౨

ఇతివిజ్ఞాపితోరాజ్ఞా । ధ్యానస్తిమితలోచనః
క్షణమాత్రమృషిస్తస్థౌ । సుప్తమీనఇవహ్రదః॥ ౭౩

సోపశ్యత్ప్రణిధానేన । సంతతేఃస్తంభకారణం
భావితాత్మాభువోభర్తు । రథైనంప్రత్యబోధయత్॥ ౭౪

విధివిహితమైనవిధమున ♦ వీతిహోత్రు । నందునీవిడునట్టి హ♦వ్యమ్మువోయి
యయ్యుపగ్రహాశుష్కస ♦ స్యములఁ బ్రోచు । వర్షముగ మాఱివచ్చు బ్ర♦హ్మర్షివర్య॥ ౧౨

ఈతిబాధలు లేక ని♦ర్భీతులగుచుఁ । బూర్ణమైనట్టి యాయువుఁ ♦ బొందినారు
ప్రజలు వర్థిల్లుచెల్ల నీ ♦ ప్రబలమైన । బ్రహ్మవర్చసమునఁగాదె ♦ భవ్యమూర్తి॥ ౧౩

గురువులును బ్రహ్మపుత్త్రులై ♦ పరఁగుమీరు । నాకు మేలొడఁగూర్ప ను♦న్నారుగాన
నాపదకునన్నుఁజేరఁగా ♦ నలవియగునె । సంపదనిరంతరాయమై ♦ సాగకున్నె॥ ౧౪

కాని సంతానరత్నంబు ♦ గాంచకుండు । నట్టి మీకోడలిని గాంచు ♦ నట్టినాకు
ద్వీపములతోడిమణులీను ♦ పృథ్వియిడదు । హర్షమింతయుమినుము మ♦హర్షితిలక॥ ౧౫

నాదుపిమ్మటఁ బిండవి♦చ్ఛేదమగుటఁ । గాంచిముందుగ స్వధ సంగ్ర♦హించుతమిని
దినుచుగాఁబోలు పితరులు ♦ తృప్తిగాను । శ్రాద్ధములయందునిప్పుడు ♦ సిద్ధవర్య॥ ౧౬

నాయనంతర మివిలభ్య♦మా యటంచు । వేఁడియూర్పులఁ బితరులు ♦ వెచ్చఁజేసి
నేనొసంగెడు తర్పణ♦నీరములను । ద్రాగుచుండుదురని తోఁచుఁ ♦ దాపసేంద్ర॥ ౧౭

యజ్ఞములఁజేసినే విశు♦ద్ధాత్ముఁడయ్యు । సంతులేనికొఱంతఁ దే♦జమ్ముమాసి
చీఁకటియువెల్గుననుగూడఁ ♦ జెందియున్న । చక్రవాళంబుఁబోలితి ♦ సంయమీంద్ర॥ ౧౮

దానతపములనుద్భవ ♦ మైనయట్టి । వరసుకృతమిచ్చు సౌఖ్యంబు ♦ పరమునందు
ధన్యసద్వంశజన్యసం♦తాన మెన్నఁ । బరమసౌఖ్యంబులిడు నిహ♦పరములందు॥ ౧౯

స్వయముగానీరువోసి యా♦శ్రమమునందుఁ । బ్రేమతోఁ బెంపవంధ్యవృ♦క్షమునకు
వగచువిధమున నాత్మసం♦భవవిహీనుఁ । డైననాకేలవగవవు ♦ హావిధాత॥ ౨౦

అంతిమఋణమ్ముదీర్పని ♦ యట్టిచింత । నోర్వఁగాఁజాలకున్నాఁడ ♦ నోమహాత్మ
జలకమొదవక గొలుసుచేఁ ♦ గలుగుమర్మ । భేదమగు బాధకోర్వని ♦ ద్విపమువోలె॥ ౨౧

తండ్రి! నాచింతదీర్పఁగాఁ ♦ దగుదువీవె । యెందునిష్ఫలకములను ♦ నంపరాని।
యర్థములయందుఁ దచ్ఛిద్ధి ♦ యార్యవినుత । నీయధీనంబెయగునుగా ♦ నిర్మలాత్మ॥ ౨౨

పృథ్విపతి యివ్విధంబున ♦ విన్నవింప । మౌనిచంద్రుఁడు నేత్రప♦ద్మములుమోడ్చి।
క్షణముధ్యానస్థితుండయి ♦ కదలకుండె । మత్స్యములునిద్రవోయిన ♦ మడుఁగుమాడ్కి॥ ౨౩

అట్లుప్రణిధానమునఁజూచి ♦ యమ్మహర్షి । సంతతిస్తంభకారణ ♦ మంతఁ గాంచి।
భవ్యమహిమ విభూతిసం♦భరితుఁడతఁడు । భూపతికి నివ్విధంబున ♦ బోధపఱచె॥ ౨౪

పురాశక్రముపస్థాయ । తవోర్వీంప్రతియాస్యతః
ఆసీత్కల్పతరుచ్ఛాయా । మాశ్రితాసురభిఃపథి॥ ౭౫

ధర్మలోపభయాద్రాజ్ఞీ । మృతుస్నాతామిమాం స్మరన్
ప్రదక్షిణక్రియార్హాయాం । తస్యాంత్వంసాధునాచరః॥ ౭౬

అవజానాసిమాంయస్మా । దతస్తేనభవిష్యతి
మత్ప్రసూతిమనారాధ్య । ప్రజేతిత్వాంశశాపసా॥ ౭౭

సశాపోనత్వయారాజన్ । నచసారథినాశ్రుతః
నదత్యాకాశగంగాయాః । స్రోతస్యుద్దామదిగ్గజే॥ ౭౮

ఈప్సితంతదవజ్ఞానా । ద్విద్ధిసార్గళమాత్మనః
ప్రతిబధ్నాతిహిశ్రేయః । పూజ్యపూజావ్యతిక్రమః॥ ౭౯

హవిషేదీర్ఘసత్రస్య । సాచేదానీంప్రచేతసః
భుజంగపిహితద్వారం । పాతాళమధితిష్ఠతి॥ ౮౦

సుతాంతదీయాంసురభేః । కృత్వాప్రతినిధింశుచిః
ఆరాధయసపత్నీకః । ప్రీతాకామదుఘాహిసా॥ ౮౧

ఇతివాదినఏవాస్య । హోతురాహుతిసాధనం
అనింద్యానందినీనామ । ధేనురావవృతేవనాత్॥ ౮౨

లలాటోదయమాభుగ్నం । పల్లవస్నిగ్ధపాటలా
బిభ్రతీశ్వేతరోమాంకం । సంధ్యేవశశినంనవం॥ ౮౩

భువంకోష్ణేనకుండోధ్నీ । మేధ్యేనావభృథాదపి
ప్రస్రవేణాభివర్షంతీ । వత్సాలోకప్రవర్తినా॥ ౮౪

రజఃకణైఃఖురోద్ధూతైః । స్పృశద్భిర్గాత్రమంతికాత్
తీర్థాభిషేకజాంశుద్ధి । మాదధానామహీక్షితః॥ ౮౫

తాంపుణ్యదర్శనాందృష్ట్వా । నిమిత్తజ్ఞస్తపోనిధిః
యాజ్యమాశంసితావంధ్య । ప్రార్థనంపునరబ్రవీత్॥ ౮౬

అదూరవర్తినీంసిద్ధిం । రాజన్విగణయాత్మనః
ఉపస్థితేయంకల్యాణీ । నామ్నికీర్తితఏవయత్॥ ౮౭

మున్నొకప్పుడు నీవు ప్ర♦మోదమతిని । సురపతినిఁగొల్చియుర్వికి ♦ మరలుతఱిని।
గల్పకమునీడ దారిలోఁ ♦ గామధేను । వెంతయును శాంతితోడ వి♦శ్రాంతినుండె॥ ౨౫

నీఋతుస్నాతయగు రాణి ♦ నీవుదలఁచి । ధర్మలోపభయంబునఁ ♦ దరలిచన్న।
నప్పుడు ప్రదక్షిణక్రియ ♦ కర్హమైన । యాసురభిలెక్కఁగొనవైతి ♦ వవనిపాల॥ ౨౬

నన్ను నవమానమొనరించి♦నావు గాన । నోరి ! నాబిడ్డనర్చింప ♦ కుండనీకు।
సంతుగల్గదుపొమ్మంచు ♦ శాపమిచ్చెఁ । గోపభరమున నగ్గోవు ♦ భూపతిలక॥ ౨౭

తనప్రవాహములోన ను♦ద్దామగరిమ । దిగ్గజంబులు క్రీడింప ♦ దివిజగంగ।
మ్రోయుచుండెనుగాన నా ♦ మ్రోఁతలోన । నీకు సారథికడి చెవి♦ సోఁకదయ్యె॥ ౨౮

ఆయవజ్ఞయె నీవాంఛి ♦ తార్థములకు । నడ్డమయ్యెనఁ దెలియుమో ♦ యార్యనర్య।
పూజ్యపూజావ్యతిక్రమఁ♦బులునలంపఁ । బ్రబలప్రతిబంధకములు శు♦భంబులనను॥ ౨౯

ప్రీతిఁబాతాళమందుఁ బ్ర♦చేతసుండు । దీర్ఘసత్రముసల్పుచు ♦ దివ్యసురభి।
హవికిఁగొంపోయెనదియుప్పు♦డచటనుండు ।భుజగములుద్వారములుమూసి♦పొడలుచుండు॥

దానిబిడ్డను బ్రతినిధి♦గాను జేసి । బద్ధకముమాని త్రికరణ ♦ శుద్ధితోడఁ
బూజసల్పుము పత్నితో ♦ భూమిపాల। మెచ్చెనే న్గామితమ్ముల ♦ నిచ్చునదియు॥ ౩౦

ఇట్లుపలుకుచునుండ ము♦నీంద్రుమౌళి । యడవియందుండి యేతెంచె ♦ నతిప్రశస్త
యశనియాహుతిసాధన ♦ మైనయాప్త । నందినీధేను వంద ఱా♦నంపమొండ॥ ౩౧

కెంజిగురుచాయ నునుమేను ♦ కొమరుమిగుల । నుదుటనఱవంకరగనుండి♦పొడలుచుండు
శ్వేతరోమాంకమెంతయుఁ ♦ జెన్నుమీఱ।రంజిలెను నూత్నశశితోడి ♦ సంజవోలె॥ ౩౩

అంతఁగుండంత పొదుగుతో ♦ నలరుధేను।నవభృథ జలమ్ములనుమించి ♦ యమలమగుచుఁ
గ్రేపుఁజూచినయంతనె ♦ చేఁపిపాలు । వెచ్చనౌక్షీరధారలఁ ♦ బృథివిఁదడిపె॥ ౩౪

గోరిసెలను బుట్టుదుమ్ముతోఁ ♦ దటిసిన్నృపతి । నంగమును దాఁకి సకలతీ♦ర్థాభిషేక
ముల జనించెడు శుద్ధిని ♦ గలుగఁజేసె । నవ్వసిష్ఠునిపూజార్హ ♦ మైనగోవు॥ ౩౫

కొంచువారికిఁబుణ్యమ్ము ♦ నించునట్టి । ధేనువునుజూచి శకునజ్ఞుఁ♦డైనమౌని
యత్తపోనిధిప్రార్థనల్ ♦ రిత్తవోని।యాజ్యునకు రాజునకు మఱి ♦ యనియెనిట్లు॥ ౩౬

దివ్యమంగళమూర్తి యీ ♦ ధేనుపిటకుఁ । దడవినంతనె యరుదెంచెఁ ♦ దడవులేదు
వినుము నీవాంఛితము నెఱ♦వేఱఁగలదు । సంశయములేదు సకలరా♦జన్యవినుత॥ ౩౭

వన్యవృత్తిరిమాంశశ్వ । దాత్మానుగమనేనగాం
విద్యామభ్యసనేనేవ । ప్రసాదయితుమర్హసి॥ ౮౮

ప్రస్థితాయాంప్రతిష్ఠేథాః । స్థితాయాంస్థితిమాచరేః
నిషణ్ణాయాం నిషీదాస్యాం । పీతాంభసిపిబేరపః॥ ౮౯

వధూర్భక్తిమతీచైనా । మర్చితామాతపోవనాత్
ప్రయాతాప్రాతరన్వేతు । సాయంప్రత్యుద్వ్రజేదపి॥ ౯౦

ఇత్యాప్రసాదాదస్యాస్త్వం । పరిచర్యాపరోభవ
అవిఘ్నమస్తుతేస్థేయాః । పితేవధురిపుత్రిణాం॥ ౯౧

తథేతిప్రతిజగ్రాహ । ప్రీతిమాన్సపరిగ్రహః
ఆదేశందేశకాలజ్ఞః । శిష్యఃశాసితురానతః॥ ౯౨

అథప్రదోషేదోషజ్ఞః । సంవేశాయవిశాంపతిం
సూనుఃసూనృతవాక్స్రష్టు । ర్విససర్జోర్జితశ్రియం॥ ౯౩

సత్యామపితపఃసిద్ధౌ । నియమాపేక్షయామునిః
కల్పవిత్కల్పయామాస । వన్యామేవాస్యసంవిధాం॥ ౯౪

నిర్దిష్టాంకులపతినాసపర్ణశాలా । మధ్యాస్యప్రయతపరిగ్రహద్వితీయః
తచ్ఛిష్యాధ్యయననివేదితావసానాం । సంవిష్టఃకుశశయనేనిశాంనినాయ॥ ౯౫

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవిశ్రీకాళిదాసకృతౌ వసిష్ఠాశ్రమాభిగమనోనామ ప్రథమఃసర్గః॥

కందమూలఫలాళి నీ ◆ కడుపునించి । యనుదినముదీరి విడువక ◆ యనుసరించి
కడఁగియభ్యాసమున విద్యఁ ◆ గాంచునట్లు । గనుముదీనియనుగ్రహం ◆ బనఘ నీవు॥ ౭౭

వెడలినప్పుడుదీనితో ◆ వెడలవలయు । నిలిచినప్పుడుదీనితో ◆ నిలువవలయుఁ
గూరుచుండిననీవును ◆ గూరుచుండి । త్రాగజలమును నీవును ◆ ద్రాగవలయు॥ ౭౮

భక్తి నీదేవి దీని ప్ర◆భాతవేళఁ । బూజనేసితపోవన ◆ భూమిదాఁటి
యంతకును వెంబడించి సా◆యంతనమున । నెదురుకొని తెచ్చుఁగాక పృ◆థ్వీశచంద్ర॥ ౮౦

ఇప్పగిదినీవు నందిని ◆ మెప్పునడయు । వఱకుఁ బరిచర్యలందుఁ ద◆త్పరుఁడవగుము
జయమగును గాక నీకు నీ ◆ జనకునట్లు । పుత్రవంతుల కగ్రణిఁ ◆ బొల్తుగాక॥ ౮౧

అనిన నాదేశకాలజ్ఞుఁ ◆ డైననృపుఁడు । చిత్తమలరి భార్యతోఁగూడ ◆ శిరమువంచి
గురువొసంగిన యాజ్ఞలఁ ◆ గూర్మితోడ । స్వీకరించెను లోకసం ◆ ప్రీతికరుఁడు॥ ౮౨

రాత్రిదరిసిననంత నా◆బ్రహ్మసుతుఁడు । దోషవిదుఁడును మఱిసత్య ◆ భాషణుండు
సెలవొసంగెను నిద్రింప ◆ లలితమతికి । వెన్నరానన్ని సిరులను ◆ గన్నపతికి॥ ౮౩

తాఁదపస్సిద్ధుఁడైయుంట ◆ తథ్యమయ్యె । నవ్వసిష్ఠుఁడు రాజేంద్రు ◆ నంతనుండి
ప్రీతిరిగాఁజేయుకోర్కెలో ◆ నన్యమైన । తల్పసామగ్రియొగిగించెఁ ◆ గల్పమొఱిఁగి॥ ౮౪

చంపకము.

కులపతియావసిష్ఠముని ◆ కూర్మినిజూపిన పర్ణశాలలో
పలఁ గుశశయ్యపై నృపుఁడు ◆ పత్నియుతోడుగ రాత్రిఁబుచ్చి తాఁ
దెలిసె నిశాంతమందు ముని◆క్షేమణిశిష్యులు సేయుచుండు నా
సలలితవేదపాఠములు ◆ శ్రావ్యముగాఁ జెవిసోఁకుచుండుటన్॥ ౮౫

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబాబుద్ధి
వేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనా
నామధేయప్రణీతంబైన యాంధ్రరఘువంశమ్మునందు వసి
ష్ఠాశ్రమాభిగమనమ్మను ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ద్వితీయః సర్గః

—:o:—

అథప్రజానామధిపః ప్రభాతే । జాయాప్రతిగ్రాహితగంధమాల్యాం
వనాయపీతప్రతిబద్ధవత్సాం । యశోధనోధేనుమృషేర్ముమోచ॥ ౧

తస్యాఃఖురన్యాస పవిత్రపాంసు । మపాంసులానాంధురికీర్తనీయా
మార్గంమనుష్యేశ్వర ధర్మపత్నీ । శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్॥ ౨

నివర్త్యరాజాదయితాందయాళు । స్తాంసౌరభేయీంసురభిర్యశోభిః
పయోధరీభూతచతుస్సముద్రాం । జుగోపగోరూపధరామివోర్వీం॥ ౩

వ్రతాయ తేనాను చరేణధేనో । ర్న్యషేధి శేషో ప్యనుయాయివర్గః
నచాన్యతస్తస్యశరీరరక్షా । స్వవీర్యగుప్తాహిమనోఃప్రసూతిః॥ ౪

ఆస్వాదవద్భిఃకబళైస్తృణానాం । కండూయనైర్దంశనివారణైశ్చ
అవ్యాహతైస్స్వైరగతైఃసతస్యాః । సమ్రాట్ సమారాధనతత్పరోభూత్॥ ౫

స్థితఃస్థితాముచ్చలితఃప్రయాతాం । నిషేదుషీమాసనబంధధీరః
జలాభిలాషీజలమాదదానాం । ఛాయేవతాంభూపతి రన్వగచ్ఛత్॥ ౬

సన్యస్తచిహ్నామపి రాజ్యలక్ష్మీం । తేజోవిశేషానుమితాందధానః
ఆసీదనావిష్కృతదానరాజి । రంతర్మదావస్థ ఇవద్విపేంద్రః॥ ౭

లతాప్రతానోద్గ్రథితైఃసకేశై । రధిజ్యధన్వావిచచారదావం
రక్షాపదేశాన్మునిహోమధేనో । ర్వన్యాన్వినేష్యన్నివదుష్టసత్త్వాన్॥ ౮

విసృష్టపార్శ్వానుచరస్యతస్య । పార్శ్వద్రుమాః పాశభృతాసమస్య
ఉదీరయామాసు రివోన్మదానా । మాలోకశబ్దంవయసాంవిరావైః॥ ౯

శ్రీ

రఘువంశము.

ద్వితీయాశ్వాసము.

---:o:---

గీతములు.

అంతఁ దనపత్ని గంధమా♦ల్యాదికములఁ । బూజసేసిన మునిధేను♦వును విభుండు
వనమునకుఁ బదలెఁ బ్ర♦భాతవేళఁ । బాలుద్రాగినదూడను ♦ బట్టి కట్టి॥ ౧

శ్రుతిననుసరించు స్మృతివోలె ♦ సురభిపుత్రి । యడుగుఁదమ్ములఁ బావన ♦ మైనపథము
సతులలోనగ్రగణ్యయై ♦ చన్నయట్టి । యాయశోధను సుకళత్రి ♦ మనుగనించె॥ ౨

సంభ్రమములు నాలుగును దన♦చనులు గాఁగ । నవనిగోరూపము ధరించె ♦ ననఁగనొప్పు
నావు రక్షింపవెడలె భా♦గ్యనుమరల్చి । పరమకరుణాళుఁడైన యా♦భవ్యయశుఁడు॥ 3

అంత వ్రతమతి గోవుతో ♦ నరుగు నృపతి । యనుచరుల డించి చనెఁ దపో♦వనమునం ద
యాత్మతేజంబె ప్రాపుగా ♦ నలరుచుండు । మనుకులజుఁ డంగరక్షకై ♦ కొను నెపముల॥ ౪

మంచిపచ్చికదినిపించి ♦ మించు ప్రేమ । వాలు దోమలనీఁగలఁ ♦ దోలి దువ్వ
యిచ్చవచ్చిన గతి నేగ ♦ నిచ్చి దాని । సేవఁజేయుచునుండెఁ బృ♦థ్వీశ్వరుండు॥ ౫

ఏగ నేగును నిల్చిన ♦ నెలమి నిల్చుఁ । గూరుచుండినఁ గుదివడి ♦ కూరుచుండు
జలములనుగ్రోలుచుండఁగా ♦ జలముఁగ్రోలు । ఛాయవలె దాని వెంబడి ♦ సంచరించు॥ ౬

దానరేఖలు వెలుపలఁ ♦ దాల్పకుండ । లోనమదమునఁ బొదలెడు ♦ నేనుఁగట్లు
చిహ్నవర్జిత రాజ్యల♦క్ష్మిని ధరించి । మించు తేజాన నృపుఁ డను♦మేయుఁడయ్యె॥ ౭

తీఁగెపోఁగులఁ గేశముల్ ♦ తీర్చికట్టి । యెక్కిడిన చాపమును ధరి♦యించి చేతఁ
గానఁదిరిగెను మునిగోవుఁ♦గాచు మిషను । గ్రూరమృగములకును శిక్షఁ ♦ గూర్చనెంచి॥ ౮

అనుచరుల వీడి యడవిలో ♦ నరుగునతని । వరుణసన్నిభుని నిరుగడ ♦ [illegible]లు
ఖగకులము లేచి చేసెడు ♦ కలరవముల ♦ జయజయనినాదములు సల్ప ♦ [illegible]॥ ౯

మరుత్ప్రయుక్తాశ్చ మరుత్సఖాభం । తమర్చ్యమారాదభివర్తమానం
అవాకిరన్బాలలతాః ప్రసూనై । రాచారలాజైరివ పౌరకన్యాః॥ ౧౦

ధనుర్భృతోఽప్యస్య దయార్ద్రభావ । మాఖ్యాతమంతఃకరణైర్విశంకైః
విలోకయన్త్యో వపురాపురక్ష్ణాం । ప్రకామవిస్తారఫలం హరిణ్యః॥ ౧౧

స కీచకైర్మారుతపూర్ణరంధ్రైః । కూజద్భిరాపాదితవంశకృత్యం
శుశ్రావ కుంజేషు యశః స్వముచ్చై । రుద్గీయమానం వనదేవతాభిః॥ ౧౨

పృక్తస్తుషారైర్గిరినిర్ఝరాణా । మనోకహాకంపితపుష్పగంధీ
తమాతపక్లాంతమనాతపత్ర । మాచారపూతం పవనః సిషేవే॥ ౧౩

శశామ వృష్ట్యాపి వినా దవాగ్ని । రాసీద్విశేషా ఫలపుష్పవృద్ధిః
ఊనం న సత్త్వేష్వధికో బబాధే । తస్మిన్వనం గోప్తరి గాహమానే॥ ౧౪

సంచారపూతాని దిగంతరాణి । కృత్వా దినాంతే నిలయాయ గంతుం
ప్రచక్రమే పల్లవరాగతామ్రా । ప్రభా పతంగస్య మునేశ్చ ధేనుః॥ ౧౫

తాం దేవతాపిత్రతిథిక్రియార్థా । మన్వగ్యయౌ మధ్యమలోకపాలః
బభౌ చ సా తేన సతాం మతేన । శ్రద్ధేవ సాక్షాద్విధినోపపన్నా॥ ౧౬

స పల్వలోత్తీర్ణవరాహయూథా । న్యావాసవృక్షోన్ముఖబర్హిణాని
యయౌ మృగాధ్యాసితశాద్వలాని । శ్యామాయమానాని వనాని పశ్యన్॥ ౧౭

ఆపీనభారోద్వహనప్రయత్నా । ద్గృష్టిర్గురుత్వాద్వపుషో నరేంద్రః
ఉభావలంచక్రతురంచితాభ్యాం । తపోవనావృత్తిపథం గతాభ్యాం॥ ౧౮

వసిష్ఠధేనోరనుయాయినం త । మావర్తమానం వనితా వనాంతాత్
పపౌ నిమేషాలసపక్ష్మపంక్తి । రుపోషితాభ్యామివ లోచనాభ్యాం॥ ౧౯

పురస్కృతా వర్త్మని పార్థివేన । ప్రత్యుద్గతా పార్థివధర్మపత్న్యా
తదంతరే సా విరరాజ ధేను । ర్దినక్షపామధ్యగతేవ సంధ్యా॥ ౨౦

ప్రదక్షిణీకృత్య పయస్వినీం తాం । సుదక్షిణా సాక్షతపాత్రహస్తా
ప్రణమ్య చానర్చ విశాలమస్యాః । శృంగాంతరం ద్వారమివార్థసిద్ధేః॥ ౨౧

వత్సోత్సుకాపి స్తిమితా సపర్యాం । ప్రత్యగ్రహీత్సేతి ననందతుస్తౌ
భక్త్యోపపన్నేషు హి తద్విధానాం । ప్రసాదచిహ్నాని పురఃఫలాని॥ ౨౨

అగ్నితేజంబుతోఁ బోల్చు ♦ నాన్నృపాలు । కెలనగాలిని జిన్నతీఁ ♦ గెలనువీడి
రాలుపూలెన్న నిజ్జన ♦ పాలుమీఁద । బాలికలుపురిఁజల్లు పే ♦ లాలఁబోలె॥ ౧౧

చేతధనువున్నఁ గరుణార్ద్ర ♦ చిత్తుఁడంచు । నంతరాత్మ నెఱింగింప ♦ నాన్నృపేంద్రుఁ
జూచె నిశ్శంకతో హరి ♦ ణీచయంబు । వెడఁదకన్నులుసఫలతఁ ♦ బడయునట్లు॥ ౧౧

వెదురులంగలరంధ్రాళి ♦ వీచుగాలి । వేణుమధురనినాదమై ♦ వేడ్కఁగొలుప
దానికనువుగ వనదేవ ♦ తాచయంబు । తనయశముఁగుంజములఁబాడ ♦ వినెనతండు॥ ౧౨

ఆతఁడాచారపూతుఁడై ♦ యాతపత్ర । మును ధరింపమినెండచేఁ ♦ దనువువాడ
గిరిఝరతుషారచయముతోఁ ♦ దరులఁగల్గు । నలరుగంధముతో గాలి ♦ సలిపెసేవ॥ ౧౩

పాలకుఁడతండు వనములోఁ ♦ గాలువెట్ట । జల్లులేకయె దావాగ్ని ♦ చల్లనయ్యె
వృక్షములఁబుష్పఫలములు ♦ వృద్ధియయ్యె । నధికసత్త్వాళిబాధ దీ ♦ నాళికుడిగె॥ ౧౪

అమలసంచారములను ది ♦ గంతములను । నెంతయునుశుద్ధిపఱిచి ది ♦ నాంతమందుఁ
దలిరుకెంజాయతోడను ♦ ధనువులలర । నినుఁడు గోవును మఱియిరి ♦ యింటిపంక్తి॥ ౧౫

పితృతిథిదేవతార్చన ♦ విధులయందు । నిఖిగనుండెడునందిని ♦ నృపవరేణ్యుఁ
డనుగమింపంగ నతనితో ♦ నలరుగోవు । ధర్మవిధితోడి శ్రద్ధనాఁ ♦ దనరుచుండె॥ ౧౬

అడుసునెల్వడు వనవరా ♦ హములదానిఁ । దమతరులఁజేరఁ జను మయూ ♦ రములదాని
లేళ్ళుఁ బచ్చికయొప్పుబ ♦ యళ్ళదాని । శ్యామలవనమ్ముఁజూచుచుఁ ♦ జనియెఁ తాఁడు॥ ౧౭

లేఁతప్రాయమునొక్కచే ♦ యీఁతగల్గి । పొదుగుభారము నోర్వక ♦ పొదలునావు
బలిసినశరీరమొప్పెడు ♦ పార్థివుండు । మార్గము నలంకరించిరి ♦ మరలిసుగతి॥ ౧౮

మునివసిష్ఠుని గోవుతో ♦ ననుసరించి । వనమునందుండిమరలిన ♦ భర్తనపుడు
ఱెప్పవేయకపతిభక్తి ♦ నొప్పుమీఱఁ । గాంచెఁ దత్పత్ని కన్నుల ♦ కఱవుదీఱ॥ ౧౯

వెనుకనారాజశేఖరుఁ ♦ డనుగమింప । రాజ్ఞి ముందునెదుర్కొని ♦ రాఁగనడుమఁ
బగటికినిరాత్రికిని మధ్యఁ ♦ బరఁగుచుండు । సంధ్యకైవడిఁ జెలువొందె ♦ సౌరభేయి॥ ౨౦

గోవుచుట్టు సుదక్షిణఁ ♦ గూర్మిఁదిరిగి । పాణితలమున నక్షత ♦ పాత్రిఁ దాల్చి
యర్థసిద్ధిమహాద్వార ♦ మనఁగనొప్పు । శృంగమధ్యంబుఁబూజించెఁ ♦ జేరిమ్రొక్కి॥ ౨౧

వత్సమునుజూచుకుతుకమ్ము ♦ ప్రబలమైన । శాంతితోఁబూజఁగొనెనని ♦ సంతసిల్లి
భక్తులందు మహాత్ములు ♦ ప్రకటపఱుచు । నెమ్మిసూచించు ఫలము స ♦ న్నిహితమంచు॥ ౨౨

గురోః సదారస్య నిపీడ్య పాదౌ । సమాప్య సాంధ్యం చ విధిం దిలీపః
దోహావసానే పునరేవ దోగ్ధ్రీం । భేజే భుజోచ్ఛిన్నరిపుర్నిషణ్ణాం॥ ౨౩

తామంతికన్యస్తబలిప్రదీపా । మన్వాస్య గోప్తా గృహిణీసహాయః
క్రమేణ సుప్తామను సంవివేశ । సుప్తోత్థితాం ప్రాతరనూదతిష్ఠత్॥ ౨౪

ఇత్థం వ్రతం ధారయతః ప్రజార్థం । సమం మహిష్యా మహనీయకీర్తేః
సప్త వ్యతీయుస్త్రిగుణాని తస్య । దినాని దీనోద్ధరణోచితస్య॥ ౨౫

అన్యేద్యురాత్మానుచరస్య భావం । జిజ్ఞాసమానా మునిహోమధేనుః
గంగాప్రపాతాంతనిరూఢశష్పం । గౌరీగురోర్గహ్వరమావివేశ॥ ౨౬

సా దుష్ప్రధర్షా మనసాపి హింస్రై । రిత్యద్రిశోభాప్రహితేక్షణేన
అలక్షితాభ్యుత్పతనో నృపేణ । ప్రసహ్య సింహః కిల తాం చకర్ష॥ ౨౭

తదీయమాక్రందితమార్తసాధో । ర్గుహానిబద్ధప్రతిశబ్దదీర్ఘం
రశ్మిష్వివాదాయ నగేంద్రసక్తాం । నివర్తయామాస నృపస్య దృష్టిం॥ ౨౮

స పాటలాయాం గవి తస్థివాంసం । ధనుర్ధరః కేసరిణం దదర్శ
అధిత్యకాయామివ ధాతుమయ్యాం । లోధ్రద్రుమం సానుమతః ప్రఫుల్లం॥ ౨౯

తతో మృగేంద్రస్య మృగేంద్రగామీ । వధాయ వధ్యస్య శరం శరణ్యః
జాతాభిషంగో నృపతిర్నిషంగా । దుద్ధర్తుమైచ్ఛత్ప్రసభోద్ధృతారిః॥ ౩౦

వామేతరస్తస్య కరః ప్రహర్తు । ర్నఖప్రభాభూషితకంకపత్రే
సక్తాంగులిః సాయకపుంఖ ఏవ । చిత్రార్పితారంభ ఇవావతస్థే॥ ౩౧

బాహుప్రతిష్టంభవివృద్ధమన్యు । రభ్యర్ణమాగస్కృతమస్పృశద్భిః
రాజా స్వతేజోభిరదహ్యతాంత । ర్భోగీవ మంత్రౌషధిరుద్ధవీర్యః॥ ౩౨

తమార్యగృహ్యం నిగృహీతధేను । ర్మనుష్యవాచా మనువంశకేతుం
విస్మాయయన్విస్మితమాత్మవృత్తౌ । సింహోరుసత్త్వం నిజగాద సింహః॥ ౩౩

అలం మహీపాల తవ శ్రమేణ । ప్రయుక్తమప్యస్త్రమితో వృథా స్యాత్
న పాదపోన్మూలనశక్తి రంహః । శిలోచ్చయే మూర్ఛతి మారుతస్య॥ ౩౪

కైలాసగౌరం వృషమారురుక్షోః । పాదార్పణానుగ్రహపూతపృష్ఠం
అవేహి మాం కింకరమష్టమూర్తేః । కుంభోదరం నామ నికుంభతుల్యం॥ ౩౫

గురువునకు గురుపత్నికిఁ ◆ గూర్మి మ్రొక్కి । సాంధ్యవిధిఁ దీర్చి భుజజిత◆శాత్రవుండంత
క్షీరములనిచ్చి తిన్నఁగాఁ ◆ గూరుచున్న । ధేనువును గొల్వవచ్చెఁ బ్ర◆శ్రయధనుండు॥ ౨౩

దీపమును మేఁతవెట్టి నం◆దినికి ముందు । రాణితోఁ గూడఁ గూర్చుండి ◆ రక్షకుండు
క్రమముగా నది నిద్రింపఁ ◆ గనులు మూసి । లేపకడ నది లేచిన ◆ నృపుఁడు లేచె. ౨౪

ధన్యతరకీర్తి దీనసం◆త్రాణమూర్తి । పార్థివేంద్రుండు సంతతిఁ ◆ బడయ నెంచి
రాణితో నివ్విధంబున ◆ వ్రతమొనర్ప । దినములిరువదియొక్కటి ◆ చనియె నంత॥ ౨౫

మఱుదినమ్మున నృపచంద్రు◆మనము నరయ । కాంక్షఁ జేరెను గోవు గం◆గా ప్రపాత
పరిసరప్రాంతజనితశా◆ద్వలము చేత । సుందరంబగు హిమగిరి ◆ కందరంబు॥ ౨౬

ఘోరమృగతతు లీగోవుఁ ◆ జేరఁ దలఁచి । బ్రిగుకు సేయని శైలప్ర◆భావములను
దృష్టిపఱపిన నరపతి ◆ యెఱుఁగకుండ । నొక్కసింహంబు దానిపై ◆ నుఱికి పట్టె॥ ౨౭

గుహలు మార్మ్రోయునట్లుగా ◆ గోవు సేయు । దీర్ఘమాక్రందనధ్వని ◆ దీనబంధుఁ
డైన యాతని గిరిసక్త ◆ మైనదృష్టి । లాగినై చెను త్రాటిచే ◆ లాగినట్లు॥ ౨౮

ధాతుమయమయి యొప్పు నె◆త్తమ్ము మీఁదఁ । బూచి పోలుపోఁగులోధ్రంపు◆భూజమట్లు
క్రొంజిగురుచాయగల్గిన ◆ గోవుమీఁద । నున్నమృగనాథుఁ గనియె నా◆యోధుఁ డపుడు॥

సింహగమనుండు నరపాల◆సింహుఁ డార్త । రక్షణాచణుండు శౌర్యని◆సద్గుణుండు
పరిభవము డింప వధ్యమౌ ◆ హరిని ద్రుంపఁ । దీప్రశరమును బొదినుండి ◆ తీయఁ దొడఁగ॥

గోళ్ళుగరులకుఁ గ్రొంజిగిఁ ◆ గొల్పుచుండ । వ్రేళ్ళు శర పుంఖమునఁ జిక్కి ◆ వెతలనందఁ
జిత్తరువునందువలె నిల్చెఁ ◆ జిత్రఘటితి । క్షణములోఁ గొట్టనున్న ద◆క్షిణకరంబు॥ ౩౧

బద్ధభుజుఁ డౌట నారాజు ◆ క్రుద్ధుఁ డగుచు । సిద్ధమంత్రౌషధంబుల ◆ రుద్ధవీర్య
మైన యహివలె మండె లో◆లోన నప్పు । డట్లు డాసిన యపరాధ ◆ నంటఁ గాఁడు॥ ౩౨

కేసరిబలుండు మనువంశ◆కేతు విట్టు । లాత్మచరితకు వెఱగంది ◆ నతని గూర్చి
యావుఁ బట్టినహర్యక్షు ◆ మంతకంటె । నచ్చెరువు గూర్చ మనుజవా◆క్యముల నిట్లు॥

చాలుఁ జాలును భూపాల ◆ శ్రమము వేల । బాణమేసిన నదియును ◆ భగ్నమగును
దరులఁ బెకలించు నేకాని ◆ గిరులఁ గూల్పఁ । జాలునే గాలి యెంతటి ◆ దైన నున్న॥ ౩౪

వెండిమలవలె వెల్లనౌ ◆ వృషభమెక్కు । నపుడు నాపృష్ఠమందు నా◆యష్టమూర్తి
పాదములమెట్టి నన్నుఁ బా◆వనము సేయుఁ । గూర్మిఁ గుంభోదరుం డని ◆ సంస్తుతింప॥

అముం పురః పశ్యసి దేవదారుం । పుత్రీకృతోఽసౌ వృషభధ్వజేన
యో హేమకుంభస్తననిఃసృతానాం । స్కందస్య మాతుః పయసాం రసజ్ఞః॥ ౩౬

కండూయమానేన కటం కదాచి । ద్వన్యద్విపేనోన్మథితా త్వగస్య
అథైనమద్రేస్తనయా శుశోచ । సేనాన్యమాలీఢమివాసురాస్త్రైః॥ ౩౭

తదాప్రభృత్యేవ వనద్విపానాం । త్రాసార్థమస్మిన్నహమద్రికుక్షౌ
వ్యాపారితః శూలభృతా విధాయ । సింహత్వమంకాగతసత్త్వవృత్తి॥ ౩౮

తస్యాలమేషా క్షుధితస్య తృప్త్యై । ప్రదిష్టకాలా పరమేశ్వరేణ
ఉపస్థితా శోణితపారణా మే । సురద్విషశ్చాంద్రమసీ సుధేవ॥ ౩౯

స త్వం నివర్తస్వ విహాయ లజ్జాం । గురోర్భవాన్ దర్శితశిష్యభక్తిః
శస్త్రేణ రక్ష్యం యదశక్యరక్షం । న తద్యశః శస్త్రభృతాం క్షిణోతి॥ ౪౦

ఇతి ప్రగల్భం పురుషాధిరాజో । మృగాధిరాజస్య వచో నిశమ్య
ప్రత్యాహతాస్త్రో గిరిశప్రభావా । దాత్మన్యవజ్ఞాం శిథిలీచకార॥ ౪౧

ప్రత్యబ్రవీచ్చైన మిషుప్రయోగే । తత్పూర్వసంగే వితథప్రయత్నః
జడీకృతస్త్ర్యంబక వీక్షితేన । వజ్రం ముముక్షన్నివ వజ్రపాణిః॥ ౪౨

సంరుద్ధచేష్టస్య మృగేంద్ర కామం । హాస్యం వచస్తద్యదహం వివక్షుః
అంతర్గతం ప్రాణభృతాం హి వేద । సర్వం భవాన్ భావమతోఽభిధాస్యే॥ ౪౩

మాన్యః స మే స్థావరజంగమానాం । సర్గస్థితిప్రత్యవహారహేతుః
గురోరపీదం ధనమాహితాగ్నే । ర్నశ్యత్పురస్తాదనుపేక్షణీయం॥ ౪౪

స త్వం మదీయేన శరీరవృత్తిం । దేహేన నిర్వర్తయితుం ప్రసీద
దినావసానోత్సుకబాలవత్సా । విసృజ్యతాం ధేనురియం మహర్షేః॥ ౪౫

అథాంధకారం గిరిగహ్వరాణాం । దంష్ట్రామయూఖైః శకలాని కుర్వన్
భూయః స భూతేశ్వరపార్శ్వవర్తీ । కించిద్విహస్యార్థపతిం బభాషే॥ ౪౬

ఏకాతపత్రం జగతః ప్రభుత్వం । నవం వయః కాంతమిదం వపుశ్చ
అల్పస్య హేతోర్బహు హాతుమిచ్ఛన్ । విచారమూఢః ప్రతిభాసి మే త్వం॥ ౪౭

భూతానుకంపా తవ చేదియం గౌ । రేకా భవేత్స్వస్తిమతీ త్వదంతే
జీవన్పునః శశ్వదుపప్లవేభ్యః । ప్రజాః ప్రజానాథ పితేవ పాసి॥ ౪౮

అదిగో యాదేవదారువు ♦ నావృషాంకుఁ । డాత్మపుత్త్రునిలీలఁ దా ♦ నరయుచుండు
వినుకుమారునితల్లిదో ♦ కనకకుంభ । కుచపయోధారరుచిఁ గాంచి ♦ కొమరుమిగులు॥

వనగజంబొండు తీఁటవో ♦ వఁగను దీనిఁ । జెక్కులను బెట్టిరాయఁగాఁ ♦ జెక్కులెత్తె
ననురశరముల సేనాని ♦ కయిన గాయ । ములకుఁ బొక్కినయట్టులు ♦ పొక్కగారి॥ ౩౭

అదిమొదలు నాకు శూలి సిం ♦ హత్వమిచ్చి । యంకగతసత్వములఁదిన ♦ నాజ్ఞయొసఁగి
కాననంబునఁ దిరిగెడు ♦ కరులకెల్లఁ । దొ్రసమిడనుంచె నీ గుహాం ♦ తరమునందు॥ ౩౮

ఈశ్వరునిచేత నిర్వధి ♦ నిప్పుడొదవె ! క్షుధితుఁడైనట్టి నాతృప్తి ♦ కొఱకుఁగాను
రక్తమయభోజనం బిది ♦ రాహువునకుఁ । జంద్రసుధవోలె నిదిచాలు ♦ సార్వభౌమ॥

వీడిలజ్జను దీనిని ♦ విడిచినీవు । శిష్యభక్తిని గురుని ద ♦ర్శింపఁ బొమ్ము
శస్త్రముల రక్ష్యరక్ష య ♦ శక్యమేని । కలదె యపకీర్తి శస్త్రధా ♦ రులకు జగతి॥ ౪౦

ప్రౌఢమునగనిట్లు మృగరాజు ♦ పల్కుటయును । రాజువినఁగానె తనయస్త్ర ♦ రాజమునకు
భవునిచేఁ గల్గినట్టియా ♦ భంగపాటు । వలనఁబొడమిన యాచింత ♦ తొలఁగెఁగొంత॥ ౪౧

వజ్రమునవైవనుండఁగా ♦ ఫాలనేత్రు । వాడిచూపుల జడుఁడైన ♦ వజ్రివోలె
నెన్నఁడు శరప్రయోగమం ♦ దింతముఁదు । భంగమెఱుఁగని యాఱేఁడు ♦ పలికెనిట్లు॥ ౪౨

కట్టువడినట్టి నాదువా ♦ క్యమ్ము నీకు । నోమృగేంద్రమ పరిహాస ♦ యోగ్యమైనఁ
బ్రాణులమనంబులందుండు ♦ భావములను । దెలియువాఁడవుగావునఁ ♦ బలుకువాఁడ॥ ౪౩

జంగమస్థావరమ్ముల ♦ జననభరణ । నాశకారణునకు వంద ♦ నంబొనర్తు
నాహితాగ్నియు గురువగు ♦ నతనిధనము । నాశమగుటోర్వ నీలీల ♦ నాదుమ్రోల॥ ౪౪

ఆఁకలినిదీర్చుకొనుము నా ♦ యంగమునను । సంజఁదల్లిని జూచెడు ♦ సంభ్రమమున
నుండు దూడకు సంతోష ♦ మొదవునట్లు । విడువుము ఋషీంద్రు ధేనువు ♦ వేఁడికొనెద॥

అనిన గిరిగహ్వరంబుల ♦ యంధకార । మంతయును గోరపన్నుల ♦ కాంతిఁదొలఁగఁ
జిన్నినగవునునవ్వి వీ ♦ క్షించినృపునిఁ । బలికెఁ దానిట్టు లీశ్వర ♦ పార్శ్వవర్తి॥ ౪౬

అవ[illegible]కిని నీప్రభుత్వ మే ♦ కాతపత్ర । మంగమోకాంతిమంతము ♦ యౌవనంబు
నందునున్నాఁడ విదియెల్ల ♦ నల్పమునకు । వీడు నీవెన్న మఱచేసి ♦ వాఁడ[illegible] [illegible]డ॥ ౪౭

దయదలఁచితేని నీకు నఁ ♦ తంబుగలిగి । ధేనువో [illegible] సేమంబుఁ ♦ బూనఁగలదు
నీవు గలిగిన నరపాల ♦ నిఖిలజనుల । యాపదలువాపి తండ్రిగా ♦ నరయఁగలవు। ౪౮

అథైకధేనోరపరాధచండా । ద్గురోః కృశానుప్రతిమాద్బిభేషి
శక్యోఽస్య మన్యుర్భవతా వినేతుం । గాః కోటిశః స్పర్శయతా ఘటోధ్నీః॥ ౪౯

తద్రక్ష కల్యాణపరంపరాణాం । భోక్తారమూర్జస్వలమాత్మదేహం
మహీతలస్పర్శనమాత్రభిన్న । మృద్ధం హి రాజ్యం పదమైంద్రమాహుః॥ ౫౦

ఏతావదుక్త్వా విరతే మృగేంద్రే । ప్రతిస్వనేనాస్య గుహాగతేన
శిలోచ్చయోఽపి క్షితిపాలముచ్చైః । ప్రీత్యా తమేవార్థమభాషతేవ॥ ౫౧

నిశమ్య దేవానుచరస్య వాచం । మనుష్యదేవః పునరప్యువాచ
ధేన్వా తదధ్యాసితకాతరాక్ష్యా । నిరీక్ష్యమాణః సుతరాం దయాలుః॥ ౫౨

క్షతాత్కిల త్రాయత ఇత్యుదగ్రః । క్షత్రస్య శబ్దో భువనేషు రూఢః
రాజ్యేన కిం తద్విపరీతవృత్తేః । ప్రాణైరుపక్రోశమలీమసైర్వా॥ ౫౩

కథం ను శక్యోఽనునయో మహర్షే । ర్విశ్రాణనాచ్చాన్యపయస్వినీనాం
ఇమామనూనాం సురభేరవేహి । రుద్రౌజసా తు ప్రహృతం త్వయాస్యాం॥ ౫౪

సేయం స్వదేహార్పణనిష్క్రయేణ । న్యాయ్యా మయా మోచయితుం భవత్తః
న పారణా స్యాద్విహతా తవైవం । భవేదలుప్తశ్చ మునేః క్రియార్థః॥ ౫౫

భవానపీదం పరవానవైతి । మహాన్హి యత్నస్తవ దేవదారౌ
స్థాతుం నియోక్తుర్న హి శక్యమగ్రే । వినాశ్య రక్ష్యం స్వయమక్షతేన॥ ౫౬

కిమప్యహింస్యస్తవ చేన్మతోఽహం । యశఃశరీరే భవ మే దయాలుః
ఏకాంతవిధ్వంసిషు మద్విధానాం । పిండేష్వనాస్థా ఖలు భౌతికేషు॥ ౫౭

సంబంధమాభాషణపూర్వమాహు । ర్వృత్తః స నౌ సంగతయోర్వనాంతే
తద్భూతనాథానుగ నార్హసి త్వం । సంబంధినో మే ప్రణయం విహంతుం॥ ౫౮

తథేతి గాముక్తవతే దిలీపః । సద్యః ప్రతిష్టంభవిముక్తబాహుః
సన్యస్తశస్త్రో హరయే స్వదేహ । ముపానయత్పిండమివామిషస్య॥ ౫౯

తస్మిన్క్షణే పాలయితుః ప్రజానా । ముత్పశ్యతః సింహనిపాతముగ్రం
అవాఙ్ముఖస్యోపరి పుష్పవృష్టిః । పపాత విద్యాధరహస్తముక్తా॥ ౬౦

ఉత్తిష్ఠ వత్సేత్యమృతాయమానం । వచో నిశమ్యోత్థితముత్థితః సన్
దదర్శ రాజా జననీమివ స్వాం । గామగ్రతః ప్రస్రవిణీం న సింహం॥ ౬౧

ధేనువొక్కటి; గురువొ కృ ♦ శానుమూర్తి । దండియపరాధమునినీవు ♦ తలఁకఁబోకు
కోపమును బాప నీవిటఁ ♦ గోట్లకొలఁది । మొదవులుండవె కుండంత ♦ పాదుగుగలవి॥ ౪౯

అమల సౌఖ్యపరంపర ♦ లనుభవింప । బలముగలనీదు తనువుఁ గా ♦ పాడికొనుము
ప్రబలు రాజ్యంబు దేవేంద్ర ♦ పదవిగాదె । యొక్కభూస్పర్శమున భేద ♦ ముండుఁగాని॥ ౫౦

అని మృగేంద్రుఁడు విరమింప ♦ నానగేంద్రుఁ । డెంతయును దానియర్థమీ ♦ పృథ్విపతికిఁ
దనగుహలఁగల్గు నాప్రతి ♦ ధ్వనులచేతఁ । గంతమెత్తివచించిన ♦ కరణిఁదోఁచె॥ ౫౧

అంతయును విని యాధరా ♦ కాంతుఁడంత । ఘోరసింహంబుచేఁబడ్డ ♦ గోవుభీతిఁ
బఱపు దైన్యంపుఁజూపులఁ ♦ గరఁగిపోయి । మానసంబున నిట్టులు ♦ మాఱువలికె॥ ౫౨

నాశమందుండి కాచునన్ ♦ ఖ్యాతమైన । యర్థ మాక్షత్రపథమున ♦ నమరియుండ
దానికి విరోధవృత్తిచే ♦ నైనయట్టి । రాజ్యమేల నికృష్టమౌ ♦ ప్రాణమేల॥ ౫౩

అన్యగోవుల మౌనీంద్రు ♦ ననునయింప । శక్యమా! యీపయస్విని ♦ స్వర్గధేను
వగు సురభితోడఁ దులఁదూఁగు ♦ హవనిమహిమఁ । గొట్టితివిగాని పురులకు ♦ ముట్టనగునె॥

కాన నాకాయమునియెడు ♦ క్రయమొసంగి । దీని నీయుండికొనుట న్యా ♦ య్యానుమతము
దీనిచే నీదుపారణ ♦ హానికాని । మౌనికార్యార్థలోపమ్ము ♦ కాని కాదు॥ ౫౫

భూరియత్నమ్ముచే దేవ ♦ దారువరయు । నీవు పరతంత్రుఁడగుట న ♦ న్నెఱుఁగఁగలవు
స్వామియుండట నిల్వంగ ♦ శక్తుఁడగునె । గక్ష్యము నశింపఁజూడు ని ♦ గక్షుఁడుండు॥ ౫౬

నన్ను హింసింపరాదని ♦ యెన్నదేని । కరుణచూపుము నాయశః ♦ కాయమందు
భౌతికానిత్యపిండ సం ♦ జాతమందు । వాంఛగల్గునె నాబోటి ♦ వారికెందు॥ ౫౭

ధాత్రి సంభాషణంబున ♦ మైత్రిగల్గు । నంద్రు మనకది గల్గె వ ♦ నాంతరమున
దివ్యసఖుఁడవు నాకోర్కి ♦ దీర్పకుంట । యర్హమే స్వామి భూతనా ♦ థానుగామి॥ ౫౮

అనినఁగాకయని సింహ ♦ మావచదలెఁ । నద్దిలీపుని బాహుబం ♦ ధమ్ముసీడె
నతఁడు శస్త్రంబుపడవైచి ♦ హరికిముందుఁ । బెట్టె దేహమ్ము మాంసంపుఁ ♦ బిండమట్లు॥ ౫౯

ధరణిఁజూచుచుఁగూర్చుండె ♦ ధారుణీంద్రుఁ । డుగ్రసింహంబు దనమీఁది ♦ కుఱుకునంచు
నప్పు డవనతముఖుఁడగు ♦ నతనిమీఁదఁ । గురిసె విద్యాధరులచేతి ♦ కుసుమవృష్టి॥ ౬౦

వత్సలెమ్మను నమృతంపు ♦ వచనమొండు । వినఁబడిన లేచి నరపతి ♦ వేడ్కఁజూడఁ
దనయెదుటఁ బాలఁజేపుచు ♦ జననివోలె । ధేనువుండెను సింహం బ ♦ దృశ్యమయ్యె॥ ౬౧

తంవిస్మితంధేనురువాచసాధో । మాయాంమయోద్భావ్యపరీక్షితోఽసి
ఋషిప్రభావాన్మయినాంతకోఽపి । ప్రభుఃప్రహర్తుంకిముతాన్యహింస్రాః॥ ౬౨

భక్త్యాగురౌమయ్యనుకంపయాచ । ప్రీతాస్మితేపుత్రవరంవృణీష్వ
నకేవలానాంపయసాంప్రసూతి । మవేహిమాంకామదుఘాంప్రసన్నాం॥ ౬౩

తతఃసమానీయసమానితార్థీ । హస్తౌస్వహస్తార్జితవీరశబ్దః
వంశస్యకర్తారమనంతకీర్తిం । సుదక్షిణాయాంతనయంయయాచే॥ ౬౪

సంతానకామాయతథేతికామం । రాజ్ఞేప్రతిశ్రుత్యపయస్వినీసా
దుగ్ధ్వాపయఃపత్రపుటేమదీయం । పుత్రోపభుంక్ష్వేతితమాదిదేశ॥ ౬౫

వత్సస్యహోమార్థవిధేశ్చశేష । మృషేరనుజ్ఞామధిగమ్యమాతః
ఊధస్యమిచ్ఛామితవోపభోక్తుం । షష్ఠాంశముర్వ్యాఇవరక్షితాయాః॥ ౬౬

ఇత్థంక్షితీశేనవసిష్ఠధేను । ర్విజ్ఞాపితాప్రీతతరాబభూవ
తదన్వితాహైమవతాచ్చకుక్షేః । ప్రత్యాయయావాశ్రమమశ్రమేణ॥ ౬౭

తస్యాఃప్రసన్నేందుముఖఃప్రసాదం । గురుర్నృపాణాంగురవేనివేద్య
ప్రహర్షచిహ్నానుమితంప్రియాయై । శశంసవాచాపునరుక్తయేవ॥ ౬౮

సనందినీస్తన్యమనిందితాత్మా । సద్వత్సలోవత్సహుతావశేషం
పపౌవసిష్ఠేనకృతాభ్యనుజ్ఞః । శుభ్రంయశోమూర్తమివాతితృష్ణః॥ ౬౯

ప్రాతర్యథోక్తవ్రతపారణాంతే । ప్రస్థానికంస్వస్త్యయనంప్రయుజ్య
తౌదంపతీస్వాంప్రతిరాజధానీం । ప్రస్థాపయామాసవశీవసిష్ఠః॥ ౭౦

ప్రదక్షిణీకృత్యహుతంహుతాశ । మనంతరంభర్తురరుంధతీంచ
ధేనుంసవత్సాంచనృపఃప్రతస్థే । సన్మంగళోదగ్రతరప్రభావః॥ ౭౧

శ్రోత్రాభిరామధ్వనినారథేన । సధర్మపత్నీసహితః సహిష్ణుః
యయావనుద్ఘాతసుఖేనమార్గం । స్వేనేవపూర్ణేనమనోరథేన॥ ౭౨

సమాహితౌత్సుక్యమదర్శనేన । ప్రజాఃప్రజార్థవ్రతకర్శితాంగం
నేత్రైఃపపుస్తృప్తిమనాప్నువద్భి । ర్నవోదయంనాథమివౌషధీనాం॥ ౭౩

పురందరశ్రీః పురముత్పతాకం । ప్రవిశ్యపౌరైరభినంద్యమానః
భుజేభుజంగేంద్రసమానసారే । భూయఃసభూమేర్ధురమాససంజ॥ ౭౪

అచ్చెరువుగన్న యతనితో ♦ ననియె నాఁవు। పన్నితినిమాయ యోవత్స ♦ నిన్నునరయ
మునిమహిమ నన్నుయనుఁడైనఁ ♦ జెనక లేఁడు। తన్ను గ్రూరమృగమ్ములఁ ♦ దవవనేల॥

పరమదయచేత నన్నుస ♦ ద్భక్తి చేత। గురుని మెప్పించితివి పుత్ర ♦ కోరువరము
మెచ్చినను బాలెగాక యే ♦ యిచ్చనైనఁ। దీర్పఁగల వేఁడుమనియె నా ♦ ధేనువంత॥ ౬౩

స్వబలమునఁగన్న వీరశ ♦ బ్దంబువాఁడు। పాలితార్థి మహీపతి ♦ కేలుమోడ్చి
వంశకర్తయు సత్కీర్తి ♦ వంతుఁడగుదు। నలరు సుతు నానుదక్షిణ ♦ యందుఁగోరె॥ ౬౪

సంతతినిగోరు నారాజ ♦ చంద్రమునకు। నట్లెయగుఁగాక యనిపల్కి ♦ యతనిఁగూర్చి
పత్రపాత్రంబులోఁ దన ♦ పాలునిచ్చి। గ్రోలుమని యానతియొసంగె ♦ గోమతల్లి॥ ౬౫

హోమవత్సంబులకుఁబోగ ♦ నుండునీదు। పాలుత్రాగెద ఋషియాజ్ఞ ♦ వడసిమాత
నేను బాలింపనుర్వర ♦ లోనయుండి। యెలమి షష్ఠాంశము నె గ్రహి ♦ యింతుమనట్లు॥ ౬౬

ఋషివసిష్ఠునిధేను వా ♦ నృపతివాక్య। ములకుఁ దానుమతింత స ♦ మ్మోదమంది
వీడి యగ్గుహనాతని ♦ తోడఁగూడి। యాశ్రమంబుగఁ జేరె నా ♦ యాశ్రమంబు॥ ౬౭

అలరు చంద్రునివలెముఖ ♦ మమరునృపతి। నందినిప్రసన్నురాలైన ♦ చందమతని
హర్షమే తెల్పఁ బునరుక్తి ♦ యట్లు మునికి। విన్నవించెను దరువాత ♦ వినిచె సతికి॥ ౬౮

క్రోలె నతికుతుకంబున ♦ గురునియాజ్ఞ। వత్సహోమావశిష్టంబు ♦ పావనంబు
కీర్తిమూర్తి భవించిన ♦ క్రియను గ్రాలు। నందినీస్తన్య మానర ♦ నాథమౌళి॥ ౬౯

అంత నుదయాన వ్రతపార ♦ ణాంతమందు। సముచితశుభకార్య ♦ చయము దీర్చి
రాజదంపతులను దమ ♦ రాజధానిఁ। జేర నియమించె జ్ఞాని వ ♦ సిష్ఠమౌని॥ ౭౦

హోమవహ్నికి గురునకు ♦ నామహర్షి। సతికరుంధతికిని మాతృ ♦ సరణినొప్పు
సురభినుతకును దూడకుఁ ♦ జుట్టుఁదిరిగి। తరలెజనపతి మంగళో ♦ దగ్రమూర్తి॥ ౭౧

శ్రావ్యనినదాభిరామమౌ ♦ రథమునందు। నాత్మపూర్ణమనోరథ ♦ మందుఁబోలె
సౌఖ్యముగసాగె మార్గంబు ♦ సహనశీలుఁ। డైన నృపతికిఁ బత్నితో ♦ నలరుపతికి॥ ౭౨

కనఁబడక దీర్ఘకాల ము ♦ త్కంఠఁగొలిపె। శిశువుఁగాంక్షించివ్రతముఁ ♦ జిక్కియున్న
విభునిఁబ్రజతృప్తిదీఱని ♦ వేడ్కఁగాంచె। బాలుఁడైవట్టియోషధీ ♦ పతినిబోలె॥ ౭౩

పౌరులలరఁ బురందర ♦ వైభవుండు। భూమిభుజగేంద్రబలుఁడు తా ♦ భూభుజుండు
వరపతాకాభిశోభిత ♦ పురముఁజొచ్చి। బాహువునఁదాల్చె మరలభూ ♦ భారమెల్ల॥ ౭౪

ద్వితీయః సర్గః.

అథనయనసముత్థం జ్యోతిరత్రేరివద్యౌః । సురసరిదివ తేజోవహ్నినిష్ఠ్యూతమైశం
నరపతికులభూత్యైగర్భమాధత్త రాజ్ఞీ । గురుభిరభినివిష్టం లోకపాలానుభావైః॥ ౭౫

గద్య.

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ నందినీవర
ప్రదానోనామ ద్వితీయఃసర్గః

చంపకము.

దివి తనయందు నత్రిముని ♦ దృక్కులఁ గల్గినచంద్రుఁబోలె జా
హ్నవి తనయందు వహ్నియిడి ♦ నట్టి శివాంశముఁబోలె రాణియుఁ
బ్రవిమలగర్భమందు నృప♦వంశవిభూతికి లోకపాలకుల్
దివిభువి మెచ్చఁగా నిడిన ♦ తేజముఁదాల్చి వెలింగె నెంతయున్॥ ౭౫

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరావులక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాధనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు నందినీవరప్రదానంబను ద్వితీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

తృతీయః సర్గః

అథేప్సితం భర్తురుపస్థితోదయం । సఖీజనోద్వీక్షణకౌముదీముఖం
నిదాన మిక్ష్వాకుకులస్య సంతతేః । సుదక్షిణా దౌహృదలక్షణం దధౌ॥ ౧

శరీరసాదా దసమగ్రభూషణా । ముఖేన సాలక్ష్యత లోధ్రపాండునా
తనుప్రకాశేన విచేయతారకా । ప్రభాతకల్పా శశినేవ శర్వరీ॥ ౨

తదాననం మృత్సురభి క్షితీశ్వరో । రహస్యుపాఘ్రాయ న తృప్తిమాయయౌ
కరీవ సిక్తం పృషతైః పయోముచాం । శుచివ్యపాయే వనరాజిపల్వలం॥ ౩

దివం మరుత్వానివ భోక్ష్యతే భువం । దిగంతవిశ్రాంతరథో హి తత్సుతః
అతోఽభిలాషే ప్రథమం తథావిధే । మనో బబంధాన్యరసాన్విలంఘ్య సా॥ ౪

న మే హ్రియా శంసతి కించిదీప్సితం । స్పృహావతీ వస్తుషు కేషు మాగధీ
ఇతి స్మ పృచ్ఛత్యనువేలమాదృతః । ప్రియాసఖీరుత్తరకోసలేశ్వరః॥ ౫

ఉపేత్య సా దోహదదుఃఖశీలతాం । యదేవ వవ్రే తదపశ్యదాహృతం
న హీష్ట మస్య త్రిదివేఽపి భూపతే । రభూదనాసాద్య మధిజ్యధన్వనః॥ ౬

క్రమేణ నిస్తీర్య చ దోహదవ్యథాం । ప్రచీయమానావయవా రరాజ సా
పురాణపత్రాపగమా దనంతరం । లతేవ సన్నద్ధ మనోజ్ఞపల్లవా॥

దినేషు గచ్ఛత్సు నితాంతపీవరం । తదీయమానీల ముఖం స్తనద్వయం
తిరశ్చకార భ్రమ రాభిలీనయోః । సుజాతయోః పంకజకోశయోః శ్రియం॥ ౮

నిధానగర్భామివ సాగరాంబరాం । శమీమివాభ్యం తరలీనపావకాం
నదీమివాంతస్సలిలాం సరస్వతీం । నృపః ససత్త్వాం మహిషీమమన్యత॥ ౯

శ్రీ

ర ఘు వం శ ము.

తృతీయాశ్వాసము.

గీతములు.

పతిమనోరథమునకుఁ బ్ర♦భాత మగుచు । వరసఖీదృష్టికౌముదీ♦పర్వ మగుచు
మానితేక్ష్వాకువంశని♦దాన మగుచు । సతిసుదక్షిణగర్భల♦క్షణము దనరె॥ ౧

తనువుకృశమాట మితభూష♦లనుధరించి । లొద్దుగట్టులువెల్లనౌ ♦ ముద్దుమోము
గలుగునక్కాంత చంద్రుని♦కాంతి దఱుగఁ । దారకలుజారుప్రాభాత ♦ తమిని బోలె॥ ౨

మృత్సురభి నొప్పుసతిమోము ♦ నృపతితిలక । మెంతలోలోనమూర్కొన్నఁ ♦ దృప్తిగనఁడు
వేసవికిఁ దుదఁజినుకుల ♦ విపినరాజిఁ । దడియుపడియలఘ్రాణించు ♦ దంతిమాడ్కి॥ ౩

స్వప్రసూతిదిగంత వి♦శ్రాంతరథుఁడు । దివినినింద్రుండువోలెఁ దా♦ భువిభుజించు
నంచు మదినెంచికాఁబోలు ♦ నప్పుడామె । యన్నిరుచులనుమాని తా ♦ మన్నుదినుట॥ ౪

సిగ్గుచేనాకుఁదెల్ప దీ♦ప్సితమొకింత । మాగధికిఁ గోర్కె దేనిలో ♦ మగువలార
యనుచు నుత్తరకోసలా♦వనిపుఁ డడుగుఁ । బల్మఱును సాదరమునఁ ద♦త్ప్రాణసఖుల॥ ౫

ఆమె వేవిళ్ళఁబడుచు నే♦ మేమిగోరు । నన్నియును దత్క్షణంబున ♦ నచటఁజూచు
నృపశిరోమణి యతఁడు వి♦ల్లెక్కవెట్ట । నందరానిది త్రిదివము ♦ నందునన్నె॥ ౬

వేవిళులఁబాసి క్రమముగా ♦ వెలఁదిదేహ । మంతకంతకుఁ బొదలంగ ♦ నపుడు కాంత
పండుటాకులురాలిపోఁ ♦ బల్లవముల । తోడఁ జెలువొందు తీఁగెనాఁ ♦ దోఁచిమెఱసె॥ ౭

ఇట్లు దినములుగడవంగ ♦ వృద్ధినొంది । యింతినీలముఖంపుఁబా ♦ లిండ్లురెండు
నింపుగాభృంగతతి నావ♦రింపఁబడిన । తమ్మిమొగ్గలసిరుల న♦దల్చుచుండె॥ ౮

వరనిధులుదాల్చు సాంగరాం♦బరవిధాన । దహనుధరియించు నాశమీ ♦ తరువుమాడ్కి
ంతరువకసరస్వతి ♦ యట్టు లామె । గర్భవతియని యద్ధరా ♦ కాంతుఁ డెఱిఁగె॥ ౯

ప్రియానురాగస్య మనస్సమున్నతే । ర్భుజార్జితానాంచ దిగంతసంపదాం
యథాక్రమం పుంసవనాదికాః క్రియా । ధృతేశ్చధీరః సదృశీర్వ్యధత్త సః॥ ౧౦

సురేంద్రమాత్రాశ్రిత గర్భగౌరవాత్ । ప్రయత్నముక్తాసనయా గృహాగతః
తయోపచారాంజలి ఖిన్నహస్తయా । ననంద పారిప్లవనేత్రయా నృపః॥ ౧౧

కుమారభృత్యాకుశలై రనుష్ఠితే । భిషగ్భిరాప్తై రథగర్భభర్మణి
పతిః ప్రతీతః ప్రసవోన్ముఖీం ప్రియాం । దదర్శకాలే దివమభ్రితామివ॥ ౧౨

గ్రహైస్తతః పంచభిరుచ్చ సంశ్రయై । రసూర్యగైః సూచిత భాగ్యసంపదం
అసూతపుత్రం సమయే శచీసమా । త్రిసాధనాశక్తి రివార్థ మక్షయం॥ ౧౩

దిశః ప్రసేదుర్మరుతోవవుః సుఖాః । ప్రదక్షిణార్చి ర్హవిరగ్ని రాదదే
బభూవసర్వం శుభశంసితత్క్షణం । భవోహి లోకాభ్యుదయాయ తాదృశాం॥ ౧౪

అరిష్టశయ్యాం పరితోవిసారిణా । సుజన్మన స్తస్యనిజేన తేజసా
నిశీథదీపాః సహసాహతత్విషో । బభూవురాలేఖ్య సమర్పితా ఇవ॥ ౧౫

జనాయశుద్ధాంత చరాయశంసతే । కుమార జన్మామృత సంమితాక్షరం
అదేయమాసీత్త్రియమేవ భూపతేః । శశిప్రభంఛత్రముభేచచామరే॥ ౧౬

నివాతపద్మస్తిమితేనచక్షుషా । నృపస్యకాంతంపిబతః సుతాననం
మహోదధేః పూరఇవేందుదర్శనా । ద్గురుఃప్రహర్షః ప్రబభూవనాత్మని॥ ౧౭

సజాతకర్మణ్యఖిలేతపస్వినా । తపోవనాదేత్యపురోధసాకృతే
దిలీపసూనుర్మణిరాకరోద్భవః । ప్రయుక్తసంస్కారఇవాధికంబభౌ॥ ౧౮

సుఖశ్రవామంగళతూర్యనిస్వనాః । ప్రమోదనృత్త్యైఃసహవారయోషితాం
నకేవలంసద్మనిమాగధీపతేః । పథివ్యజృంభంత దివౌకసామపి॥ ౧౯

నసంయతస్తస్యబభూవరక్షితు । ర్విసర్జయేద్యం సుతజన్మహర్షితః
ఋణాభిధానాత్స్వయమేవకేవలం । తదాపితౄణాం ముముచేసబంధనాత్॥ ౨౦

శ్రుతస్యయాయాదయమంతమర్భక । స్తథాపరేషాంయుధిచేతిపార్థివః
అవేక్ష్యధాతోర్గమనార్థమర్థవి । చ్చకారనామ్నారఘుమాత్మసంభవం॥ ౨౧

పితుఃప్రయత్నాత్ససమగ్రసంపదః । శుభైఃశరీరావయవైర్దినేదినే
పుపోషవృద్ధిం హరిదశ్వదీధితే । రనుప్రవేశాదివబాలచంద్రమాః॥ ౨౨

రాణియందలి తన యను♦రాగమునకు । నాత్మయందలి యాచార్య ♦ హర్షమునకు
నిజభుజార్జిత సంపదా♦నీకమునకు । నర్హవిధిసల్పెఁ బుంసవ ♦ నాదిక్రియలు॥ ౧౦

రాణివాసముఁ బతిచేర ♦ రాణి యపుడు । దివ్యగర్భభరమ్మునఁ ♦ దివిరిలేచి
యోర్పుతో నంజలులఁగూర్చి ♦ యుపచరించి । తరలవీక్షణములఁజూచి ♦ తనివిభుని॥ ౧౧

శిశుచికిత్సాదివిద్యలఁ ♦ గుశలులైన । బుధులచే గర్భరక్షణ ♦ విధి నొనర్చి
క్షితిప్రియనుబ్రసవోన్ముఖినిజూచెఁ♦బ్రీతినృపతి । కాలమునమబ్బగోనుదివిం♦గాంచునట్లు॥ ౧౨

భాగ్యసూచకమై గ్రహ♦పంచకంబు । రవినిగూడక యుచ్చమై ♦ కాలఁ దటిని
నక్షయధనంబు మ్రుగ్విత ♦ మైనశక్తి । పడయుగతిఁ బుత్రుఁగనె శచి♦వంటిగరిత॥ ౧౩

వీచెగాలిసుఖమ్ముగ ♦ వెలిఁగెదిశలు । అగ్నికుడివైపుదిరుగుచు ♦ హవినిగొనియె
నన్నిశుభముసూచించె ♦ నాక్షణమున । నభ్యుదయకారిగాదె మ♦హాత్మభవము॥ ౧౪

పురిటిపరుపునఁబన్నుండి ♦ పూతజాతుఁ । డాశిశువుచుట్టుఁ బఱపిన ♦ యమలతేజ
మునను నడుకెయి దీపముల్ ♦ మినుకులెడలి । చిత్తరువ్రలోనిదీపాల ♦ చెన్నుఁగనియె॥

పుత్రజన్మసుధాక్షర ♦ ములనుదెచ్చి । చెవినిజేర్చునశుద్ధాంత ♦ సేవకులకు
నియ్యనివిమూఁడెభూపతి ♦ యిందుఁబోలు । ఛత్రమొక్కటిమఱిరెండు♦చామరములు॥ ౧౬

గాలిలేమిని గదలని ♦ కమలములను । బోలుకన్నులఁబుత్రుని ♦ ముద్దుమోము
లీలఁగని హర్షమునుబట్టఁ ♦ జాలకుండెఁ । జంద్రుఁగనివార్ధి పొంగాపఁ♦జాలనట్లు॥ ౧౭

తపసియగువసిష్ఠుఁడు ♦ దరలివచ్చి । జాతకర్మాదులొనరింప ♦ జనపసుతుఁడు
గనినిబుట్టినమణికి సం♦స్కారమిడిన । వెలుఁగనట్లులు మిక్కిలి ♦ వెలుఁగఁజొచ్చె॥ ౧౮

శ్రావ్యమంగళతూర్య సం♦రావములును । హృద్యతరవారకామినీ ♦ నృత్యములును
జెలఁగె నామాగధీశుని ♦ నిలయమందె । గాక దివిజులుచనెడుమా♦ర్గమునఁగూడ॥ ౧౯

కొడుకుపుట్టినహర్షాన ♦ విడిచిపుచ్చ । ఒద్దుఁడెవ్వఁడులేమి నృ♦పాలకుండు
దాను బితరులఋణమను ♦ తథ్యమైన । బంధనమునుండి తనుఁదానె ♦ పాపికొనియె॥ ౨౦

శాస్త్రపారంగతుండయి ♦ శత్రుతతుల । నాలమునమించివోవు నే♦యర్భకుండు
తథ్యముగనంచు గమనార్థ ♦ ధాతువరసి । యర్థవిదుడిడె రఘునామ ♦ మాత్మజునకు॥ ౨౧

భానుకిరణాళితనలోనఁ ♦ బ్రతిఫలింప । బాలచంద్రుండు నానాటఁ ♦ బ్రబలునట్లు
వైభవసమగ్రుఁడౌ తండ్రి ♦ భవ్యయత్న । ములను బాలుఁడువర్ధిల్లెఁ ♦ బుష్టిహృష్టి॥ ౨౨

ఉమావృషాంకౌశరజన్మనాయథా । యథాజయంతేన శచీపురందరౌ
తథానృపఃసాచసుతేనమాగధీ । ననందతుస్తత్సదృశేనతత్సమౌ॥ ౨౩

రథాంగనామ్నోరివభావబంధనం । బభూవయత్ప్రేమపరస్పరాశ్రయం
విభక్తమప్యేకసుతేనతత్తయోః । పరస్పరస్యోపరిపర్యచీయత॥ ౨౪

ఉవాచధాత్ర్యాప్రథమోదితంవచో । యయౌతదీయామవలంబ్యచాంగులిం
అభూచ్చనమ్రః ప్రణిపాతశిక్షయా । పితుర్ముదంతేనతతానసోఽర్భకః॥ ౨౫

తమంకమారోప్యశరీరయోగజైః । సుఖైర్నిషించంతమివామృతంత్వచి
ఉపాంతసంమీలితలోచనోనృప । శ్చిరాత్సుతస్పర్శరసజ్ఞతాంయయౌ॥ ౨౬

అమంస్తచానేనపరార్ధ్యజన్మనా । స్థితేరభేత్తాస్థితిమంతమన్వయం
స్వమూర్తిభేదేనగుణాగ్ర్యవర్తినా । పతిఃప్రజానామివసర్గమాత్మనః॥ ౨౭

సవృత్తచూలశ్చలకాకపక్షకై । రమాత్యపుత్రైః సవయోభిరన్వితః
లిపేర్యథావద్గ్రహణేనవాఙ్మయం । నదీముఖేనేవసముద్రమావిశత్॥ ౨౮

అథోపనీతం విధివద్విపశ్చితో । వినిన్యురేనం గురవోగురుప్రియం
అవంధ్యయత్నాశ్చబభూవురత్రతే । క్రియాహివస్తూపహితాప్రసీదతి॥ ౨౯

ధియఃసమగ్రైఃసగుణైరుదారధీః । క్రమాచ్చతస్రశ్చతురర్ణవోపమాః
తతారవిద్యాఃపవనాతిపాతిభి । ర్దిశోహరిద్భిర్హరితామివేశ్వరః॥ ౩౦

త్వచంసమేధ్యాం పరిధాయరౌరవీ । మశిక్షతాస్త్రంపితురేవమంత్రవత్
నకేవలంతద్గురురేకపార్థివః । క్షితావభూదేకధనుర్ధరోఽపిసః॥ ౩౧

మహోక్షతాంవత్సతరఃస్పృశన్నివ । ద్విపేంద్రభావంకలభఃశ్రయన్నివ
రఘుఃక్రమాద్యౌవనభిన్నశైశవః । పుపోషగాంభీర్యమనోహరంవపుః॥ ౩౨

అథాస్యగోదానవిధేరనంతరం । వివాహదీక్షాంనిరవర్తయద్గురుః
నరేంద్రకన్యాస్తమవాప్యసత్పతిం । తమోనుదందక్షసుతాఇవాబభుః॥ ౩౩

యువాయుగవ్యాయతబాహురంసలః । కవాటవక్షాః పరిణద్ధకంధరః
వపుఃప్రకర్షాదజయద్గురుంరఘు । స్తథాపినీచైర్వినయాదదృశ్యత॥ ౩౪

తతఃప్రజానాం చిరమాత్మనాధృతాం । నితాంతగుర్వీంలఘయిష్యతాధురం
నిసర్గసంస్కారవినీతఇత్యసౌ । నృపేణచక్రేయువరాజశబ్దభాక్॥ ౩౫

శైలజాశివులెట్టులా ♦ స్కందుతోడ । నాశచీశకులెట్లు జ♦యంతుతోడఁ
దత్సములు రాణిరాజులు ♦ దత్సమానుఁ । డైన తనయునితోఁగూడి ♦ యలరిరట్లు॥ ౨౩

వారినిర్వైర బంధించి ♦ వఱలు పేర్మి । యాత్మజునిచేత విభజిత ♦ మయ్యెఁ గూడ
నంతకంతకు వర్ధిల్లె ♦ నద్భుతముగఁ । జక్రవాకంబులందలి ♦ చందమునను॥ ౨౪

దాదిచెప్పినమాటలె ♦ తానునుడివి । దానివేళ్ళనుగొని ముందుఁ ♦ దరలుచుండి
తెలిపిచూపినవారికిఁ ♦ దలనువంచి । తండ్రి కానందమును బెంచెఁ ♦ దనయుఁడపుడు॥ ౨౫

బాలునంటుటచేఁగన్న ♦ పరమసౌఖ్య । మంగమునకు సుధాసేక ♦ మగుడుసుతుని
జనకుఁడంకానఁజేర్చి క♦న్గొనలమోడ్చి । తనయసంస్పర్శరుచి చిర ♦ మనుభవించె॥ ౨౬

స్రష్టతనసృష్టితనదగు ♦ సత్త్వగుణపు । టమలమూర్తులరక్షిత ♦ మంచునెంచె
స్థితిపతిప్రశస్తుఁడౌ యాత్మ ♦ సుతునివలన । నన్వయంబు సురక్షిత ♦ మంచునెంచె॥ ౨౭

చౌలమునుగాంచి తనయుడు ♦ సచివసుతులఁ । గాకపక్షముగలవారిఁ ♦ గలసిరఘువు
మొదటివర్ణాళియను నదీ♦ముఖమువలన । వాఙ్మయంబను వార్ధిలో♦పలికిఁ జొచ్చె॥ ౨౮

అంతనుపనీతుఁడైనయా ♦ యధిపసుతుఁడు । గురులకుఁబ్రియుండుఁబుధులచేఁ♦గఱచెశిక్ష
గొడ్డువోలేదుయత్నమ్ము ♦ గురులకచటఁ । గ్రియఫలింపదెపాత్రమౌ ♦ క్షేత్రమందు॥ ౨౯

ధీసమగ్రుఁడు దారుఁడా♦దివ్యగుణుఁడు । నాల్గుసంద్రమ్ములనుబోలు ♦ నాల్గువిద్య
లధిగమించెను సూర్యుఁడ ♦ య్యనిలగతిని । మించునశ్వాళిదిశల లం♦ఘించునట్లు॥ ౩౦

అమలమైనట్టిరురుచర్మ ♦ మతఁడుదాల్చి । యేకపార్థివుఁడుసమటి ♦ యేకధన్వి
జనకుఁడౌటను శస్త్రాస్త్ర ♦ శాస్త్రమెల్ల । మంత్రయుతముగఁబడసె నా♦మాన్యువలన॥

వత్సము మహార్షభత్వంబుఁ ♦ బడసినట్లు । కలభము ద్విపేంద్రభావంబుఁ ♦ గాంచినట్లు
శైశవముమీఱియౌవనా ♦ శ్రయము జెంది । యతఁడుగంభీరచారుదే♦హముఁభరించె॥ ౩౨

అంత గోదానవిధిఁజేసి ♦ యలరుచుండు । తనయునకుఁబెండ్లిగావించె ♦ జనవిభుండు
రాజకన్యలు తత్పతి ♦ రఘునిగూడి । యబ్జుతోనున్నదక్షసు ♦ తాళిఁబోలె॥ ౩౩

పొడువుగాఁగాడివలెనుండు ♦ భుజయుగమ్ము । పటుతరగ్రీవమురము క♦వాటసమము
గలిగితనువునఁదండ్రిని ♦ గెలిచియున్నఁ । దనదువినయమ్ముచేఁజాలఁ ♦ దగ్గియుండె॥ ౩౪

తండ్రిచిరకాలముగను దాఁ♦దాల్చియున్న । పాలనాభారమునుగొంత ♦ వఱకుడింప
సహజసంస్కారవినయ వి♦స్తారుఁడైన । తనయు యువరాజపదమునఁ ♦ దనరఁజేసె॥ ౩౫

నరేంద్రమూలాయతనాదనంతరం । తదాస్పదం శ్రీర్యువరాజసంజ్ఞితం
అగచ్ఛదంశేనగుణాభిలాషిణీ । నవావతారంకమలాదివోత్పలం॥ ౩౬

విభావసుఃసారథినేవ వాయునా । ఘనవ్యపాయేనగభస్తిమానివ
బభూవతేనాతితరాంసుదుఃసహః । కటప్రభేదేనకరీవపార్థివః॥ ౩౭

నియుజ్యతంహోమతురంగరక్షణే । ధనుర్ధరంరాజసుతైరనుద్రుతం
అపూర్ణమేకేనశతక్రతూపమః । శతంక్రతూనామపవిఘ్నమాపసః॥ ౩౮

తతఃపరంతేనమఖాయయజ్వనా । తురంగముత్సృష్టమనర్గళంపునః
ధనుర్భృతామగ్రతఏవరక్షిణాం । జహారశక్రఃకిలగూఢవిగ్రహః॥ ౩౯

విషాదలుప్తప్రతిపత్తివిస్మితం । కుమారసైన్యంసపదిస్థితంచతత్
వసిష్ఠధేనుశ్చయదృచ్ఛయాగతా । శ్రుతప్రభావాదదృశేథనందినీ॥ ౪౦

తదంగనిస్యందజలేనలోచనే । ప్రమృజ్యపుణ్యేనపురస్కృతఃసతాం
అతీంద్రియేష్వప్యుపపన్నదర్శనో । బభూవభావేషు దిలీపనందనః॥ ౪౧

సపూర్వతః పర్వతపక్షశాసనం । దదర్శదేవం నరదేవసంభవః
పునఃపునః సూతనిషిద్ధచాపలం । హరంతమశ్వంరథరశ్మిసంయతం॥ ౪౨

శతైస్తమక్ష్ణామనిమేషవృత్తిభి । ర్హరింవిదిత్వాహరిభిశ్చవాజిభిః
అవోచదేనంగగనస్పృశారఘుః । స్వరేణధీరేణనివర్తయన్నివ॥ ౪౩

మఖాంశభాజాంప్రథమోమనీషిభి । స్త్వమేవదేవేంద్రసదానిగద్యతే
అజస్రదీక్షాప్రయతస్యమద్గురోః । క్రియావిఘాతాయకథంప్రవర్తసే॥ ౪౪

త్రిలోకనాథేనసదామఖద్విష । స్త్వయానియమ్యాననుదివ్యచక్షుషా
సచేత్స్వయంకర్మసుధర్మచారిణాం । త్వమంతరాయోభవసిచ్యుతోవిధిః॥ ౪౫

తదంగమగ్ర్యంమఘవన్మహాక్రతో । రముంతురంగంప్రతిమోక్తుమర్హసి
పథఃశ్రుతేర్దర్శయితారఈశ్వరా । మలీమసామాదదతేనపద్ధతిం॥ ౪౬

ఇతిప్రగల్భంరఘుణాసమీరితం । వచోనిశమ్యాధిపతిర్దివౌకసాం
నివర్తయామాసరథంసవిస్మయః । ప్రచక్రమేచప్రతివక్తుముత్తరం॥ ౪౭

యదాత్థరాజన్యకుమారతత్తథా । యశస్తురక్ష్యం పరతోయశోధనైః
జగత్ప్రకాశంతదశేషమిజ్యయా । భవద్గురుర్లంఘయితుం మమోద్యతః॥ ౪౮

అపుడు నృపుఁడనుమాలాల ♦ యంబునుండి । వచ్చియువరాజసంజ్ఞచేఁ ♦ బిక్కనొప్పు
రఘువులోనంశమునఁగోరి ♦ రమపసించె । వీడితమ్మిని జెంగల్వఁ ♦ జేరునట్లు॥ ౩౬

వాయుసారథ్యమున విభా ♦ వసుఁడువోలె । ధూతమేఘాళిచేఁగన ♦ ద్ద్యుమణివోలె
గండభేదమ్ముచేతను ♦ గజమువోలె । రాజు దుస్సహుఁడయ్యె నా♦రఘువుచేత॥ ౩౭

హోమతురగంబురక్షింప ♦ యోధవరుని । రఘుని నియమించి వెనువెంట ♦ రాజసుతుల
నుంచి నిర్విఘ్నముగఁజేసె ♦ నొకటిదక్క । క్రతువులొకనూఱంతచ్ఛత ♦ క్రతుసముండు॥

మరలఁ దురగంబువిడిచెను ♦ మఖముకొఱకు । విమలగుణరాజియాయాజి ♦ విచ్చలవిడి
యానిచాపమ్మురక్షకు ♦ లుండఁగాని । గూఢముగశక్రుఁడశ్వంబుఁ ♦ గొంచునరిగె॥ ౩౯

అక్కుమారునిసైన్య మ♦త్యంతమైన । విస్మయ విచారములచేత ♦ వెరవుదక్కి ౪౦
యుండ వచ్చెవసిష్ఠుని ♦ హోమధేను । వైననందిని మహిమాఢ్య ♦ యాటకుస్వేచ్ఛ॥

ఆదిలీపునినందనుఁ ♦ డమలమూర్తి । దానియంగంబులందుండి ♦ తరలుపుణ్య
తోయములచేత నేత్రముల్ ♦ దుడిచికొనుడు । నింద్రియాతీతములఁజూచు♦దృష్టియమరె॥

యజ్ఞతురగంబురథమున ♦ కంటఁగట్టి । దానియుద్ధతిసారథి ♦ తఱచునణఁప
నేగుగిరిపక్షవిచ్ఛేది ♦ నిందుఁజూచె । నపుడు తూర్పున నన్నరేం ♦ ద్రాత్మజుండు॥ ౪౨

చెప్పవేయనికనులు వే♦యొప్పచుంట । హరులు హరివర్ణమునునుంట ♦ హరిఁగఁ దెలిసి
యతనిపథమునకవరోధ ♦ మనఁగ రఘువు । ధీరవాక్కులనిట్లనె ♦ దివినిముట్ట॥ ౪౩

యాగభాగముభుజియించు ♦ నమరులందు । నెప్పుడునునిన్ను నాద్యుగా ♦ నెంత్రుబుధులు
అనవరతయజ్ఞదీక్షచే ♦ నలఘునాదు । జనకుకార్యవిఘాతంబు ♦ సలుపుదేల॥ ౪౪

యజ్ఞవైరుల నొత్రిగా ♦ కాధినాథ । దివ్యచక్షుండవౌటను ♦ దెలిసినొంపఁ
దగిననీవే స్వయమ్ముగా ♦ ధర్మచరుల । కడ్డమైతేని విఘ్నలెల్ల ♦ నడఁగిపోవె॥ ౪౫

యజ్ఞముఖ్యాంగమైన యీ♦హయమునిపుడె । విడిచిపుచ్చుటయోగ్యంబు ♦ విబుధవర్య
శ్రుతిపథముఁజూపునట్టి వీ♦శుద్ధమూర్తు । లెందు మలినంపుపద్ధతి ♦ నందఁగలరె॥ ౪౬

ప్రౌఢముగనిట్లు రఘువు దా♦బల్కుటయును । విని సురేంద్రుఁడు విస్మయ♦వివశుఁడగుచు
రథమునుమరల్చి కాంచి త♦ద్రాజసుతుని । మాఱువల్కెను విశ్రుతో♦ దారుఁడపుడు॥ ౪౭

నృపతిసుత నీదువచనమ్ము ♦ నిజమెకాని । కీర్తిరక్షాపరులుగారె ♦ కీర్తిధనులు
కంటెనీతండ్రిలోకవి ♦ ఖ్యాతమైన । మద్యశంబెల్లమఖముచే ♦ మాపనెంచె॥ ౪౮

హరిర్యథైకఃపురుషోత్తమస్స్మృతో । మహేశ్వరస్త్ర్యంబకఏవనాపరః
తథావిదుర్మాంమునయఃశతక్రతుం । ద్వితీయగామీనహిశబ్దఏషనః॥ ౪౯

అతోఽయమశ్వఃకపిలానుసారిణా । పితుస్త్వదీయస్యమయాపహారితః
అలంప్రయత్నేనతవాత్రమానిధాః । పదంపదవ్యాంసగరస్యసంతతేః॥ ౫౦

తతఃప్రహస్యాపభయఃపురందరం । పునర్బభాషేతురగస్యరక్షితా
గృహాణశస్త్రంయదిసర్గఏషతే । నఖల్వనిర్జిత్యరఘుంకృతీభవాన్॥ ౫౧

సఏవముక్త్వామఘవంతమున్ముఖః । కరిష్యమాణః సశరంశరాసనం
అతిష్ఠదాలీఢవిశేషశోభినా । వపుఃప్రకర్షేణవిడంబితేశ్వరః॥ ౫౨

రఘోరవష్టంభమయేనపత్త్రిణా । హృదిక్షతోగోత్రభిదప్యమర్షణః
నవాంబుదానీకముహూర్తలాంఛనే । ధనుష్యమోఘంసమధత్తసాయకం॥ ౫౩

దిలీపసూనోఃసబృహద్భుజాంతరం । ప్రవిశ్యభీమాసురశోణితోచితః
పపావనాస్వాదితపూర్వమాశుగః । కుతూహలేనేవమనుష్యశోణితం॥ ౫౪

హరేఃకుమారోఽపికుమారవిక్రమః । సురద్విపాస్ఫాలనకర్కశాంగులౌ
భుజేశచీపత్త్రవిశేషకాంకితే । స్వనామచిహ్నంనిచఖానసాయకం॥ ౫౫

జహారచాన్యేనమయూరపత్త్రిణా । శరేణశక్రస్యమహాశనిధ్వజం
చుకోపతస్మైసభృశంసురశ్రియః । ప్రసహ్యకేశవ్యపరోపణాదివ॥ ౫౬

తయోరుపాంతస్థితసిద్ధసైనికం । గరుత్మదాశీవిషభీమదర్శనైః
బభూవయుద్ధంతుములంజయైషిణో । రధోముఖైరూర్ధ్వముఖైశ్చపత్త్రిభిః॥ ౫౭

అతిప్రబంధప్రహితాస్త్రవృష్టిభి । స్తమాశ్రయందుష్ప్రసహస్యతేజసః
శశాకనిర్వాపయితుంనవాసవః । స్వతశ్చ్యుతంవహ్నిమివాద్భిరంబుదః॥ ౫౮

తతఃప్రకోష్ఠేహరిచందనాంకితే । ప్రమథ్యమానార్ణవధీరనాదినీం
రఘుఃశశాంకార్ధముఖేనపత్త్రిణా । శరాసనజ్యామలునాద్బిడౌజసః॥ ౫౯

సచాపముత్సృజ్యవివృద్ధమత్సరః । ప్రణాశనాయప్రబలస్యవిద్విషః
మహీధ్రపక్షవ్యపరోపణోచితం । స్ఫురత్ప్రభామండలమస్త్రమాదదే॥ ౬౦

రఘుర్భృశంవక్షసితేనతాడితః । పపాతభూమౌసహసైనికాశ్రుభిః
నిమేషమాత్రాదవధూయతద్వ్యథాం । సహోత్థితఃసైనికహర్షనిస్వనైః॥ ౬౧

హరికిఁ బురుషోత్తమపదంబు ♦ త్ర్యంబకునకె । యమ్మహేశ్వరపద మొప్పు ♦ ఁ డన్యు లెందు
మును లనన్నూఱు క్రతువుల ♦ ననుమఁబఱుతు । రెందు నివి మాకె చెల్లును ♦ గెంద వోరి॥ ౪౯

కాన నీ తండ్రి దగు తుర ♦ గంబు దీని । నపహరించితి నేఁ గపి ♦ లానుసరణి
వినువు ముప్రియత్న మిఁకఁ జాలు ♦ వెడలి పొమ్ము । సగరసుతులపథంబునఁ ♦ జనకు మునిన॥

వాజిరక్షాపరుండు ని ♦ ర్భయుఁడు రఘుఁడు । మరల నిట్లనె నాపురం ♦ దరుని కప్పుడు
ఇదియె నిజమేని శస్త్రంబు ♦ నింద్ర గొనుము । కృతి వెనీవెన్న రఘుని ని ♦ ర్జింపకున్న॥ ౫౧

ఇట్లు పల్కుచు శక్రున ♦ కెదురు దిరిగి । వింట బాణంబు సంధించి ♦ వీరమూర్తి
ధరణి నాలీఢగతి నిల్చి ♦ తనువుఁ బెంప । నొప్పె రెండవ యుపేంద్రుఁ ♦ డో యనంగ॥ ౫౨

సంభ్రమోద్దామ రఘుని ని ♦ శాతశరము । పక్షమును గాయపఱచిన ♦ వజ్రి కెరలి
క్షణము నవమేఘచయపతా ♦ కముగ మెఱయఁ । జాపమున గూర్చె మిడివోని ♦ సాయకంబు॥

దనుజరక్తమ్ము నేకాని ♦ మనుజశోణి । తమ్ముఁ జవిగాంచి యెఱుఁగని ♦ తమకమునను
ద్రావెనో యనఁ గ్రోలె నా ♦ రాజసుతుని । యురమున నుజ్జొచ్చి నెత్తు ర ♦ త్యుగ్రశరము॥

అమరకరిఁ దట్టికఱుల లో ♦ నంగుళులును । శచియు జివపత్రచిహ్నముల్ ♦ రుచిరముగఁగ
నమరు దేవేంద్రు భుజమున ♦ నక్కుమార । వికృముఁడు నాటెఁ దన పేర ♦ వెలయు నలుఁగు॥

మఱి మయూరపుగఱులొప్పు ♦ శరము చేత । నింద్రుని మహోన్నతధ్వజ ♦ మిలకుఁ ద్రోసె
నమరలక్ష్మి శిరోజము ♦ లట్టె యూడ్చి । నట్లు కోఁ చినరఘునిపై ♦ నలిగె వజ్రి॥ ౫౬

అప్పుడిరువురదరినున్న ♦ యమరమనుజ । సైనికులు పక్షసంయుక్త ♦ సర్పములను
బోలి భయపెట్టెడునధోర్ధ్వ ♦ ముఖశరముల । సంకులంబుగఁ బోరిరి ♦ జయముగోరి॥ ౫౭

ఎడ తెగక యెంత గురిసిన ♦ నిషుచయంబుఁ । బ్రబలతేజోనివాసమౌ ♦ రఘుని సార్వ
జాలకుండెను శకుండు ♦ జలదమాత్మ । జనితమౌ నగ్నిఁ జల్లార్పఁ ♦ జాలనట్లు॥ ౫౮

చందనాంకితమణిబంధ ♦ మందుఁ గ్రాలి । నిర్మథనసింధుగంభీర ♦ నినద మొప్పు
నర్ధచంద్రాస్త్రమును రఘు ♦ నడరఁ జేసి । యాపురందరు శింజిని ♦ నట్టె త్రుంచె॥ ౫౯

చాపమటనుంచి శక్రుండు ♦ కోపగించి । ప్రబలుఁడౌరిపుఁ ద్రుంపఁ భా ♦ వమున నెంచి
గిరుల రెక్కలఖండించు ♦ క్రీడమించు । చిత్రికళ నిందుకై దువఁ ♦ జేతఁబట్టె॥ ౬౦

వక్షమది దాఁకి రఘువంత ♦ వసుధమీఁద । సైనికాశ్రులతోఁ బాటు ♦ దానుబడియె
నొక్కనిముసానదానిని ♦ లెక్కగొనక । సైనికులహర్షశబ్దంబు ♦ తోనెలేచె॥ ౬౧

తృతీయః సర్గః

తథాపిశస్త్రవ్యవహారనిష్ఠురే । విపక్షభావేచిరమస్యతస్థుషః
తుతోషవీర్యాతిశయేనవృత్రహా । పదంహిసర్వత్రగుణైర్నిధీయతే॥ ౬౨

అసంగమద్రిష్వపిసారవత్తయా । నమేత్వదన్యేనవిసోఢమాయుధం
అవేహిమాంప్రీతమృతేతురంగమాత్ । కిమిచ్ఛసీతిస్ఫుటమాహవాసవః॥ ౬౩

తతోనిషంగాదసమగ్రముద్ధృతం । సువర్ణపుంఖద్యుతిరంజితాంగుళిం
నరేంద్రసూనుఃప్రతిసంహరన్నిషుం । ప్రియంవదఃప్రత్యవదత్సురేశ్వరం॥ ౬౪

అమోచ్యమశ్వంయదిమన్యసేప్రభో । తతఃసమాప్తేవిధినైవకర్మణి
అజస్రదీక్షాప్రయతఃసమద్గురుః । క్రతోరశేషేణఫలేనయుజ్యతాం॥ ౬౫

యథాచవృత్తాంతమిమంసదోగతః । త్రిలోచనైకాంశతయాదురాసదః
తవైవసందేశహరాద్విశాంపతిః । శృణోతిలోకేశతథావిధీయతాం॥ ౬౬

తథేతికామంప్రతిశుశ్రువాన్రఘోః । ర్యథాగతంమాతలిసారథిర్యయౌ
నృపస్యనాతిప్రమనాఃసదోగృహం । సుదక్షిణాసూనురపిన్యవర్తత॥ ౬౭

తమభ్యనందత్ప్రథమంప్రబోధితః । ప్రజేశ్వరః శాసనహారిణాహరేః
పరామృశన్హర్షజడేనపాణినా । తదీయమంగంకులిశవ్రణాంకితం॥ ౬౮

ఇతిక్షితీశోనవతింనవాధికం । మహాక్రతూనాం మహనీయశాసనః
సమారురుక్షుర్దివమాయుషఃక్షయే । తతానసోపానపరంపరామివ॥ ౬౯

అథసవిషయవ్యావృత్తాత్మాయథావిధిసూనవే
నృపతికకుదందత్త్వాయూనేసితాతపవారణం
మునివనతరుచ్ఛాయాందేవ్యాతయాసహశిశ్రియే
గలితవయసామిక్ష్వాకూణామిదంహికులవ్రతం॥ ౭౦

ఇతిశ్రీరఘువంశే మహాకావ్యే కాళిదాసకృతౌ రఘురాజ్యాభిషేకో
నామ తృతీయఃసర్గః.

క్రూరశస్త్రాస్త్రములు మీఁదఁ ♦ గురిసికురిసి । పరుపతనుజూపి వైరియై ♦ పరఁగుచున్న
నారఘుని తేజమునకు సు♦త్రామిమెచ్చె । భవ్యగుణమండలికిఁబూజ్య ♦ పదముగాదె॥ ౬౨
నిల్వలేదెవ్వరును దీన ♦ నీవుదక్క । నద్రిలందును జెడదు నా♦యాయుధంబు
తురగమును గాకకోరు వే♦పరము నైన । నంచు స్పష్టము గాఁబల్కె ♦ నమరవిభుఁడు॥ ౬౩
హేమపుంఖద్యుతులు వెల్గ ♦ కింపు నింపఁ । దనదవాదినుఁడితీయు చుఁ♦డినశరంబు
మరలిచి నరేంద్రపుత్త్రుఁడు ♦ మహితయశుఁడు । ప్రియము పల్కుడుపజ్రికి ♦ వినిచెనిట్లు॥
హయముపదలంగఁగాదేని ♦ యమరవర్య । నిత్యదీక్షా పరుఁడను ♦ నిర్మలాత్ముఁ
డైన మద్గురునకు నిమ్ము ♦ యాగమెల్లఁ । బూర్ణసిద్ధిఁజేసినట్టియా ♦ పుణ్యఫలము॥ ౬౫
సహస్రగృహవర్తినృపతి యా♦శాసమూర్తి । యతనిఁజేరంగ నోరుల శ♦క్యంబుగాదు
ఈసువార్తనుబంపు లో♦కేశ నీవె । దూతచే నాతఁడాలించు ♦ రీతిననిన॥ ౬౬
దానికొని వచ్చిన ♦ దారిఁబట్టి । మాతలిని సారథిగఁగొన్న ♦ మాన్యుఁడరిగె
మరలెను సుదక్షిణాసుతుఁ♦డాత్మజనకు । యజ్ఞశాలనుగూర్చి ప్రి♦హర్ష విరతి॥ ౬౭
ముందె యిందు్రనిదూతచేఁ ♦ జందమెల్ల । నెఱిఁగియుంటను నందను ♦ నెలమిఁజూచి
జడిమ హర్షానఁగొన్న హ♦స్తంబుచేత । తనయుకులిశవ్రణాంకిత ♦ తనువునిమిరె॥ ౬౮
ఆయువంతంబు నొందిన ♦ యపుడుతనకు । స్వర్గమెక్కఁగ సోపాన ♦ పంక్తిగాఁగఁ
దొంబదికిమీఁదఁ దొమ్మిది ♦ తురగమేధ । ములను మహనీయశాసనుఁ♦డిలనొనర్చె॥ ౬౯

శార్దూలము.

ఆతండంత జితాత్ముఁడై తనయు న♦త్యానందసంవర్ధనున్
శ్వేతచ్ఛత్త్రముతోడ రాజ్యరమకున్ ♦ జెల్వొందఁగాఁగూర్చి సు
ప్రీతిన్ బత్నిసుదక్షిణం గలసి సే♦వించెన్ వనిన్ వృద్ధుఁడై
యీతీరెగద రాజులెల్లరకు నీ♦యిక్ష్వాకువంశంబునన్॥ ౭౦

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు రఘురాజ్యాభిషేకమను తృతీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

చతుర్థః సర్గః

సరాజ్యం గురుణాదత్తం । ప్రతిపద్యాధికం బభౌ
దినాంతేనిహితం తేజః । సవిత్రేవ హుతాశనః॥ ౧

దిలీపానంతరంరాజ్యే । తంనిశమ్య ప్రతిష్ఠితమ్
పూర్వం ప్రధూమితో రాజ్ఞాం । హృదయేగ్నిరివోత్థితః॥ ౨

పురుహూత ధ్వజస్యేవ । తస్యోన్నయన పంక్తయః
నవాభ్యుత్థాన దర్శిన్యో । ననందుః సప్రజాః ప్రజాః॥ ౩

సమమేవ సమాక్రాంతం । ద్వయం ద్విరదగామినా
తేనసింహాసనం పిత్ర్య । మఖిలం చారిమండలం॥ ౪

ఛాయామండల లక్ష్యేణ । తమదృశ్యాకిల స్వయం
పద్మా పద్మాతపత్రేణ । భేజేసామ్రాజ్య దీక్షితం॥ ౫

పరికల్పిత సాన్నిధ్యా । కాలే కాలేచవందిషు
స్తుత్యం స్తుతిభిరర్థ్యాభి । రుపతస్థే సరస్వతీ॥ ౬

మనుప్రభృతిభిర్మాన్యై । ర్భుక్తా యద్యపిరాజభిః
తథాప్యనన్యపూర్వేవ । తస్మిన్నాసీ ద్వసుంధరా॥ ౭

సహిసర్వస్య లోకస్య । యుక్తదండతయా మనః
ఆదదేనాతి శీతోష్ణో । నభస్వానివ దక్షిణః॥ ౮

మందోత్కంఠాఃకృతాస్తేన । గుణాధికతయా గురౌ
ఫలేన సహకారస్య । పుష్పోద్గమ ఇవప్రజాః॥ ౯

శ్రీ

రఘువంశము.

చతుర్థాశ్వాసము.

—:o:—

అగ్ని రఃదీప్తిఁ బడసి ది♦నాంతమందు । నంతకంతకుఁ బ్రబలమై ♦ యలరునట్లు
జనకుఁ డొసఁగినపూర్వరా♦జ్యంబుఁ దాల్చి । యంతకంతకుఁ బ్రబలుఁడై ♦ యలరె రఘువు॥

ఆదిలీపు ననంతర ♦ మాప్రభుత్వ । మందు రఘువు ప్రతిష్ఠితుఁ ♦ డగుటఁ దెలిసి
రాజులమనంబులను మున్నె ♦ రాజుచున్న । మత్సరాగ్ని మహోద్ధతి ♦ మండఁ జొచ్చె॥ ౨

ఇంద్రకేతూదయంబున ♦ కెట్లు ప్రజలు । దృష్టిపఱతురో యట్టులే ♦ యెల్లవారు
భూమిపతి రఘు నూతనా♦భ్యుదయమునకు । దృష్టిపఱచుచునుండిరి ♦ హృష్టమతిని॥ 3

ఏకసమయాన నాతఁ డి♦భేంద్రగామి । యాక్రమించెను రెండు మ♦హాద్భుతముఁగ
నందొకటి పైతృకంబు సిం ♦ హాసనంబు । మఱియొకటి చూడ నిఖిలారి ♦ మండలంబు॥ ౪

అమలసామ్రాజ్యదీక్షితుఁ ♦ డైన రఘుని ♦ నెవరుగానని తెఱఁగున ♦ నెలమిఁ దానె
పద్మపద్మాతపత్రంబుఁ ♦ బట్టి కొలిచె ♦ నతనిఛాయయె సాక్షి యీ♦యంశమునకు॥ ౫

ఆసర్వతివందుల ♦ యందు నిలిచి । సార్థకములైనసుతులను ♦ సలుపుచుండి
స్తోత్రముల కర్హుఁడైన యా ♦ సుగుణనిధిని । మించుభక్తిని నెప్పుడు సే♦వించుచుండె॥ ౬

మనువు మొదలుగ నెందఱో ♦ మానధనులు । మనుజనాథులు మున్ను ద♦న్ననుభవించి
చనినవసుమతి రఘుని రా♦జ్యంబునందుఁ । బరులు దన్నంటి యెఱుఁగని ♦ పగిది మెఱసె॥ ౭

ఉచితదండన మొసఁగు నా♦యుర్విధవుఁడు । యుక్తశీతోష్ణములచేత ♦ నొప్పుమీఱి
దక్షిణమునుండి వీచు వా♦తమ్ముకరణి । నెల్లవారికి నెంతయు ♦ హృద్యుఁడయ్యె॥ ౮

తనయుఁడు రఘుండు గుణములఁ ♦ దండ్రి మీఱఁ । దగ్గెఁ గుతుకంబు ప్రజలకుఁ ♦ దండ్రియందు
మావిపండును గాంచిన ♦ మావిపూఁత । లోని యుత్కంఠ తఱుగదే ♦ లోకులకును॥ ౯

నయవిద్భిర్నవే రాజ్ఞి । సదసచ్చోపదర్శితం
పూర్వ ఏవాభవత్పక్ష । స్తస్మిన్నాభవ దుత్తరః॥ ౧౦

పంచానామపి భూతానా । ముత్కర్షం పుపుషుర్గుణాః
నవే తస్మిన్ మహీపాలే । సర్వం నవమివాభవత్॥ ౧౧

యథా ప్రహ్లాదనాచ్చంద్రః । ప్రతాపా త్తపనో యథా
తథైవ సోభూదన్వర్థో । రాజా ప్రకృతి రంజనాత్॥ ౧౨

కామం కర్ణాంత విశ్రాంతే । విశాలే తస్యలోచనే
చక్షుష్మత్తాతు శాస్త్రేణ । సూక్ష్మకార్యార్థ దర్శినా॥ ౧౩

లబ్ధప్రశమనస్వస్థ । మథైవం సముపస్థితా
పార్థివ శ్రీర్ద్వితీయేవ । శరత్పంకజలక్షణా॥ ౧౪

నిర్వృష్ట లఘుభిర్మేఘై । ర్ముక్త వర్త్మా సుదుస్సహః
ప్రతాపస్తస్యభానోశ్చ । యుగపద్వ్యానశే దిశః॥ ౧౫

వార్షికం సంజహారేంద్రో । ధనుర్జైత్రం రఘుర్దధౌ
ప్రజార్థ సాధనే తౌహి । పర్యాయోద్యత కార్ముకౌ॥ ౧౬

పుండరీకాతపత్రస్తం । వికసత్కాశ చామరః
ఋతుర్విడంబయామాస । నపునః ప్రాపతచ్ఛ్రియం॥ ౧౭

ప్రసాదసుముఖే తస్మిం । శ్చంద్రేచ విశదప్రభే
తదా చక్షుష్మతాంప్రీతి । రాసీత్సమరసాద్వయోః॥ ౧౮

హంసశ్రేణిషు తారాసు । కుముద్వత్సుచవారిషు
విభూతయ స్తదీయానాం । పర్యస్తా యశసామివ॥ ౧౯

ఇక్షుచ్ఛాయ నిషాదిన్య । స్తస్యగోప్తు ర్గుణోదయం
ఆకుమారకథోద్ఘాతం । శాలిగోప్యో జగుర్యశః॥ ౨౦

ప్రససాదో దయాదంభః । కుంభయోనే ర్మహౌజసః
రఘో రభిభవాశంకి । చక్షుభే ద్విషతాంమనః॥ ౨౧

మదోదగ్రాః కకుద్మంతః । సరితాంకూలముద్రుజాః
లీలాఖేల మనుప్రాపు । ర్మహోక్షాస్తస్య విక్రమం॥ ౨౨

నీతికోవిదు లానూత్న ♦ నృపునియెదుట । సదసదాత్మక యుద్ధప్ర♦శంస సేయఁ
బ్రథమముగ్రహించె సత్పథ ♦ రాజమంచు । రెండవది వీడె నతఁడు ని♦కృష్టమంచు॥ ౧౦

భూవిభుఁడుక్రొత్త వాఁడౌట ♦ భూమియందు । నన్నియునుగ్రొత్తభావంబె♦యావహించె
భూమిమొదలగు నాపంచ♦భూతములకు । నతిశయంబగు గంధాదు ♦ లమరఁజొచ్చె॥

చంద్రుఁడాహ్లాదకరుఁడౌటఁ ♦ జంద్రపదము । తపనుఁడుప్రతాపియౌటను ♦ దపనపదము
సార్థమౌగతిఁ బ్రకృతిరం♦జనమువలన । రఘునికిన్ సార్థకంబయ్యె ♦ రాజపదము॥ ౧౨

అతఁడు కర్ణాంత విశ్రాంత ♦ మై చెలంగు । వెడఁదకన్నులుగలభూమి♦విభుఁడెయయ్యు
సూక్ష్మకార్యార్థములనెల్లఁ ♦ జూపునట్టి । శాస్త్ర మనుకన్నుచేత నే ♦ సతముఁజూచు॥

సర్వము నురక్షితముసేసి ♦ జనవిభుండు । నెమ్మదిగనుండ నరుదెంచె ♦ నృపునిరాజ్య
రమకుఁ దోడుగవచ్చిన ♦ రమయనంగ ♦ సరసిజానందమగు శర♦త్సమయ మపుడు॥ ౧౪

నీరములువోయి తేలెడు ♦ నీరదములు । తొలఁగఁగా దుస్సహుండయి ♦ తోఁచునినుని
ధారుణీంద్రుని రఘుని ప్ర♦తాపమప్పు । డొక్కమాఱుగ వ్యాపించె ♦ దిక్కులందు॥ ౧౫

వానకైకొన్నధనువును ♦ వజ్రివీడ । గెలుపుకై చాపమునుబట్టెఁ ♦ గేల నృపతి
ప్రజల కర్థంబు గూర్చెడు ♦ పనులకొఱకె । క్రమముగా వారుదాల్చిరి ♦ కార్ముకముల॥

పుండరీకాతపత్రింపుఁ ♦ బోలుపుఁగన్నఁ । గాశచామరముల నువి♦కాస మున్న
నానృపునిబోల నెంత యా♦యత్తమైన । నాప్రకాశంబు నాఋతు ♦ వందదయ్యె॥ ౧౭

అపుడు కనులున్నవారల ♦ కందఱకును । సమముగా హర్ష మిడినవి ♦ జగతి రెండె
యతిప్రసన్నతనొప్పెడు ♦ నతనిమోము । చారుచంద్రికలనుజల్లు ♦ చందమామ॥ ౧౮

వరమరాళమనోహర ♦ పంక్తులందుఁ । దారలందుఁ గుముద్వతీ♦వారియందుఁ
బ్రభువతంసుని సత్కీర్తి ♦ వైభవములు । భవ్యముగఁ బ్రసరించిన ♦ పగిదిఁదోఁచె॥ ౧౯

శాలిసస్యమ్ములను గాచు ♦ సతులుగూడి । చెఱకుఁదోఁటల నీడల ♦ దరినినిలిచి
బాల్యముననుండిపరఁగిన ♦ భవ్యయశుని । గురుగుణోదయమును బాడి ♦ కొనిరిచెలఁగి॥ ౨౦

అయ్యగస్త్యోదయంబున ♦ నన్నికడల । సలిలములు శుభ్రతరములై ♦ చెలఁగఁజొచ్చె
నురుపరాక్రముఁడౌ రఘు ♦ వుదయమంద । ఖలరిపులచిత్తములుభీతిఁ♦గలఁగఁజొచ్చె॥ ౨౧

గొప్పమూపురములతోడ ♦ నొప్పుమీఱి । మదముచేమించు వృషభముల్ ♦ నదులదరుల
సలుపుతమకేళియందు నా ♦ సార్వభౌము । ననుపమపరాక్రమక్రమ ♦ మనుకరించె॥ ౨౨

ప్రసవైః సప్తపర్ణానాం । మదగంధిభిరాహతాః
అసూయయేవ తన్నాగాః । సప్తధైవ ప్రసుస్రువుః॥ ౨౩

సరితః కుర్వతీ గాధాః । పథశ్చాశ్యానకర్దమాన్
యాత్రాయై చోదయామాస । తంశక్తేః ప్రథమం శరత్॥ ౨౪

తస్మై సమ్యగ్ఘుతో వహ్ని । ర్వాజినీరాజనావిధౌ
ప్రదక్షిణార్చి ర్వ్యాజేన । హస్తేనేవ జయం దదౌ॥ ౨౫

సగుప్త మూలప్రత్యంతః । శుద్ధపార్ష్ణి రయాన్వితః
షడ్విధం బలమాదాయ । ప్రతస్థే దిగ్జిగీషయా॥ ౨౬

అవాకిర న్వయోవృద్ధా । స్తం లాజైః పౌరయోషితః
పృషతైర్మందరోద్ధూతైః । క్షీరోర్మయ ఇవాచ్యుతం॥ ౨౭

సయయౌ ప్రథమం ప్రాచీం । తుల్యః ప్రాచీన బర్హిషా
అహితాననిలోద్ధూతై । స్తర్జయన్నివ కేతుభిః॥ ౨౮

రజోభిః స్యందనోద్ధూతై । ర్గజైశ్చ ఘనసన్నిభైః
భువస్తల మివవ్యోమ । కుర్వన్వ్యోమేవ భూతలం॥ ౨౯

ప్రతాపో౽గ్రే తతః శబ్దః । పరాగ స్తదనంతరం
యయౌ పశ్చా ద్రథాదీతి । చతుఃస్కంధేవ సా చమూః॥ ౩౦

మరుపృష్ఠా న్యుదంభాంసి । నావ్యాః సుప్రతరా నదీః
విపినాని ప్రకాశాని । శక్తిమత్త్వాచ్చకార సః॥ ౩౧

ససేనాం మహతీం కర్షన్ । పూర్వసాగర గామినీం
బభౌ హరజటా భ్రష్టాం । గంగామివ భగీరథః॥ ౩౨

త్యాజితైః ఫలముత్ఖాతై । ర్భగ్నైశ్చ బహుధా నృపైః
తస్యాసీ దుల్బణో మార్గః । పాదపైరివ దంతినః॥ ౩౩

పౌరస్త్యా నేవమాక్రామం । స్తాం స్తాన్జనపదాన్ జయీ
ప్రాప తాలీవనశ్యామ । ముపకంఠం మహోదధేః॥ ౩౪

అనమ్రాణాం సముద్ధర్తు । స్తస్మాత్సింధురయాదివ
ఆత్మా సంరక్షితః సుహ్మై । ర్వృత్తి మాశ్రిత్య వైతసీం॥ ౩౫

చారుమదగంధమిూనెడు ♦ సప్తపర్ణ । పాదపసుమాళి కోర్వని ♦ పగిదిఁదోఁప
నాముహీధవు సమదగ♦జాళి గార్చె । దానధారలు సప్త రం♦ధ్రములనుండి॥ ౨౩

దాఁటుటకునర్హముగ నదుల్ ♦ దనరఁజేసి । యాడుసులేనట్లు పథముల ♦ నలరఁజేసి
తచ్ఛరత్కాలమాతని ♦ దండయాత్ర । కరుగఁ బురికొల్పె నతఁ డను♦కొనకమున్నె॥

వాజి నీరాజనంబని ♦ పరఁగువిధిని । వహ్ని వేల్పంగఁబడి కుడి♦వైపు దిరిగి
హస్తమననొప్పు జ్వాలతో ♦ నవనిపతికి । సకల సద్గుణజలధికి ♦ జయమొసంగె॥ ౨౫

ప్రాంతదుర్గమ్ములను బురి ♦ భద్రిపఱచి । వెన్ను గాపొనర్చించి ష♦డ్విధబలమ్ము
నెమ్మిఁ గొల్వంగ దిగ్విజ ♦ యమ్ముకెడలె । మంగళోదగ్రుఁ డానృప ♦ పుంగవుండు॥

కర్పూరం గొండచేతఁ బా♦ల్కొడలిఁ జిలుకఁ । బాలతుంపర హరి కప్పఁ ♦ బడినయట్లు
పౌరవృద్ధాంగనలు చల్లు ♦ భవ్యలాజ । తతులచేఁ గప్పఁబడియె నా♦క్షితిపమౌళి॥ ౨౭

ఇంద్రసముఁడగు నాధర ♦ ణీశ్వరుండు । దరలెఁ ధోలుదోల్తఁ దూర్పుకై ♦ ధ్వజపటమ్ము
లఖిలరిపుకోటులకు గుండె ♦ లదరునట్టు । లనిలనిర్ధూతమై యల్ల ♦ లాడుచుండ॥ ౨౮

రథగమనవేగమున లేచు ♦ రజముచేత । వ్యోమతలమును మార్చెను ♦ భూమిగాను
గాఢు మేఘమ్ములను బోలు ♦ కరులచేత । భూమితలమును మార్చెను ♦ వ్యోముముగను॥

విక్రమము దారిచూపఁగా ♦ వెంటనరిగె । శబ్దములు వానివెంటను ♦ జనె పరాగ
మంత్రఁ జతురంగబలము వె♦న్నంటి వెడలె । నాల్గు వ్యూహమ్ములనుబోలి ♦ నడిచెనిట్లు॥ ౩౦

నీరపూరముఁ గొల్చె నె♦డారులందు । వరపథమ్ములు వెలయించె ♦ వనములందు
నావలనుదాఁట యోగ్యమా♦నదులయందు । సులభసాధనములఁ గూర్చె ♦ సుబలుఁడందు॥

పూర్వసాగరమును గూర్చి ♦ పోవుచుండు । నమ్మహాసేన నడిపెడు ♦ నారఘుండు
హరజటాజూటమును వీడి ♦ యరుగుచుండు । గంగనడుపు భగీరథు♦కరణి నుండె॥ ౩౨

భగ్ననిర్మూలగతఫల ♦ బహునృపాల । వితతియుతమైన యాతని ♦ విశదపథము
భగ్ననిర్మూల గతఫల ♦ పాదపముల । గములు గలిగిన దంతిమా♦ర్గమునుబోలె॥ ౩౩

విజయశీలుఁడు పూర్వ ది♦గ్విజయయాత్ర । వెడలియయ్యాయిదేశముల్ ♦ గడచి యిట్లు
చారుతాళీవనాళిచే ♦ శ్యామలమయి । క్రాలెడు మహార్ణవంబు తీ♦రమునుజేరె॥ ౩౪

నమ్రతను జూపకుండెడు ♦ నరపతులను । జేరి నిర్మూలమొనరించు ♦ నారఘునకు
సింధుర్వయమునఁ బ్రిబ్బలి ♦ శిరమువాల్చు । పగిది నతులయి సుంహులు ♦ బ్రదుకుఁగనిరి॥

వంగానుత్ఖాయ తరసా । నేతా నౌసాధనోద్యతాన్
నిచఖాన జయస్తంభాన్ । గంగాస్రోతోంతరేషు సః॥ ౩౬

ఆపాదపద్మప్రణతాః । కలమా ఇవ తే రఘుం
ఫలైః సంవర్ధయామాసు । రుత్ఖాత ప్రతిరోపితాః॥ ౩౭

స తీర్త్వా కపిశాం సైన్యై । ర్బద్ధ ద్విరదసేతుభిః
ఉత్కలాదర్శిత పథః । కలింగాభిముఖో యయౌ॥ ౩౮

స ప్రతాపం మహేంద్రస్య । మూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయత్
అంకుశం ద్విరదస్యేవ । యంతా గంభీర వేదినః॥ ౩౯

ప్రతిజగ్రాహ కాలింగ । స్తమస్త్రై ర్గజసాధనః
పక్షచ్ఛేదోద్యతం శక్రం । శిలావర్షీవ పర్వతః॥ ౪౦

ద్విషాం విషహ్య కాకుత్స్థ । స్తత్ర నారాచదుర్దినం
సన్మంగళస్నాత ఇవ । ప్రతిపేదే జయశ్రియం॥ ౪౧

తాంబూలీనాం దళై స్తత్ర । రచితాపానభూమయః
నారికేళాసవం యోధాః । శాత్రవం చ పపుర్యశః॥ ౪౨

గృహీత ప్రతిముక్తస్య । స ధర్మ విజయీ నృపః
శ్రియం మహేంద్రనాథస్య । జహార న తు మేదినీం॥ ౪౩

తతో వేలా తటేనైవ । ఫలవత్పూగమాలినా
అగస్త్య చరితామాశా । మనాశా స్యజయో యయౌ॥ ౪౪

స సైన్య పరిభోగేన । గజదాన సుగంధినా
కావేరీం సరితాంపత్యుః । శంకనీయామి వాకరోత్॥ ౪౫

బలైరధ్యుషితా స్తస్య । విజిగీషో ర్గతాధ్వనః
మారీచో ద్భ్రాంతహారీతా । మలయాద్రే రుపత్యకాః॥ ౪౬

ససంజురశ్వక్షుణ్ణానా । మేలానా ముత్పతిష్ణవః
తుల్యగంధిషు మత్తేభ । కటేషు ఫలరేణవః॥ ౪౭

భోగివేష్టన మార్గేషు । చందనానాం సమర్పితం
నాస్రస త్కరిణాం గ్రైవం । త్రిపదీచ్ఛేదినామపి॥ ౪౮

సావలనుగూర్చి తాఁకి స♦న్నద్ధులైన । వంగదేశస్థులను గెల్చి ♦ తుంగశక్తి
నతఁడు గంగామహాప్రవా♦హాంతరమున । నొప్పభువిని జయస్తంభ ♦ మొకటినాటె॥ ౩౬

పాతులగలింపఁబడి మఱి ♦ పాతఁబడినఁ । గలమసస్యంబు ఫలమిచ్చు ♦ కరణిమగలఁ
దమ యథాస్థానముల నిల్పఁ ♦ దనరునృపులు । ప్రభునికాళ్ళకుమ్రొక్కి క♦ప్పములనిడిరి॥

ద్విరదతతిసైన వింతవం♦తెనల మీఁదఁ । గపిశయనునది దాఁటి యు♦త్కళులు చూపు
మార్గమున నాకళింగ భూ♦మండలమును । గూర్చి సేనలతోఁజనెఁ ♦జేర్చి రఘువు॥ ౩౮

అమ్మహేంద్రుని యుత్తమాం♦గమ్మునందుఁ । దనదు దుస్సహమైన ప్ర♦తాపముంచె
వరవరి నియంతగంభీర ♦ వేదియనెడు । నిభముతలమీఁద నంకుశం ♦ బిడెడుమాడ్కి॥

తుంగగజసైన్యయుతుఁడు క♦ళింగవిభుఁడు । ప్రతిఘటించుచు నిలిచె న♦స్త్రములచేత
బక్షములఁ గొట్టవచ్చిన ♦ వజ్రిమీఁద । శిలలఁగురియుచు నిలుచునా ♦ శిఖరివోలె॥ ౪౦

శత్రు నారాచవర్షంబు ♦ శాంతినోర్చి । యక్కకుస్థకులుండు మ♦హాద్రిధీరుఁ
డంతఁ జయలక్ష్మిఁ జేకొనె ♦ నంతమందు । మంగళస్నాతవలె నృప ♦ పుంగవుండు॥ ౪౧

తమతమకుఁ గల్పితములైన ♦ స్థలములందుఁ । దమలపాకులసైన పా♦త్రములయందు
నారికేళాసవముదాల్చి ♦ వీరులెల్ల । దాయల యశంబుతోఁబాటు ♦ ద్రావిరప్పుడు॥ ౪౨

ధర్మమునెగోరి జయమును ♦ దాల్చునృపతి । యంతఁ దాఁబట్టివిడిచిన ♦ యమ్మహేంద్రి
నాథునండి కరమ్ము ధ♦నమ్ముగొనియెఁ । గాని మేదిని నావంత ♦ యేని గొనఁడు॥ ౪౩

అంత ఫలయుత పూగస్ప్ర♦శాళితోడఁ । గ్రాలు వేలాతటంబున ♦ నిమ్మసరుండు
దరలె నాకుంభజన్ముని ♦ దారిపట్టి । యంతరాయంబు జయపథ ♦ మంటనట్లు॥ ౪౪

రఘువు నదులకుఁ బతియయి ♦ క్రాలునట్టి । వారిధికిఁ గొల్వెశంక కా♦వేరియందు
మించిసేనలు దానిభో♦గించునపుడు । దానగంధంబు దానిని ♦ దాఁకుకతన॥ ౪౫

అతఁడు దిగ్విజయముగోరి ♦ యతులసేన । గొని చనుచునిట్లు మిరియంపు ♦ సనుల నెగయు
పసుపుపిట్టల చేతను ♦ భవ్యమైన । మలయగిరిచెంత విడిసె సు♦క్కలికతోడ॥ ౪౬

అశ్వరింఖాసముద్ధూత ♦ మగుమతేచి । యలరుచుండెడు నేలాఫ♦లాళిరజము
తననుగంధాన కెనయయి ♦ తనరుచుండు । గంధగజమదగండ భా♦గములనంటె॥ ౪౭

ద్విరదములు కాళ్లసంకెళ్లఁ♦ద్రెంచుకొనియు । సర్పములు చుట్టుకొనుటచేఁ♦జందనంపుఁ
జెట్టులను గల్గు జాడలఁ ♦ గట్టఁబడిన । కంఠబంధమ్ము దగురీతిఁ ♦ గాంచనయ్యె॥ ౪౮

దిశిమందాయతే తేజో । దక్షిణస్యాం రవేరపి
తస్యామేవరఘోః పాండ్యాః । ప్రతాపం నవిషేహిరే। ౪౯

తామ్రపర్ణీ సమేతస్య । । ముక్తాసారం మహోదధేః
తేనిపత్య దదుస్తస్మై । యశః స్వమివ సంచితం॥ ౫౦

సనిర్విశ్య యథాకామం । తటేష్వాలీనచందనౌ
స్తనావివదిశ స్తస్యాః । శైలౌ మలయదర్దురౌ॥ ౫౧

అసహ్య విక్రమః సహ్యం । దూరాన్ముక్త ముదన్వతా
నితంబమివ మేదిన్యాః । స్రస్తాంశుకమలంఘయత్॥ ౫౨

తస్యా నీకైర్విసర్పద్భి । రపరాంత జయోద్యతైః
రామాస్త్రోత్సారి తోప్యాసీత్ । సహ్యలగ్న ఇవార్ణవః॥ ౫౩

భయోత్సృష్ట విభూషాణాం । తేనకేరళ యోషితాం
అలకేషు చమూరేణు । శ్చూర్ణ ప్రతినిధీ కృతః॥ ౫౪

మురలామారు తోద్ధూత । మగమత్కైతకం రజః
తద్యోధవార బాణానా । మయత్న పటవాసతాం॥ ౫౫

అభ్యభూయత వాహానాం । చరతాంగాత్ర శింజితైః
వర్మభిః పవనోద్ధూత । రాజతాళీ వనధ్వనిః॥ ౫౬

ఖర్జూరీ స్కంధనద్ధానాం । మదోద్గార సుగంధిషు
కటేషు కరిణాంపేతుః । పున్నాగేభ్యః శిలీముఖాః॥ ౫౭

అవకాశం కిలోదన్వాన్ । రామాయాభ్యర్థి తోదదౌ
అపరాంత మహీపాల । వ్యాజేన రఘవేకరం॥ ౫౮

మత్తేభ రదనోత్కీర్ణ । వ్యక్త విక్రమ లక్షణం
త్రికూటమేవ తత్రోచ్చై । ర్జయస్తంభం చకారసః॥ ౫౯

పారసీకాంస్త తోజేతుం । ప్రతస్థే స్థలవర్త్మనా
ఇంద్రియాఖ్యానివరిపూన్ । స్తత్త్వజ్ఞానేన సంయమీ॥ ౬౦

యవనీముఖ పద్మానాం । సేహే మధుమదం నసః
బాలాతపమివాబ్జానా । మకాల జలదోదయః॥ ౬౧

తెల్లమేగద దక్షిణ ♦ దిక్కునందుఁ । దరణికినిగూడఁ దేజంబు ♦ తగ్గుచుంట
కాని యచ్చటిపాండ్యులు ♦ ఘనుని రఘుని । యుగ్రతేజంబు నోర్వఁగా ♦ నోపనైరి॥

వారలాతామ్రపర్ణితో ♦ వఱలుచుండు । సాగరమునుండి కొన్నట్టి ♦ సారచారు
మౌక్తికావళి రఘునృప ♦ మౌళికిడిరి । సంచితంబైన కీర్తి నొ♦సంగినట్లు॥ ౫౦

ఆతఁ డాదిశయను కాంత ♦ కందమగుచుఁ । దటులఁ జందనమునుగూడి ♦ స్తనములట్లు
వఱలుచుండెడు మలయదు♦ర్దరము లనెడు । గిరులఁదగు సౌఖ్యములఁ దేలి ♦ తగలి తరలి॥

సాగరమునుండి దూరమై ♦ క్ష్మారమణికిఁ । జీరతొలఁగిన యక్కటి ♦ సీమయనఁగఁ
గ్రాలుచుండెడు సహ్యప♦ర్వతముదాఁటి । వినుతశీలుఁడు దుస్సహ ♦ విక్రముండు॥ ౫౨

అపర దిగ్జయమునుగోరి ♦ యరుగునతని । వెంటఁజనుసేన సహ్యాద్రి ♦ నంటియుండఁ
బరశురాముని శరహతిఁ ♦ బాటికూడ । నగ్గిరిని నబ్ధియంటి యు♦న్నట్లుతోఁచె॥ ౫౩

భయముచే భూషణమ్ములఁ ♦ బాఱవైచి । నట్టి కేరళయువతుల ♦ యలకలందుఁ
జారు కుంకుమచూర్ణ ప్ర♦చారమునకు । మాఱుసైనిక రేణుసం♦హార మొదవె॥ ౫౪

అతనిభటకంచుకాళి క♦యత్నముగను । బరిమళముగొల్పుభటుఁడెయ్యె ♦ మురళయనెడు
నదినిబుట్టెడుగాలిచేఁ ♦ బొదలుచుండి । మోదమిడునట్టి కేతకీ ♦ పుష్పరజము॥ ౫౫

వర్మములుదాల్చియుఱలెడు ♦ వారువముల । గాత్రములనుండి వెడలు వి♦చిత్రరవము
గాలిచేరాజతాళీ వ♦నాళినుండి । వచ్చుశబ్దమ్మునకుఁ దల♦వంపుఁగొలిపె॥ ౫౬

కరులుఖర్జూరతరులకుఁ ♦ గట్టియుండ । మానిపున్నాగసుమముల ♦ మధుపచయము
కరముమదసౌరభంబునఁ ♦ గ్రాలుచుండు । వానిగండస్థలంబుల ♦ వ్రాలెఁదమిని॥ ౫౭

తన్ను యాచింపయాచింప ♦ దయఁదలంచి । జామదగ్న్యికి నొకయింత ♦ స్థలమొసంగెఁ
బడమటినృపాలురనుమిషఁ ♦ బరమభక్తిఁ । గప్పమొసఁగను రఘునకు ♦ నప్పయోధి॥ ౫౮

మదగజేంద్రాళికొమ్ముల ♦ మలిచినట్టి । విక్రమక్రమచిహ్నాలు ♦ వెలయుకతనఁ
దత్త్రికూటంబె తనజయ ♦ స్తంభముగను । వఱలఁజేసెను రఘుధరా♦వల్లభుండు॥ ౫౯

పారసీకులనోర్వంగఁ ♦ బార్థివుండు । వెడలెభూమార్గముననంత ♦ విక్రమించి
సంయమీంద్రుఁడు తత్త్వవి♦జ్ఞానమునను । విషయరిపులను నిర్జింప ♦ వెడలునట్లు॥ ౬౦

యవనకాంతాముఖాబ్జము ♦ లందుఁగలుగు । మధుమదముఁజూడనోర్వఁడా♦మనుజవిభుఁడు
అత్యకాలపునీరద ♦ మంబుజాత । ముదయసూర్యాతపముఁగాంచ ♦ నోర్వనట్లు॥ ౬౧

సంగ్రామ స్తుముల స్తస్య । పాశ్చాత్త్యైరశ్వ సాధనైః
శార్ఙ్గకూజిత విజ్ఞేయ । ప్రతియోథే రజస్యభూత్॥ ౬౨

భల్లాప వర్జితై స్తేషాం । శిరోభిః శ్మశ్రులైర్మహీం
తస్తార సరఘావ్యాప్తైః । సక్షౌద్ర పటలైరివ॥ ౬౩

అపనీత శిరస్త్రాణాః । శేషాస్తం శరణం యయుః
ప్రణిపాత ప్రతీకారః । సంరంభోహి మహాత్మనాం॥ ౬౪

వినయంతే స్మతద్యోధా । మధుభిర్విజయ శ్రమం
ఆస్తీర్ణజిన రత్నాసు । ద్రాక్షావలయ భూమిషు॥ ౬౫

తతః ప్రతస్థే కౌబేరీం । భాస్వానివ రఘుర్దిశం
శరైరు స్రైరివోదీచ్యా । నుద్ధరిష్య న్రసానివ॥ ౬౬

వినీతాధ్వశ్రమా స్తస్య । సింధుతీర విచేష్టనైః
దుధువుర్వాజినః స్కంధా । ల్లగ్న కుంకుమ కేసరాన్॥ ౬౭

తత్రహూణా వరోధానాం । భర్తృషు వ్యక్త విక్రమం
కపోలపాటలాదేశి । బభూవ రఘుచేష్టితం॥ ౬౮

కాంభోజాః సమరేసోఢుం । తస్యవీర్య మనీశ్వరాః
గజాలాన పరిక్లిష్టై । రక్షోటైః సార్ధమానతాః॥ ౬౯

తేషాంసదశ్వ భూయిష్ఠా । స్తుంగద్రవిణ రాశయః
ఉపదావివిశుః శశ్వ । న్నోత్సేకాః కోసలేశ్వరం॥ ౭౦

తతో గౌరీగురుం శైల । మారురోహాశ్వసాధనః
వర్ధయ న్నివతత్కూటా । నుద్ధూతైర్ధాతు రేణుభిః॥ ౭౧

శశంస తుల్య సత్త్వానాం । సైన్యఘోషేప్య సంభ్రమం
గుహాశయానాం సింహానాం । పరివృత్త్యావ లోకితం॥ ౭౨

భూర్జేషుమర్మరీ భూతాః । కీచకధ్వని హేతవః
గంగా శీకరిణోమార్గే । మరుతస్తం నిషేవిరే॥ ౭౩

విశశ్రముర్న మేరూణాం । ఛాయాస్వధ్యాస్య సైనికాః
దృషదోవాసి తోత్సంగా । నిషణ్ణ మృగనాభిభిః॥ ౭౪

వాజియుతమైనపాశ్చాత్య ♦ బలముతోడ । రఘునకొదవెను ఘోర సం♦గ్రామమపుడు
భటులుటంకారములఁ బర♦స్వరముఁ దెలిసి । పోరిరి రజమ్ముదట్టమై ♦ పొలుచుకతన॥ ౬౨

అతఁడు శరముల రిపులపై ♦ నడరఁజేయఁ । దునిసి భువిఁబడ్డగడ్డాల ♦ తోడి తలలు
తేనెటీఁగెలుమూఁగిన ♦ తెట్టెలట్లు । గనఁబడుచునుండె సంగరాం ♦ గణమునందు॥ ౬౩

అంతఁ దలపాగలనువీడి ♦ యవనివిభుని । యంఘ్రిద్వాలిరి హతశేషు ♦ లైనవారు
ఘనులకోపమ్మునకుఁ బ్రతీ♦కారమరయ । వచ్చి వారలశరణంబు ♦ చొచ్చుటొకటె॥ ౬౪

విపులద్రాక్షావనమ్ముల ♦ వీరులెల్లఁ । జేరిమృగచర్మములమీఁదఁ ♦ గూరుచుండ
జయముగాంచుటలోఁబడ్డ ♦ శ్రమముదీఱ । మధువునానుచు సంతోష ♦ మగ్నులైరి॥ ౬౫

కిరణములరసముంబీల్చి ♦ తరణి కరణిఁ । గఱకుటమ్ముల శత్రుల ♦ గర్వమెల్లఁ
బీల్చుచుం జనె నంతఁ బ్రా♦క్ప్రవరుండు । రఘుఁడు కాఁజేగదిశకు సం♦భ్రమముమీఱ॥ ౬౬

దారినడచిన బడలిక ♦ దీఱునట్లు । హయలు సింధుతటంబునఁ ♦ దిరుగుచుండి
జూలు నంటినకుంకుమ ♦ రాలునట్లు । తఱచుఁ దమయంగములను గ♦ దల్చుచుండె॥ ౬౭

అచటి హూణాంగనాశుద్ధాంత ♦ నిచయమునకు । నెఱుపుచెక్కిళ్ళమీఁదను ♦ నెఱపసేర్చె
వారిభర్తలయందు సు♦వ్యక్తమైన । విక్రమంబను రఘుని చే♦ష్టాక్రమంబు॥ ౬౮

అతని తేజంబునకుముందు ♦ నాలమందు । నిలువఁజాలక కాంభోజ ♦ నృపులువచ్చి
కరులకట్టులచేతను ♦ గరమువంగు । నచటియంకోలతరులతో ♦ నట్టెవ్రాలి॥ ౬౯

పయిఁబయిని గాన్కలొసఁగిన ♦ వారలిచ్చు । స్వర్ణరాసులు వాజిరా♦జములగములు
పొందెనేకాని గర్వంబు ♦ పొందలేదు । కొంచెమేనియుఁగూడ నా ♦ కోసలేంద్రు॥ ౭౦

అశ్వసేనాళితోఁగూడి ♦ యాతఁడంత । గౌరిగురుఁడని ప్రఖ్యాతిఁ ♦ గన్నయట్టి
హిమశిఖరినెక్కె శృంగాల ♦ నెగయునట్టి । ధాతురేణులతోఁబెంపఁ ♦ దలఁచినట్లు॥ ౭౧

సమబలముఁగాంచి గుహల వి♦శ్రాంతిమించి । యఱుతలనుద్రిప్పి పఱపు హ♦ర్యక్షతతుల
వీక్షణమ్ములు సేనల ♦ విపుల ఘోష । ములకు వెఱవనిభావంబుఁ ♦ దెలియఁబఱిచె॥ ౭౨

భూర్జపత్రాళి గలగల ♦ పొదలఁజేసి । యంచితధ్వని వెదురుల♦యందు నించి
గాంగశీకరములఁదాల్చి ♦ క్రాలువాత । మతనిసేవించె మార్గ మ♦ధ్యమ్మునందు॥ ౩౭

ఆరఘుని యోధవరులు ని♦మేరుతరుల । నీడఁ గస్తూరిమృగముల ♦ క్రీడచేతఁ
బరిమళమ్ముగన్నయుఱుశిలా ♦ ఫలకములను । హాయిగా విశ్రమించి రా ♦ యాసమెడల॥

సరళాసక్త మాతంగ । గ్రైవేయ స్ఫురితత్విషః
ఆసన్నోషధయో నేతు । ర్నక్తమస్నేహ దీపికాః॥ ౭౫

తస్యోత్సృష్ట నివాసేషు । కంఠరజ్జుక్షతత్వచః
గజవర్ష్మ కిరాతేభ్యః । శశంసు ర్దేవదారవః॥ ౭౬

తత్రజన్యం రఘోర్ఘోరం । పర్వతీయై ర్గణై రభూత్
నారాచ క్షేపణీయాశ్మ । నిష్పేషోత్పతితానలం॥ ౭౭

శరైరుత్సవ సంకేతాన్ । సకృత్వా విరతోత్సవాన్
జయోదాహరణం బాహ్వో । ర్గాపయామాస కిన్నరాన్॥ ౭౮

పరస్పరేణ విజ్ఞాత। స్తేషూపాయన పాణిషు
రాజ్ఞా హిమవతః సారో । రాజ్ఞః సారో హిమాద్రిణా॥ ౭౯

తత్రాక్షోభ్యం యశోరాశిం । నివేశ్యావరురోహ సః
పౌలస్త్య తులితస్యాద్రే । రాదధాన ఇవహ్రియం॥ ౮౦

చకంపే తీర్ణలౌహిత్యే । తస్మిన్ ప్రాగ్జ్యోతిషేశ్వరః
తద్గజాలానతాం ప్రాప్తైః । సహకాలాగురుద్రుమైః॥ ౮౧

నప్రసేహే స రుద్ధార్క । మధారావర్ష దుర్దినం
రథవర్త్మ రజోప్యస్య । కుతఏవ పతాకినీం॥ ౮౨

తమీశః కామరూపాణా । మత్యాఖండల విక్రమం
భేజే భిన్న కటైర్నాగై । రన్యా నుపరురోధయైః॥ ౮౩

కామరూపే శ్వరస్తస్య । హేమపీఠాధి దేవతాం
రత్న పుష్పోపహారేణ । ఛాయామానర్చ పాదయోః॥ ౮౪

ఇతిజిత్వా దిశోజిష్ణుః । న్యవర్తతరథోద్ధతం
రజో విశ్రామయన్ రాజ్ఞాం । ఛత్రశూన్యేషు మౌళిషు॥ ౮౫

సవిశ్వజితమాజహ్రే । యజ్ఞం సర్వస్వదక్షిణం
ఆదానం హివిసర్గాయ । సతాం వారిముచామివ॥ ౮౬

సత్రాంతే సచివసఖః పురస్క్రియాభి
ర్గుర్వీభిః శమిత పరాజయ వ్యలీకాన్

సరళతరువులఁగట్టిన ♦ కరులమెడలఁ । గ్రాలుగ్రైవేయకమ్ములఁ ♦ బ్రతిఫలించు
నోషధులకాంతులయ్యె నా ♦ యుర్విపతికిఁ । జమురులేకయె వెల్గు దీ ♦ పములురాత్రి॥ ౭౫

కంఠరజ్జుక్షతంబయి ♦ క్రాలుచుండు । దేవదారువులే చెప్పు ♦ దేవసముని
రఘుని కరులప్రమాణ మ్మ ♦ రణ్యచరుల । కతఁడు విడిసిన నెలవుల ♦ యందునచట॥ ౭౬

ఉర్విపతికిని బర్వతీ ♦ యులకు నంతఁ । బ్రాప్తమయ్యెను ఘోరసం ♦ గ్రామమచట
భీమనారాచ పాషాణ ♦ భిండివాల । గణము నిప్పుల నుమిసె సం ♦ ఘట్టనమున॥ ౭౭

అంతనుత్సవసంకేతు ♦ లనెడిరిపుల । నోర్చి శరముల నుత్సవ ♦ మార్చిరఘువు
నిజభుజార్జిత జయగీత ♦ నిచయములను । గిన్నరులచేతఁబాడించెఁ ♦ గీర్తిఁబెంచె॥ ౭౮

పర్వతీయులు తమతమ ♦ పాణులందుఁ । గానుకలనుబట్టి భూవరు ♦ కడకురాఁగ
నృపుఁడెటింగెనుహిమవంతుఁ ♦ డెట్టివాఁడొ । యెఱిఁగెహిమవంతుఁడునునృపుఁ ♦ డెట్టివాఁడొ

ఆఘనగిరీంద్రుమీఁద న ♦ మోఘమైన । కీర్తిరాశినిగూర్చి స ♦ త్కీర్తిరఘువు
తత్పులస్త్య సుతుండు క ♦ దల్చినట్టి । యద్రికిని లజ్జఁగొల్పనో ♦ యనఁగ దిగిరె॥ ౮౦

అంత లౌహిత్యనదిదాఁటి ♦ యచటనృపతి । హస్తితతిఁ గట్టివైచిన ♦ నగురుతరులం
నాప్రదేశపుఁబ్రాగ్జ్యోతి ♦ షాధిపతియు । నొక్కమాఱుగఁ గంపంబు ♦ నొందిరపుడు॥ ౮౧

ఆకసమునందు నయ్యని ♦ కడ్డమగుచు । వృష్టిలేనట్టి మబ్బుగా ♦ విస్తరిలిన
రఘువు రథరాజిలేచిన ♦ రజమెయోర్వ । లేనియావైరి నిలుచునే ♦ సేనయెదుట॥ ౮౨

అన్యుల జయింప సాయమై ♦ యధికమదము । చేతఁ గటములు పగిలిన ♦ సింధురముల
నింద్రవిక్రముఁడైన న ♦ రేంద్రమణికిఁ । గామరూపాధిపతియిచ్చెఁ ♦ గానుకగాఁగ॥ ౮౩

హేమపీఠాధిదేవత ♦ నామహీంద్రుఁ । గామరూపేశ్వరుఁడు చేరి ♦ కాంతుతోడ
నతని పాదాబ్జములఛాయ ♦ కర్చసల్పె । రత్నపుష్పోపహార మ ♦ ర్పణముసేసి॥ ౮౪

దిగ్విజయమిట్లు లొనరించి ♦ దీప్తిమించి । ఛత్రశూన్యుల రిపుల శీ ♦ ర్షములమీఁద
రథరయోద్ధూతమైనట్టి ♦ రజముఁగొలిపి । రాజధానికి మరలె నా ♦ రాజమౌళి॥ ౮౫

సర్వమును దక్షిణగఁబెట్టి ♦ సల్పునట్టి । విశ్వజిద్యాగ మొనరించె ♦ విమలకీర్తి
జలదములకెట్టులో సజ్జ ♦ నులకు నట్లె । యార్జనంబెల్లఁ ద్యాగార్థ ♦ మౌనుగాదె॥ ౮౬

చ॥ నృపతి కకుస్థవంశమణి ♦ నీతివిదుండు మఖాంతమందుఁ దా
స్థపతులఁబాసి గాసిలెడు ♦ సాధ్వులకెంతయు సంతసంబుగా

చతుర్థః సర్గః

కాకుత్థ్స శ్చిరవిరహో త్సుకావరోధా
రాజన్యా స్స్వపుర నివృత్తయేను మేనే॥ ౮౭

తే రేఖాధ్వజ కులిశాతపత్ర చిహ్నం
సమ్రాజశ్చరణయుగం ప్రసాదలభ్యం
ప్రస్థాన ప్రణతిభిరంగులీషు చక్రు
ర్మౌలి ప్రస్చ్యుతమకరంద రేణుగౌరం॥ ౮౮

గద్య.

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ రఘుదిగ్విజ
యోనామ చతుర్థఃసర్గః

నపజయచింతఁ బోఁదోలఁచి ♦ యంచిత సత్కృతులన్ గృపామతిన్
స్వపురములేగ నాజ్ఞయిడె ♦ సర్వమహీధనపాళి కంతటన్॥ ౭౬

చ॥ నిజనగరమ్ము లేగుధర♦ణీపతులెల్లఁ బ్రసాదలభ్యమా
ధ్వజకులిశాదిరేఖలను ♦ భాసిలుచుండు నరేంద్రు నంఘ్రులన్
బుజుమతి వ్రాలి రంగుళుల ♦ కెఱ్ఱనికాంతులు మాళిబద్ధమా
సరిజములనుండి జారెడు మ♦రందరజమ్ములచేత నించుచున్॥ ౭౭

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు రఘు
దిగ్విజయంబను చతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

పంచమః సర్గః

—:o:—

తమధ్వరే విశ్వజితి క్షితీశం । నిఃశేషవిశ్రాణితకోశజాతం
ఉపాత్తవిద్యో గురుదక్షిణార్థీ । కౌత్సః ప్రపేదే వరతంతుశిష్యః॥ ౧

స మృణ్మయే వీతహిరణ్మయత్వాత్ । పాత్రే నిధాయార్ఘ్యమనర్ఘశీలః
శ్రుతప్రకాశం యశసా ప్రకాశః । ప్రత్యుజ్జగామాతిథిమాతిథేయః॥ ౨

తమర్చయిత్వా విధివద్విధిజ్ఞః । స్తపోధనం మానధనాగ్రయాయీ
విశాంపతిర్విష్టరభాజమారాత్ । కృతాంజలిః కృత్యవిదిత్యువాచ॥ ౩

అప్యగ్రణీర్మంత్రకృతామృషీణాం । కుశాగ్రబుద్ధే కుశలీ గురుస్తే
యతస్త్వయా జ్ఞానమశేషమాప్తం । లోకేన చైతన్యమివోష్ణరశ్మేః॥ ౪

కాయేన వాచా మనసాపి శశ్వ । ద్యత్సంభృతం వాసవధైర్యలోపి
ఆపాద్యతే న వ్యయమంతరాయైః । కచ్చిన్మహర్షేస్త్రివిధం తపస్తత్॥ ౫

ఆధారబంధప్రముఖైః ప్రయత్నైః । సంవర్ధితానాం సుతనిర్విశేషం
కచ్చిన్న వాయ్వాదిరుపప్లవో వః । శ్రమచ్ఛిదామాశ్రమపాదపానాం॥ ౬

క్రియానిమిత్తేష్వపి వత్సలత్వా । దభగ్నకామా మునిభిః కుశేషు
తదంకశయ్యాచ్యుతనాభినాలా । కచ్చిన్మృగీణామనఘా ప్రసూతిః॥ ౭

నిర్వర్త్యతే యైర్నియమాభిషేకో । యేభ్యో నివాపాంజలయః పితౄణాం
తాన్యుంఛషష్ఠాంకితసైకతాని । శివాని వస్తీర్థజలాని కచ్చిత్॥ ౮

నీవారపాకాది కడంగరీయై । రామృశ్యతే జానపదైర్న కచ్చిత్
కాలోపపన్నాతిథికల్ప్యభాగం । వన్యం శరీరస్థితిసాధనం వః॥ ౯

శ్రీ

రఘువంశము.

పంచమాశ్వాసము.

గీతములు.

విశ్వజిద్యాగ మొనరించి ♦ విత్తమెల్ల । వెచ్చపెట్టిన రఘుఁజేర ♦ వచ్చెఁ గౌత్సుఁ
డమలవరతంతు శిష్యుఁ డా ♦ గమములెల్ల । నేర్చి గురుదక్షిణార్థంబు ♦ గూర్చుకొఱకు॥

స్వర్ణపాత్రము లేమి మృ♦త్పాత్రయందు । నఖిల పూజార్ఘసామగ్రి ♦ ననువుపఱచి
బ్రహ్మతేజున కతిథికి ♦ భవ్యకీర్తి । యెదురుగాఁజనె నతిథుల ♦ నేలునృపతి॥ ౨

అత్తపోధను నుపవిష్టు ♦ నర్చఁజేసి । ధర్మకార్యజ్ఞుఁడును మాన♦ధనుఁడు రఘువు
దత్సమీపాసనంబునఁ ♦ దనరుచుండి । యంజలియొనర్చి యతనితో ♦ ననియె నిట్లు॥ 3

ఇనుఁడు జగతికిఁ జైతన్య ♦ మిడెడునట్లు । లఖిల విద్యలమీకిడి ♦ నట్టివాఁడు
మంత్రకర్తయౌ ఋషులలో ♦ మాన్యతముఁడు । నైనగురుఁడు సుఖుండె కు♦శాగ్రబుద్ధి॥

శక్రు మనమున ధైర్యంబు ♦ సడలఁజేసి । వాఙ్మనః కాయకర్మముల్ ♦ వదలకుండి
వర్ధిలు ఋషీంద్రు త్రివిధ త♦పమ్మునందుఁ । గొఱఁత వడలేదుగా విఘ్న♦కోటివలన॥

ప్రోదిబెట్టుట నీరిడు ♦ టాదిక్రియల । సుతుని బ్రోచుటకంటెను ♦ నతిశయముగఁ
బెంపశ్రమఁదీర్చునాశ్రమ ♦ వృక్షములకుఁ । గీడుమూడదుగా గాలిఁ ♦ గీలివలన॥ ౬

తపయనుష్ఠానములకు సా♦ధనములైన । కుశలుదినినను నోర్తురు ♦ కూర్మిమునులు
విడకతోడనుండ్రు బొడ్డులు ♦ పీడుదాఁక । యట్టిలేజింకలకు నిర్భ♦యంబెయచట॥ ౭

నిత్యవిధులగు స్నానాది ♦ కృత్యములకు । దోయిటనొసఁగు పితరుల ♦ తోయములకు
మునివిరచితోంఛషష్ఠాంక ♦ పులినములకు । నెలవులౌ పుణ్యతీర్థమ్ము ♦ లలరుచున్నె॥ ౮

తనువులను బెంచుకొనుటకుఁ ♦ దఱినివచ్చు । నతిథులను బ్రోచుకొఱకు మీ♦రనువుపఱచు
వన్యఫలముల నీవార ♦ ధాన్యములను । బొట్టుదిన గ్రామపశువులు ♦ బొక్కవుగద॥ ౯

అపిప్రసన్నేనమహర్షిణాత్వం । సమ్యగ్వినీయానుమతోగృహాయ
కాలోహ్యయంసంక్రమితుంద్వితీయం । సర్వోపకారక్షమమాశ్రమంతే॥ ౧౦

తవార్హతోనాభిగమేనతృప్తం । మనోనియోగక్రియయోత్సుకంమే
అప్యాజ్ఞయాశాసితురాత్మనావా । ప్రాప్తోసిసంభావయితుంవనాన్మామ్॥ ౧౧

ఇత్యర్ఘ్యపాత్రానుమితవ్యయస్య । రఘోరుదారామపిగాంనిశమ్య
స్వార్థోపపత్తింప్రతిదుర్బలాశ । స్తమిత్యవోచద్వరతంతుశిష్యః॥ ౧౨

సర్వత్రనోవార్తమవేహిరాజన్ । నాథేకుతస్త్వయ్యశుభంప్రజానాం
సూర్యేతపత్యావరణాయదృష్టేః । కల్పేతలోకస్యకథంతమిస్రా॥ ౧౩

భక్తిఃప్రతీక్ష్యేషుకులోచితాతే । పూర్వాన్మహాభాగతయాతిశేషే
వ్యతీతకాలస్త్వహమభ్యుపేత । స్త్వామర్థిభావాదితిమేవిషాదః॥ ౧౪

శరీరమాత్రేణనరేంద్రతిష్ఠ । న్నాభాసితీర్థప్రతిపాదితర్ద్ధిః
ఆరణ్యకోపాత్తఫలప్రసూతిః । స్తంబేననీవారఇవావశిష్టః॥ ౧౫

స్థానేభవానేకనరాధిపఃసన్ । నకించనత్వంమఖజంవ్యనక్తి
పర్యాయపీతస్యసురైర్హిమాంశోః । కలాక్షయఃశ్లాఘ్యతరోహివృద్ధేః॥ ౧౬

తదన్యతస్తావదనన్యకార్యో । గుర్వర్థమాహర్తుమహంయతిష్యే
స్వస్త్యస్తుతేనిర్గళితాంబుగర్భం । శరద్ఘనంనార్దతిచాతకోపి॥ ౧౭

ఏతావదుక్త్వాప్రతియాతుకామం । శిష్యంమహర్షేర్నృపతిర్నిషిధ్య
కింవస్తువిద్వన్గురవేప్రదేయం । త్వయాకియద్వేతితమన్వయుంక్త॥ ౧౮

తతోయథావద్విహితాధ్వరాయ । తస్మైస్మయావేశవివర్జితాయ
వర్ణాశ్రమాణాంగురవేసవర్ణీ । విచక్షణఃప్రస్తుతమాచచక్షే॥ ౧౯

సమాప్తవిద్యేనమయామహర్షి । ర్విజ్ఞాపితోభూద్గురుదక్షిణాయై
సమేచిరాయాస్ఖలితోపచారాం । తాంభక్తిమేవాగణయత్పురస్తాత్॥ ౨౦

నిర్బంధసంజాతరుషార్థకార్శ్య । మచింతయిత్వాగురుణాహముక్తః
విత్తస్యవిద్యాపరిసంఖ్యయామే । కోటీశ్చతస్రోదశచాహరేతి॥ ౨౧

సోహంసపర్యావిధిభాజనేన । మత్వాభవంతంప్రభుశబ్దశేషం
అభ్యుత్సహేసంప్రతినోపరోద్ధు । మల్పేతరత్వాచ్ఛ్రుతనిష్క్రయస్య॥ ౨౨

విద్దెలను నేర్చి గార్హస్థ్య ♦ విధికి మీకు । నాజ్ఞ యిడినాఁడె ప్రీతితో ♦ నమ్మహర్షి
యఖిలలోకోపకారక ♦ మనఁగనొప్పు । తద్ద్వితీయాశ్రమమునకుఁ ♦ దగుగురిపుడు॥ ౧౦

అర్ఘ్యతా మీరు రాఁగానె ♦ యరుగునెత్తృప్తి । మీనియుక్తంబు నెఱవేర్చి ♦ మించిగాక
నన్నుమాన్యునిజేయ వ♦నమ్మునుండి । స్వయముగనో లేక గురునాజ్ఞ ♦ వచ్చినారొ॥ ౧౧

అనఘు నుదారవాక్యమ్ము ♦ లాలకించి । యర్ఘ్యపాత్రింబెయుకని వ్య♦యమ్ము దెల్ప
స్వార్థలాభంబు వందు ని♦రాశఁ జెంది । పలికె వరతంతు శిష్యుండు ♦ ప్రభున కిట్లు॥ ౧౨

అన్నిటను మాను సేమంబె ♦ యవనిపాల । పతివి నీవుండఁ బ్రజ కసు♦ఖంబు గలదె
చిత్రభానుఁడు వెలుఁగఁగాఁ ♦ జీఁకటి యెటు । జనుల మాపులఁ గ్రమ్మంగఁ ♦ జాలుఁ జెపుమ॥

యోగ్యసత్కృతి నీకుఁ గు♦లోచితంబు । మించు మహిమను బూర్వుల ♦ మించినావు
కాలము నతిక్రమించి నీ♦కడ మనిట్టు । లర్థిగా వచ్చినందుల ♦ కాత్మ నగతు॥ ౧౪

పాత్రులకు నున్న దంతయుఁ ♦ బంచిపెట్టి । దేహమాత్రావశిష్టుఁడౌ ♦ దేవ నీవు
ఫలమునంతయు వనజన ♦ పాళికొసఁగి । కాలు నీవారకాండంబుఁ ♦ బోలినావు॥ ౧౫

సార్వభౌముఁడ వయ్యును ♦ సవనమునను । ధనవిహీనుఁడ వౌట యెం♦తయును దగును
గ్రమముగా దేవతల చేతఁ ♦ ద్రాగఁబడెడు । క్షీణచంద్రుండె శ్లాఘ్యుఁడై ♦ చెలఁగుఁగాదె॥

గురువు గోరిన దక్షిణ ♦ గూర్చవలయు । వేఱు పని సేయ ధనమన్య ♦ వేడఁబోదు
నీకుఁ గల్గుత శుభములు ♦ నీరు లేని । శారదఘనంబుఁ గోరునే ♦ చాతకంబు॥ ౧౭

అనుమఁ బోవఁగనున్న మ♦హర్షిశిష్యు । నాపి నగపతి యిట్లనె ♦ నతనితోడ
నెద్ది మతియెంత గురునకు ♦ నీయవలెనో । తెల్పవేడెద సచ్ఛీల ♦ ధీవిశాల॥ ౧౮

అనిన విధివిహితంబుగా ♦ నధ్వరంబు । సలిపి గర్వంబు నొందక ♦ శాంతమతిని
సర్వవర్ణాశ్రమంబుల ♦ నిర్వహించు । రఘునకిట్లని తెల్పె నా ♦ బ్రహ్మచారి॥ ౧౯

విద్య ముగించి గురునకు ♦ వినతి సల్పి । దక్షిణను గోరుమని వేడఁ ♦ దనకు భక్తి
సేవొనర్చిన సేవల ♦ నెల్ల నప్పు । డెన్న మొదలిడె మాని ప్ర♦సన్నమతిని॥ ౨౦

ఒత్తివేడిన నాగ్రహ ♦ యుక్తుఁడగుచు । ధనవిహీనుఁడ నేనౌటఁ ♦ దలఁపకుండ
విద్యకనురూపసంఖ్యయౌ ♦ విత్తమిమ్ము । పదియు నాలుగుకోట్లనెఁ ♦ బార్థివేంద్ర॥ ౨౧

అర్ఘ్యపాత్రంబుఁ జూచిన ♦ యంతలోనె । యీవు పరిభువదశేషుఁడం ♦ చెఱిఁగి నేను
బిన్నతకుమిచ్చు నిర్బంధ ♦ పఱుపనైతి । విద్య వెలకొద్ది గావలె ♦ వేద్యముగుట॥ ౨౨

ఇత్థం ద్విజేన ద్విజరాజకాంతి । రావేదితో వేదవిదాం వరేణ
ఏనోనివృత్తేంద్రియవృత్తిరేనం । జగాద భూయో జగదేకనాథః॥ ౨3

గుర్వర్థమర్థీ శ్రుతపారదృశ్వా । రఘోః సకాశాదనవాప్య కామం
గతో వదాన్యాంతరమిత్యయం మే । మాభూత్పరీవాదనవావతారః॥ ౨౪

స త్వం ప్రశస్తే మహితే మదీయే । వసంశ్చతుర్థోఽగ్నిరివాగ్న్యగారే
ద్విత్రాణ్యహాన్యర్హసి సోఢుమర్హ । న్యావద్యతే సాధయితుం త్వదర్థం॥ ౨౫

తథేతి తస్యావితథం ప్రతీతః । ప్రత్యగ్రహీత్సంగరమగ్రజన్మా
గామాత్తసారాం రఘురప్యవేక్ష్య । నిష్క్రష్టుమర్థం చకమే కుబేరాత్॥ ౨౬

వసిష్ఠమంత్రోక్షణజాత్ప్రభావా । దుదన్వదాకాశమహీధరేషు
మరుత్సఖస్యేవ బలాహకస్య । గతిర్విజఘ్నే నహి తద్రథస్య॥ ౨౭

అథాధిశిశ్యే ప్రయతః ప్రదోషే । రథం రఘుః కల్పితశస్త్రగర్భం
సామంతసంభావనయైవ ధీరః । కైలాసనాథం తరసా జిగీషుః॥ ౨౮

ప్రాతః ప్రయాణాభిముఖాయ తస్మై । సవిస్మయాః కోశగృహే నియుక్తాః
హిరణ్మయీం కోశగృహస్య మధ్యే । వృష్టిం శశంసుః పతితాం నభస్తః॥ ౨౯

తం భూపతిర్భాసురహేమరాశిం । లబ్ధం కుబేరాదభియాస్యమానాత్
దిదేశ కౌత్సాయ సమస్తమేవ । పాదం సుమేరోరివ వజ్రభిన్నం॥ 30

జనస్య సాకేతనివాసినస్తౌ । ద్వావప్యభూతామభినంద్యసత్త్వౌ
గురుప్రదేయాధికనిఃస్పృహోఽర్థీ । నృపోఽర్థికామాదధికప్రదశ్చ॥ 3౧

అథోష్ట్రివామీశతవాహితార్థం । ప్రజేశ్వరం ప్రీతమనా మహర్షిః
స్పృశన్కరేణానతపూర్వకాయం । సంప్రస్థితో వాచమువాచ కౌత్సః॥ 3౨

కిమత్ర చిత్రం యది కామసూర్భూ । ర్వృత్తే స్థితస్యాధిపతేః ప్రజానాం
అచింతనీయస్తు తవ ప్రభావో । మనీషితం ద్యౌరపి యేన దుగ్ధా॥ 33

ఆశాస్యమన్యత్పునరుక్తభూతం । శ్రేయాంసి సర్వాణ్యధిజగ్ముషస్తే
పుత్రం లభస్వాత్మగుణానురూపం । భవంతమీడ్యం భవతః పితేవ॥ 3౪

ఇత్థం ప్రయుజ్యాశిషమగ్రజన్మా । రాజ్ఞే ప్రతీయాయ గురోః సకాశం
రాజాపి లేభే సుతమాశు తస్మా । దాలోకమర్కాదివ జీవలోకః॥ 3౫

అనుచు వేదవిదగ్రణి ♦ తనకుఁదెలుపఁ । బాపములువాయ నింద్రియ ♦ పాలినోర్చి
యిందుకాంతినివెల్గు లో♦కైకవిభుఁడు । మాఱుపల్కెను దద్విప్ర♦మణికి నిట్లు॥ ౨3

వేదపారంగతుండగు ♦ ద్విజుఁడురఘుని । గురునిదక్షిణకైడాసి ♦ కోర్కెగనమిఁ
గోరఁజనెనన్యునియొడి ♦ క్రొత్తనింద । యుర్విలోనన్ను నంటక ♦ యుండుఁగాక॥ ౨౪

ప్రాజ్యపూజ్యమదీయాగ్ని ♦ భవనమందు । నధివసింపుఁడు నాల్గవ ♦ యగ్నిపోలె
రెండుమూఁడుదినంబులు ♦ నిండుమదిని । జతన మొనరింతు మీయభీ♦ప్సితముదీర్ప॥ ౨౫

అనినసొఁగాకయనియుండె ♦ నచటమౌని । యతనిప్రీతిన యమోఘమఁ♦చని యెఱింగి
భూమినిస్సారమగుటను ♦ భూవిభుండు । గోరెధనమునులాగఁ గు♦బేరునుండి॥ ౨౬

అతనిరథమువసిష్ఠుని ♦ యమలమంత్రి । మలనుబ్రోక్షింపఁబడియుంట ♦ జలధిశైల
గగనములదానికడ్డంబు ♦ గలుగదెపుడు । గాలిఁగూడిన మేఘంబు ♦ గతికిఁబోలె॥ ౨

మహితుఁగైలాసనాథుసా ♦ మంతుగాఁగ । నెంచిబలమున నతని జ♦యింపఁగోరి
రఘుఁడుధీరుఁడు శస్త్రముల్ ♦ రథమునందుఁ । బెట్టి శయనించెనుబ్రదోష♦వేళయందు॥

తెల్లవాఱినరఘుఁడంత ♦ నుల్లసిల్లి । వెడలనుండెడు సమయాన ♦ విస్మయంబు
మీఱ రక్షకులరుదెంచి ♦ మింటనుండి । కోశమునస్వర్ణవర్షంబు ♦ గురిసెననిరి॥ ౨౯

అంతఁదానెత్తిపోనున్న ♦ యాకుబేరు । వలనలభియించి దేవేంద్రు ♦ వజ్రహతిని
బడిన మేరువుపాదంబు ♦ పగిదినొప్పు । స్వర్ణరాశినిమునికిచ్చెఁ ♦ బూర్ణముగను॥ 30

గురునికోర్కెకినెక్కువ ♦ గొనఁడుద్విజుఁడు । కోర్కెకెక్కు వయర్థికిఁ ♦ గుఱ్చనృపుఁడు
వీరియిర్వురనిస్పృహా ♦ వృత్తి కలరి । పొగిడిరెంతయు సాకేత ♦ పురముప్రజలు॥ 3౧

వందలకొలంది నొంటెల ♦ వారువముల । ధనముఁగొనిపోవనిచ్చి య♦త్యంతభక్తి
వాల్చితనపూర్వకాయమ్ము ♦ నిల్చినట్టి । యారఘుని మౌని కరముల ♦ నంటిపలికె॥ 3౨

రాజన్యత్తస్థిరుండయి ♦ ప్రజలనేలు । స్వామికోర్కెలభూరి యిచ్చు ♦ శేవధింత?
కామితమ్ములదివిపితు ♦ కంగఁజేయు । నీమహిమ నెన్నశక్యమే ♦ నృపవరేణ్య॥ 33

అన్నిశుభములఁబడసిన ♦ యధిపనీకు । వేఱుదీవెన పునరుక్తి ♦ విధముగానఁ
బూజ్యుఁడౌనీవుతండ్రికిఁ ♦ బొడమినట్లు । పొడముఁగావుతనీకు నీ♦బోటిసుతుఁడు॥ 3౪

అనుచురాజునుదీవించి ♦ యగ్రజన్ముఁ । డాత్మగురువునుజేరఁగా ♦ నరిగెనంతఁ
దద్వరంబుననతుఁగాంచె ♦ ధరణిధవుఁడు । గాంతిరవినుండి జీవులు ♦ గాంచునట్లు॥ 3౫

బ్రాహ్మే ముహూర్తే కిల తస్య దేవీ । కుమారకల్పం సుషువే కుమారం
అతః పితా బ్రహ్మణ ఏవ నామ్నా । తమాత్మజన్మానమజం చకార॥ ౩౬

రూపం తదోజస్వి తదేవ వీర్యం । తదేవ నైసర్గికమున్నతత్వం
న కారణాత్స్వాద్బిభిదే కుమారః । ప్రవర్తితో దీప ఇవ ప్రదీపాత్॥ ౩౭

ఉపాత్తవిద్యం విధివద్గురుభ్య । స్తం యౌవనోద్భేదవిశేషకాంతం
శ్రీః సాభిలాషాపి గురోరనుజ్ఞాం । ధీరేవ కన్యా పితురాచకాంక్షే॥ ౩౮

అథేశ్వరేణ క్రథకైశికానాం । స్వయంవరార్థం స్వసురిందుమత్యాః
ఆప్తః కుమారానయనోత్సుకేన । భోజేన దూతో రఘవే విసృష్టః॥ ౩౯

తం శ్లాఘ్యసంబంధమసౌ విచింత్య । దారక్రియాయోగ్యదశం చ పుత్రం
ప్రస్థాపయామాస ససైన్యమేనం । మృద్ధాం విదర్భాధిపరాజధానీం॥ ౪౦

తస్యోపకార్యారచితోపచారా । వన్యేతరా జానపదోపదాభిః
మార్గే నివాసా మనుజేంద్రసూనో । ర్బభూవురుద్యానవిహారకల్పాః॥ ౪౧

స నర్మదారోధసి సీకరార్ద్రై । ర్మరుద్భిరానర్తితనక్తమాలే
నివేశయామాస విలంఘితాధ్వా । క్లాంతం రజోధూసరకేతు సైన్యం॥ ౪౨

అథోపరిష్టాద్భ్రమరైర్భ్రమద్భిః । ప్రాక్సూచితాంతఃసలిలప్రవేశః
నిర్ధౌతదానామలగండభిత్తి । ర్వన్యస్సరిత్తో గజ ఉన్మమజ్జ॥ ౪౩

నిఃశేషవిక్షాళితధాతునాపి । వప్రక్రియామృక్షవతస్తటేషు
నీలోర్ధ్వరేఖాశబలేన శంసన్ । దంతద్వయేనాశ్మవికుంఠితేన॥ ౪౪

సంహారవిక్షేపలఘుక్రియేణ । హస్తేన తీరాభిముఖః సశబ్దం
రామేణనిహతం మేనే । పదం దశసుమూర్ధసు॥ ౫౨

రక్షసామృగరూపేణ । వంచయిత్వా సరాఘవౌ
జహారసీతాంపక్షీంద్ర । ప్రయాసక్షణవిఘ్నితః॥ ౫౩

తౌసీతాన్వేషిణౌగృధ్రం । లూనపక్షమపశ్యతాం
ప్రాణైర్దశరథప్రీతే । రనృణం కంఠవర్తిభిః॥ ౫౪

సరావణహృతాంతాభ్యాం । వచసాచష్టమైథిలీం
ఆత్మనః సుమహత్కర్మ । వ్రణైరావేద్య సంస్థితః॥ ౫౫

తయోస్తస్మిన్నభీభూత । పితృవ్యాపత్తిశోకయోః
పితరీవాగ్నిసంస్కారాత్ । పరావవృతిరేక్రియాః॥ ౫౬

వధనిర్ధూతశాపస్య । కబంధస్యోపదేశతః
ముమూర్ఛ సఖ్యంరామస్య । సమానవ్యసనేహరౌ॥ ౫౭

సహత్వా వాలినం వీర । స్తత్పదేచిరకాంక్షితే
ధాతోః స్థాన ఇవాదేశం । సుగ్రీవం సన్న్యవేశయత్॥ ౫౮

ఇతస్తతశ్చవైదేహీ । మన్వేష్టుం భర్తృచోదితాః
కపయశ్చేరురార్తస్య । రామస్యేవమనోరథాః॥ ౫౯

ప్రవృత్తావుపలబ్ధాయాం । తస్యాః సంపాతదర్శనాత్
మారుతిః సాగరం తీర్ణః । సంసారమివనిర్మమః॥ ౬౦

దృష్టావిచిన్వతాతేన । లంకాయాం రాక్షసీవృతా
జానకీవిషవల్లీభిః । పరీతేవమహౌషధిః॥ ౬౧

శరములను రామచంద్రుఁడు ♦ తరిగినట్టి । ప్రబలమహాఘోరదానవ ♦ బలమునందు
మొండెములు తప్పనిలఁబడి ♦ యుండునట్టి । వెఱ్ఱియును గానరాకుండె ♦ నెచటఁ గనిన॥

శరపరంపరసృష్టిగాఁ ♦ గురియుచుండు । రామచంద్రునితోడను ♦ రణ మొనర్చి
యసురులెదశలంబు లేని ♦ యట్టిదీర్ఘ । నిద్రనుబరుండె గద్దల ♦ నీడలందు॥ ౫౦

రాఘవుని యస్త్రములయుద్ధ ♦ రంగమందు । నిహతమైనట్టి గాత్రుసా ♦ నీకమందుఁ
బడితలలవానికీదుష్ట ♦ వార్తఁ దెలుప । దూతగా నిల్చె నాచుప్ప ♦ నాతి యొకతె॥ ౫౧

చెల్లెలికినిట్టు లపకృతి ♦ చేయుకతన । నాపృష్ఠరదూషణాదుల ♦ నార్చుకతనఁ
ధనదుతమ్ముఁడు తనపది ♦ తలలమీఁద । నుంచె రాముఁడు పదమని ♦ యొంచె మదిని॥ ౫౨

జింకరూపపురక్కసు ♦ చేతనంత । రాఘవుల మోసపుచ్చి యా ♦ రావణుండు
కష్టమునకోర్చి ఖగపతి ♦ కలియఁబడుచుఁ । గొంతయడ్డడినను సీతఁ ♦ గొంచునరిగె॥ ౫౩

అవనిజాతను వెదకు రా ♦ ఘవులు గనిరి । తెగిన ఱెక్కలతోడను ♦ నుగియనున్న
ప్రాణములతోడ దశరథు ♦ ప్రాణసఖుని । ఋణముదీర్చినయట్టియా ♦ గృధ్రవిభుని॥ ౫౪

రావణునిచేత సీత గొం ♦ పోవఁబడుట । తెలిపి మాటల వాత్మీయ ♦ దేహమందుఁ
గన్నప్రాణములఁదన మహా ♦ కార్యములను । బ్రకటపఱిచి జటాయువు ♦ వదలెనసురు॥ ౫౫

అతనిమృతిచేతఁ జిత్రమర ♦ ణార్తిమరలఁ । గనినవారలు రామల ♦ క్ష్మణులు భక్తిఁ
జనకునికివలె నగ్నిసం ♦ స్కారమాది । యపరకర్మములొనరిచి ర ♦ తనికంత॥ ౫౬

చంపఁబడుటను శాపమో ♦ క్షంబుగన్న । యక్కబంధుని యుపదేశ ♦ మనుసరింప
మైత్రివర్ధిల్లెఁదనతో స ♦ మానచింతఁ । గ్రాఁగువానరపతితోడ ♦ రాఘవునకు॥ ౫౭

వాలిఁ బరిమార్చి యాతని ♦ పదమునందుఁ । జిరతరంబుగ దాని వాం ♦ ఛించునట్టి
మిత్రుని సుగ్రీవు దశరథ ♦ పుత్రుఁడునిచెఁ । దుడిచి ధాతువు నాదేశ ♦ మిడెడునట్లు॥ ౫౮

దెసలదెసలను జానకీ ♦ దేవివెదక । వానరేంద్రుఁడు శాసింప ♦ వనచరములు
దేశదేశమ్ములను జుట్టి ♦ తిరుగుచుండె । రాము విరహార్తుచలమునో ♦ రథములట్లు॥ ౫౯

సాధ్వి సీతామహాదేవి ♦ సత్యవార్తఁ । దానువినఁగల్గి సంపాతి ♦ దర్శనమున
సాగరముదాఁటె మారుతి ♦ సంభ్రమమున । దళితమోహుఁడు భవమును ♦ దాఁటునట్లు॥ ౬౦

చుట్టువిషమయమాలికల్ ♦ చుట్టుకొన్న । ప్రహిమలంపు మహౌషధి ♦ బగిదినుండు
రాక్షసీస్మృతలైనట్టి ♦ రాముసతిని । గాంచెఁ బావని లంకను ♦ గలయవెదకి॥ ౬౧

కామం జీవతి మే నాథ । ఇతి సా విజహౌ శుచం
ప్రాఙ్మత్వా సత్యమస్యాంతం । జీవితాస్మీతి లజ్జితా॥ ౭౫

గరుడాపాత విశ్లిష్ట । మేఘనాదాస్త్ర బంధనః
దాశరథ్యోః క్షణక్లేశః । స్వప్నవృత్త ఇవాభవత్॥ ౭౬

తతో బిభేద పౌలస్త్యః । శక్త్యా వక్షసి లక్ష్మణం
రామస్త్వనాహతోఽప్యాసీ । ద్విదీర్ణహృదయః శుచా॥ ౭౭

సమారుతి సమానీత । మహౌషధిహృతవ్యథః
లంకాస్త్రీణాం పునశ్చక్రే । విలాపాచార్యకం శరైః॥ ౭౮

నాదం స మేఘనాదస్య । ధనుశ్చేంద్రాయుధప్రభం
మేఘస్యేవ శరత్కాలో । న కించిత్పర్యశేషయత్॥ ౭౯

కుంభకర్ణః కపీంద్రేణ । తుల్యావస్థః స్వసుః కృతః
రురోధ రామం శృంగీవ । టంకచ్ఛిన్నమనః శిలః॥ ౮౦

అకాలే బోధితో భ్రాత్రా । ప్రియస్వప్నో వృథా భవాన్
రామేషుభిరితీవాసౌ । దీర్ఘనిద్రాం ప్రవేశితః॥ ౮౧

ఇతరాణ్యపి రక్షాంసి । పేతుర్వానరకోటిషు
రజాంసి సమరోత్థాని । తచ్ఛోణిత నదీష్వివ॥ ౮౨

నిర్యయావథ పౌలస్త్యః । పునర్యుద్ధాయ మందిరాత్
అరావణ మరామం వా । జగదద్యేతి నిశ్చితః॥ ౮౩

రామం పదాతి మాలోక్య । లంకేశం చ వరూథినం
హరియుగ్యం రథం తస్మై । ప్రజిఘాయ పురందరః॥ ౮౪

తమాధూతధ్వజపటం । వ్యోమగంగోర్మివాయుభిః
దేవసూత భుజాలంబీ । జైత్రమధ్యాస్త రాఘవః॥ ౮౫

మాతలిస్తస్య మాహేంద్ర । మాముమోచ తనుచ్ఛదం
యత్రోత్పలదళ క్లైబ్య । మస్త్రాణ్యాపుః సురద్విషాం॥ ౮౬

అన్యోన్యదర్శన ప్రాప్త । విక్రమావసరం చిరాత్॥
రామరావణయోర్యుద్ధం । చరితార్థమివాభవత్॥ ౮౭

బ్రదికియున్నాఁడుసత్యంబు ♦ ప్రాణనాథుఁ । డనుచుశోకంబుమానియు ♦ జనకతనయ
విభుఁడుమృతినొందెననుచు భా♦వించినపుడు । బ్రదికినందులకైసిగ్గు ♦ పడుచునుండె॥ ౭౬

రాఘవులకిర్వురకుఁగూడ ♦ మేఘనాదు । నస్త్రబంధమ్మునను గల్గి ♦ నట్టిపీడ
క్షణములోవీడె గరుడునా♦గమనమునను । స్వప్నమునఁగన్నవృత్తంబు ♦ పగిదియయ్యె॥

రావణాసురుఁడంత నా♦రాముతమ్ము । నురము భేదించె శక్తి ప్ర♦యోగమునను
గొట్టఁబడకయె రాఘవు ♦ గుండెలవిసెఁ । బట్టరానట్టి సంతాప ♦ భరముచేత॥ ౭౭

పవనపుత్రునిచేతఁ దేఁ ♦ బడినయట్టి । యమ్మహౌషధిచే బాధ ♦ యపనయింప
లంకఁగలసతులకు మఱి ♦ లక్ష్మణుండు । శరశతులంత నేర్ప నా♦చార్యుఁడయ్యె॥ ౭౮

మేఘనాదేంద్రచాపముల్ ♦ మృగ్యములుగ । సలిపియలరారు నాశర♦త్సమయమట్లు
మేఘనాదునినాదంబు ♦ మించుధనువు । మృగ్యములుసేసి యలరె ♦ సౌమిత్రియంత॥ ౭౯

తోడఁబుట్టువుదశతోడి ♦ తుల్యదశను । గుంభకర్ణుఁడు కపిరాజు ♦ గొలుపఁగాంచి
యులినిదొలిచినమణిశిల ♦ గలిగినట్టి । యచలమును బోలి రాముని ♦ నడ్డగించె॥ ౮౦

నిద్రనెంతయుఁ బ్రేమించు ♦ నిన్ను నన్న । మేలుకొలిపెదు బాప మ♦కాలమందు
ననుచునోదార్చుగతి రాము ♦ నానుగమ్ము । లాతనికిఁ గొల్పె దీర్ఘమై♦నట్టినిద్ర॥ ౮౧

అచటదురమునలేచిన ♦ యట్టిదుమ్ము । శోణనదిమీఁదఁగప్పిన ♦ చొప్పదోఁప
ననువులెడలిన తక్కుర♦క్కసులుగూడఁ । గూలిరప్పుడు వానర♦కోటిమీఁద॥ ౮౨

రావణుఁడు నేఁడు లోకమ♦రావణంబొ । రామశూన్యంబొ యైతీరుఁ ♦ బ్రధనమందు
ననెడుదృఢనిశ్చయముతోడ ♦ నాలయంబు । వీడెఁ గ్రమ్మరసంగర ♦ క్రీడకొఱకు॥ ౮౩

రాఘవుఁడు పాదచారియు ♦ రావణుండు । రథగనుంటను జూచి పు♦రందరుండు
రథ్యములఁగూడియందమై ♦ క్రాలుచుండు । నరదమును బంపెఁ బంక్తిర♦థాత్మజునకు॥

అభ్రగంగానదీ తరం♦గానిలమున । ధ్వజపటమ్ములల్లలాడెడు ♦ వజ్రిరథము
జయకరము నెక్కె శ్రీరామ ♦ చంద్రుఁడపుడు । మాతలికరమ్మునూఁతఁగాఁ ♦ జేతఁబట్టి॥

అసురచయములువఱపెడు ♦ నస్త్రతతినిఁ । గలువపూలను బోలె ని♦ష్ఫలముసలుపు
మఘవుకవచంబుమాతలి ♦ మహితరీతి । లక్ష్మణాగ్రజుమేన న♦లంకరించె॥ ౮౬

రామరావణసంగర ♦ క్రమముచూడ । వారు తమతమశౌర్యంబు ♦ ప్రకటపఱుప
నెంచి చిరకాలమును నిరీ♦క్షించియున్న । వాంఛితమ్ముఫలించిన ♦ పగిదిఁదోఁచె॥ ౮౭

భుజమూర్ధోరుబాహుల్యా । దేకోపిధనదానుజః
దదృశేసోయథాపూర్వో । మాతృవంశ ఇవస్థితః॥ ౮౮

జేతారం లోకపాలానాం । స్వముఖైరర్చితేశ్వరం,
రామస్తులితకైలాస । మరాతిం బహ్వమన్యత॥ ౮౯

తస్యస్ఫురతి పౌలస్త్యః । సీతాసంగమ శంసిని
నిచఖానాధిక క్రోధః । శరంసవ్యేతరేభుజే॥ ౯౦

రావణస్యాపి రామాస్తో । భిత్వాహృదయమాశుగః
వివేశభువమాఖ్యాతు । మురగేభ్య ఇవప్రియం॥ ౯౧

వచసైవతయోర్వాక్య । మస్త్రమస్త్రేణ నిఘ్నతోః
అన్యోన్యజయసంరంభో । వవృధేవాదినోరివ॥ ౯౨

విక్రమవ్యతిహారేణ । సామాన్యాభూద్ద్వయోరివ
జయశ్రీరంతరావేదిః । మత్తవారణయోరివ॥ ౯౩

కృతప్రతికృతప్రీతైః । స్తయోర్ముక్తాం సురాసురైః
పరస్పర శరవ్రాతాః । పుష్పవృష్టిం నసేహిరే॥ ౯౪

అయః శంకుచితాం రక్షః । శతఘ్నీమథ శత్రవే
హృతాంవైవస్వతస్యేవ । కూటశాల్మలిమక్షిపత్॥ ౯౫

రాఘవోరథమప్రాప్తాం । తామాశంచ సురద్విషాం
అర్ధచంద్రముఖైర్బాణై । శ్చిచ్ఛేదకదలీసుఖం॥ ౯౬

అమోఘంసందధేచాస్మై । ధనుష్యేకధనుర్ధరః
బ్రాహ్మమస్త్రంప్రియాశోక । శల్యనిష్కర్షణౌషధం॥ ౯౭

తద్వ్యోమ్నిదశధాభిన్నం । దదృశేదీప్తిమన్ముఖం
వపుర్మహోరగస్యేవ । కరాళఫణమండలం॥ ౯౮

తేనమంత్రప్రయుక్తేన । నిమేషార్ధాదపాతయత్
సరావణశిరఃపంక్తి । మజ్ఞాతవ్రణవేదనాం॥ ౯౯

బాలార్కప్రతిమేవాప్సు । వీచిభిన్నాపతిష్యతః
రరాజరక్షఃకాయస్య । కంఠచ్ఛేదపరంపరా॥ ౧౦౦

అక్కుఁబేరునితమ్ముఁడౌ ♦ ననురవిభుఁడు । యుద్ధరంగాననొక్కఁడే ♦ యున్నఁగూడఁ
దల్లికడఁజుట్టములతోడఁ ♦ దనరినట్లె । వెలసె శీర్షోరుహస్తముల్ ♦ పెక్కులుంట॥ ౮౮

కేళిమైలోకపాలుర ♦ గెలిచినట్టి । శీర్షములొసంగిశివునిఁ బూ♦జించినట్టి
యెంతయునువింతఁగైలాస ♦ మెత్తినట్టి । యరినిగొప్పగమదిని దా♦శరథియెంచె॥ ౮౯

సీతఁగాంచెడుశుభము సూ♦చించియదరు । రాముకుడిభుజమునవాటె ♦ రావణుండు
క్రోధసంతప్తచిత్తుఁడై ♦ క్రూరమైన । బాణరాజంబునొక్కటిఁ ♦ బటురయమున॥ ౯౦

అంతరాముఁడుపఱపిన ♦ యట్టిశరము । రావణాసురువక్షంబు ♦ వ్రచ్చివైచి
భూమిలోపలఁజొచ్చెను ♦ భుజగములకు । నాప్రియోదంతమునుదెల్ప ♦ నరిగినట్లు॥ ౯౧

మాటవారలుదమమఱు ♦ మాటతోడ । శరమువారలుదమమఱు ♦ శరముతోడ
మించిఖండింపజయకాంక్ష ♦ మీఁదమీఁద । నతిశయిల్లెనువాదుల ♦ యందుఁబోలె॥ ౯౨

ఒకరితరువాతనొకరుగా ♦ యుద్ధమందు । నేఁపునూపంగజయలక్ష్మి ♦ యిర్వురకును
సమముగానుండెజగడంబు ♦ సలుపురెండు । ద్విరదములవధ్యనుండెడు ♦ వేదియట్లు॥

జయమునఁబరాపజయమున ♦ సంతసిల్లి । కురియనసురులసురలదొ ♦ కుసుమవృష్టి
రామరక్షోధిపతుల ప♦రస్పరంపు । సాయకవ్రాతమెవ్విధి ♦ సైఁపదయ్యె॥ ౯౪

రావణుఁడువైచెశత్రువా ♦ రామమీఁద । యమగదాదండమునుబోలి ♦ నట్టిదాని
వాహవమ్మునవార్జించి ♦ నట్టిదానిఁ । బ్రకటకోపాగ్నిలోహకం♦టక శతఘ్ని॥ ౯౫

రథముఁజేరకమున్నె శ్రీ♦రాఘవుండు । కదళిఖండించులీల ను♦ఖమ్ముగాను
రాక్షసుఁడయాశతోఁగూడ ♦ నాక్షణంబ । యర్ధచంద్రాస్త్రమునదాని ♦ హతమొనర్చె॥

ఆత్మలోనాటియున్న ప్రి ♦ యావియోగ । శోకశల్యంబుఁబాపఁగా ♦ సూటియైన
యాపథంబగుబ్రహ్మాస్త్ర ♦ మసమధన్వి । దాశరథిఁబట్టుసంధించె ♦ దైత్యుఁజంప॥ ౯౭

పదిముఖమ్ములతోడ నం ♦ బరమునందుఁ । బ్రజ్వరిల్లుచునుండెడు ♦ బ్రహ్మశరము
భీషణములగుపడగల ♦ శేషుకాయ । మట్లుకనఁబడుచుండె భ ♦ యంకరముగ॥ ౯౮

అట్లుమంత్రప్రయుక్తమై ♦ యడరినట్టి । బాణమున నేలఁగూలె రా ♦ వణునితలలు
పదియునొకయింతయేనియు ♦ వ్రణముబాధ । నొందకుండఁగనిమిషార్ధ ♦ మందునపుడు॥

రావణునికాయమందుండి ♦ రాలినట్టి । శీర్షచయములుచూడవి ♦ చికలచేతఁ
గదలుచుండెడునీటను ♦ గానఁబడెడు । బాలరవిప్రతిబింబాళి ♦ లీలమెఱసె॥ ౧౦౦

మరుతాంపశ్యతాంతస్య । శిరాంసిపతితాన్యపి
మనోనాతివిశశ్వాస । పునఃసంధానశంకినాం॥ ౧౦౧

అథమదగురుపక్షైర్లోకపాలద్విపానా । మనుగతమలిబృందైర్గండభిత్తీర్విహాయ
ఉపనతమణిబంధేమూర్ధ్నిపౌలస్త్యశత్రోః । సురభిసురవిముక్తంపుష్పవర్షంపపాత॥

యంతాహరేఃసపదిసంహృతకార్ముకజ్య
మాపృచ్ఛ్యరాఘవమనుష్ఠితదేవకార్యం
నామాంకరావణశరాంకితకేతుయష్టి
మూర్ధ్వంరథంహరిసహస్రయుజంనినాయ॥ ౧౦౩

రఘుపతిరపిజాతవేదోవిశుద్ధాంప్రగృహ్యప్రియాం
ప్రియసుహృదివిభీషణేసంగమయ్యశ్రియంవైరిణః
రవిసుతసహితేనతేనానుయాతఃససౌమిత్రిణా
భుజవిజితవిమానరత్నాధిరూఢఃప్రతస్థేపురీం॥ ౧౦౪

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవిశ్రీ కాళిదాసకృతౌ
రావణవధో నామ ద్వాదశః సర్గః.

అతనిశిరములుర్విమీఁద ♦ నట్లుపడుటఁ । గనుఁగొనియు నసురసైన్యములఁ ♦ దనువుతోడ
నతికిఁ గొనుచు నసురకతో ♦ నమరులప్పుడు । నమ్మఁ గుండిరి తద్వ్యథ ♦ నెమ్మనమున॥ ౧౦౧
అంతఁ బట్టాభిషిక్తుఁడై ♦ యలరనున్న । రావణాంతకుమీఁద నిర్జరులవిరుల
వానఁ గురిసెను మఱుభాగ ♦ పక్షులఖిలు । ఉక్కుఁ దరకటంబులను వీడి ♦ దీనిఁ దగుల॥ ౧౦౨

చ॥ దివిజులకార్య మెంతయును ♦ దీర్చి గుణంబు నడించియున్న యా
ప్రవిమలు రాము నానతి పు♦రందరుసారథి స్వర్గమేగె దా
నవపతిసాయకాళిఁ దన ♦ నామము చెక్కిన కేతుదండమున్
భువనజవాశ్వముల్ పదులు ♦ వందలు గాగ్రిలు రథంబుఁ దోలుచున్॥ ౧౦౩

ఉ॥ పావకుఁ జొచ్చి శుద్ధయగు ♦ భామను జూచి పరిగ్రహించి యా
రావణు రాజ్యమందు గుణ♦రమ్యు విభీషణు మిత్రు నిల్పి సు
గ్రీవుఁ డతండు లక్ష్మణుఁడు ♦ ప్రీతిని గొల్చుచు వెంబడింప సం
భావితశక్తిఁ గాంచిన వి♦మానముపైఁ జనె రాముఁ డూరికిన్॥ ౧౦౪

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుద్ధి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు
రావణవధయను ద్వాదశాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

త్రయోదశః సర్గః

అథాత్మనః శబ్దగుణం గుణజ్ఞః । పదం విమానేన విగాహమానః
రత్నాకరం వీక్ష్యమిథః సజాయాం । రామాభిధానో హరిరిత్యువాచ॥ ౧

వైదేహి ప శ్యామలయాద్విభక్తం । మత్సేతునా ఫేనిలమంబురాశిం
ఛాయాపథేనేవ శరత్ప్రసన్న । మాకాశమావిష్కృతచారుతారం॥ ౨

గురోర్యియక్షోః కపిలేనమేధ్యే । రసాతలం సంక్రమితే తురంగే
తదర్థముర్వీ మవదారయద్భిః । పూర్వైః కిలాయం పరివర్ధితో నః॥ ౩

గర్భం దధత్యర్కమరీచయోఽస్మా । ద్వివృద్ధిమత్రాశ్నువతే వసూని
అబింధనం వహ్నిమసౌబిభర్తి । ప్రహ్లాదనం జ్యోతిరజన్యనేన॥ ౪

తాంతామవస్థాం ప్రతిపద్యమానం । స్థితం దశవ్యాప్య దిశోమహిమ్నా
విష్ణోరివాస్య నవధారణీయ । మీదృక్తయారూపమియత్తయా వా॥ ౫

నాభిప్రరూఢాంబురుహాసనేన । సంస్తూయమానః ప్రథమేనధాత్రా
అముంయుగాంతోచిత యోగనిద్రః । సంహృత్యలోకాన్ పురుషోఽధిశేతే॥ ౬

పక్షచ్ఛిదాగోత్రభిదాత్తగంధాః । శరణ్యమేనం శతశోమహీధ్రాః
నృపాఇవోపప్లవినః పరేభ్యో । ధర్మోత్తరం మధ్యమమాశ్రయంతే॥ ౭

రసాతలాదాదిభవేన పుంసా । భువః ప్రయుక్తోద్వహనక్రియాయాః
అస్యాచ్ఛమంభః ప్రలయప్రవృద్ధం । ముహూర్తవక్త్రాభరణంబభూవ॥ ౮

ముఖార్పణేషు ప్రకృతిప్రగల్భాః । స్వయంతరంగాధరదానదక్షః
అనన్యసామాన్య కలత్రవృత్తిః । పిబత్యసౌపాయయతేచసింధూః॥ ౯

శ్రీ

రఘువంశము.

త్రయోదశాశ్వాసము.

—:o:—

గీతములు.

శబ్దగుణయుక్తమై తన ♦ చరణమైన । నభమునందలి పగవిమా♦నంబునుండి
రామనామంపు హరి యంత♦గంగనుంచు । గమణికిట్లనె రత్నాక♦రంబుఁజూపి॥ ౧

సీతయాదట నాదు సేతువు ♦ చేతమలయ । గిరిఁబలుకుఁజీలు ఫేనిల ♦ శరధిఁజూడు
మభ్రవనచేతరెండు పా♦యలుగఁజీలి । ఇజలుతారల శారదాం♦బరముఁబోలె॥ ౨

యజ్ఞదీక్షితు తమతండ్రి ♦ యజ్ఞహయము । కపిలుఁడుహరించి నాకలో♦కమునకరుగ
నద్దిగొనిరాఁగ మాపెద్ద ♦ లవనిఁద్రవ్వ । నెంతయునువార్ధివర్ధిల్లె ♦ నిట్టులంచు॥ ౩

అమృతగర్భంబుగవిరత్న ♦ లందునిచట । నమితరత్నాదిధనరాసు ♦ లమరునిచట
వారిచేవహ్నివర్ధిల్లి ♦ నంబలునిచట । మోదమిడుచంద్రుఁడణజ్యోతి ♦ పుట్టెనిచట॥ ౪

వివిధరూపంబులనుదాల్చి ♦ వెలయునట్టి । దశదిశలనిండుమహిమచేఁ ♦ దనరునట్టి
విష్ణుఁబోలినయట్టి యీ♦విపులవార్ధి । యిట్టి దింతనివర్ణింప ♦ నెవ్వరితరము॥ ౫

పూర్ణపురుషుఁడు జగములఁ ♦ బోలియఁజేసి । యోగనిద్రను జెంది యీ♦యుదధిమీఁద
నాభిపద్మాసనస్థుఁడౌ ♦ నలువపొగడ । హాయిగాఁబవ్వళించుఁ గ♦ల్పాంతమందు॥ ౬

రెక్కలనువజ్రి చెక్కినఁ ♦ దక్కిమనము । గిరులువందలుగాదీని ♦ శరణుసొచ్చె
దాయభయమున నేండ్లు మ♦ధ్యమన్నపాలు । శూరుధర్మాత్ముశరణంబు ♦ సొచ్చునట్లు॥ ౭

ఆదిపురుషుండు పాతాళ♦మందునుండి । పూనిమీఁదికిఁదెచ్చెడు ♦ భూమిసతికి
క్షణముమోమునుంగుగాఁ ♦ గడుఁజెలంగెఁ । బ్రళయమునఁబొంగుదీనిపా♦వనజలంబు॥

సాజముగవన్నెములర్పించు ♦ జాణలేల్లు । తనతరంగాధరములియ్య ♦ దత్తుఁడితఁడు
కోరిలుచనెతాను గ్రోలించు ♦ కొనెడునిదని । మహితభోగంబనన్యసా♦మాన్య మరయ॥ ౯

ససత్త్వమాదాయనదీముఖాంభః । సంమీలయంతో వివృతాననత్వాత్
అమీశిరోభిస్తిమయః సరంధ్రైః । రూర్ధ్వం వితన్వంతి జలప్రవాహాన్॥ ౧౦

మాతంగనక్రైః సహసోత్పతద్భి । ర్భిన్నాన్ ద్విధాపశ్య సముద్రఫేనాన్
కపోల సంసర్పితయాయఏషాం । వ్రజంతి కర్ణక్షణచామరత్వం॥ ౧౧

వేలానిలాయ ప్రసృతాభుజంగా । మహోర్మి విస్ఫూర్జథునిర్విశేషాః
సూర్యాంశు సంపర్కసమృద్ధరాగై । ర్వ్యజ్యంత ఏతే మణిభిః ఫణస్థైః॥ ౧౨

తవాధరస్పర్ధిషు విద్రుమేషు । పర్యస్తమేతత్సహసోర్మివేగాత్
ఊర్ధ్వాంకురప్రోతముఖంకథంచిత్ । క్లేశాదపక్రామతి శంఖయూథం॥ ౧౩

ప్రవృత్తమాత్రేణపయాంసిపాతు । మావర్తవేగాద్భ్రమతాఘనేన
ఆభాతిభూయిష్ఠమయం సముద్రః । ప్రమథ్యమానో గిరిణేవభూయః॥ ౧౪

దూరాదయశ్చక్రనిభస్యతన్వీ । తమాలతాలీవనరాజినీలా
ఆభాతివేలా లవణాంబురాశే । ర్ధారా నిబద్ధేవకలంక రేఖా॥ ౧౫

వేలానిలః కేతకరేణుభిస్తే । సంభావయత్యాననమాయతాక్షి
మామక్షమం మండన కాలహానే । ర్వేత్తీవబింబాధర బద్ధతృష్ణం॥ ౧౬

ఏతేవయం సైకతభిన్నశుక్తి । పర్యస్తముక్తాపటలంపయోధేః
ప్రాప్తాముహూర్తేన విమానవేగాత్ । కూలంఫలావర్జితపూగమాలం॥ ౧౭

కురుష్వతావత్కరభోరుపశ్చాత్ । మార్గేమృగప్రేక్షిణి దృష్టిపాతం
ఏషావిదూరీభవతః సముద్రాత్ । సకాననానిష్పతతీవ భూమిః॥ ౧౮

క్వచిత్పథా సంచరతే సురాణాం । క్వచిద్ఘనానాం పతతాంక్వచిచ్చ
యథావిధోమే మనసోభిలాషః । ప్రవర్తతేపశ్యతథావిమానం॥ ౧౯

అసౌమహేంద్ర ద్విపదానగంధి । స్త్రిమార్గగావీచి విమర్దశీతః
ఆకాశవాయుర్దిన యౌవనోత్థా । నాచామతి స్వేదలవాన్ముఖే తే॥ ౨౦

కరేణవాతాయన లంబితేన । స్పృష్టస్త్వయాచండి కుతూహలిన్యా
ఆముంచతీవాభరణం ద్వితీయ । ముద్భిన్న విద్యుద్వలయోఘనస్తే॥ ౨౧

అమీజనస్థానమపోఢవిఘ్నం । మత్వాసమారబ్ధనవోటజాని
అధ్యాసతేచీర భృతో యథాస్వం । చిరోజ్ఝితాన్యాశ్రమ మండలాని॥ ౨౨

తెఱచియుండినవోళ్ళ న♦దీముఖాంబు । జలచరమ్ములునిండఁ ద♦త్క్షణమమూసి
యింతిరో తిమింగిలములవె ♦ యెగయఁజిమ్మెఁ । దలలరంధ్రాల సలిలధా♦రలనుజూడు॥ ౧౦

సింధుఫేనము రెండుగాఁ ♦ జీలుగతిని । జలములోదూఁకునీటి యే♦న్గులనుగంటె
యొక్కక్షణమాత్రమదె వాని ♦ చెక్కిళులను । మరుఁగుఁగన్పట్టెఁ గర్ణచా♦మరములట్లు॥ ౧౧

ఉదధితీరానిలముఁగ్రోలి ♦ మెదలుపాము । లచ్చనుగఁబొంగుతరఁగల ♦ యట్టులుండ
భానుకిరణాళి నెంతయుఁ ♦ బ్రజ్వరిల్లు । ఘనమణుల చేతఁ దెలియంగఁ ♦ బడెనుగంటె॥ ౧౨

మొదళులకునంటియుండెడు ♦ ముఖములుండు । శంఖతతియూర్మివేగాన ♦ సకియనీదు
వాతెఱలఁ గేరుచుండెడు ♦ పవడములను । దాఁకివెన్కకుఁగష్టానఁ ♦ దరలెనవిగో॥ ౧౩

నీరములుద్రాగఁదొడఁగిన ♦ నీరదంబు । సుడిబడి యట్టెతిరుగఁ గాఁ ♦ జూచుటకును
మరలగిరిచేత వారిధి ♦ తఱువఁబడిన । పగిదిఁబొల్చుచు గంటివే ♦ పడఁతిమిన్న॥ ౧౪

కడలి కాన్పించె లోహచ♦క్రంబుపగిది । వేలతాళీతమాలవ ♦ నాళిచేత
నీలమైదానిమీఁదను ♦ నెగడుచుండు । తుప్పుకైపడినతివరో ♦ యొప్పెఁజూడు॥ ౧౫

అధరబింబపుఁదృష్ణచే ♦ నాయతాక్షి । సైఁపఁగసేఁత జాగను ♦ జాడతెలిసె
ననఁగ వేలానిలంబు నీ♦యాస్యమునకుఁ । బొలుపుగూరిచె మొగిలి పు♦ప్పొడులఁగనుము॥ ౧౬

చిప్పముత్తెములిసుకపైఁ ♦ జెదరియున్న । పండ్లబరువునఁబూగాళి ♦ వంగియున్న
కడలియొడ్డు విమానవే♦గంబువలన । క్షణములోఁజేరఁగంటిమి ♦ కలికిమిన్న॥ ౧౭

తిరిగిచూడుము కలకంఠి ♦ హరిణనయన । యంతకంతకుదూరమౌ ♦ నబ్ధినుండి
వెడలివచ్చినయట్టులే ♦ యడవితోడి । పుడమి యింతఁగమనకుఁ గ♦న్పడఁగఁజొచ్చె॥ ౧౮

ఒక్కతతినుపమార్గాన ♦ నొక్కతూఁతి । వారిదపుదారినొకసారి ♦ పక్షులరుగు
త్రోవనే నెట్టుకోరినఁ ♦ బోవునట్లు । చూచితె విమానరాజంబు ♦ సుగుణనిలయ॥ ౧౯

ఇంద్రగజమదగంధంబు ♦ నెలమిఁదాల్చి । యభ్రగంగోర్మికల చల్ల♦నైనగాలి
మిట్టమధ్యాహ్నమిప్పుడు ♦ మెలఁతనీదు । వదనమంటిన స్వేదల♦వంబు లానె॥ ౨౦

జాలమునమండి హస్తంబుఁ ♦ జాచివేడ్క । మొగిలు నీవంట దానిలోఁ ♦ బొదలుమెఱుపు
వలయగతినుంటఁదోఁచెను ♦ వెలఁది నీకుఁ । గ్రొత్తతోడవు మఱొక్కటి ♦ కూర్చెననఁగ॥

విగతభయము జనస్థాన ♦ విపినమును । నెఱిఁగిమానులు చిరముగ ♦ నెడలియున్న
వ్యాఘ్రములఁజేరి ప♦ర్ణశాలయములఁ । గ్రొత్తగాఁగట్టుచున్నారు ♦ కొమ్మకంటె॥ ౨౨

సైషాస్థలీ యత్ర విచిన్వతా త్వాం । భ్రష్టం మయా నూపురమేకముర్వ్యాం
అదృశ్యత త్వచ్చరణారవింద । విశ్లేషదుఃఖాదివ బద్ధమౌనం॥ ౨౩

త్వం రక్షసా భీరు యతోపనీతా । తం మార్గమేతాః కృపయా లతా మే
అదర్శయన్ వక్తుమశక్నువంత్యః । శాఖాభిరావర్జిత పల్లవాభిః॥ ౨౪

మృగ్యశ్చదర్భాంకుర నిర్వ్యపేక్షా । స్తవాగతిజ్ఞం సమబోధయన్మాం
వ్యాపారయంత్యోదిశి దక్షిణస్యా । ముత్పక్ష్మరాజీని విలోచనాని॥ ౨౫

ఏతద్గిరేర్మాల్యవతః పురస్తా । దావిర్భవత్యంబరలేఖిశృంగం
నవం పయో యత్ర ఘనైర్మయా చ । త్వద్విప్రయోగాశ్రుసమం విసృష్టం॥ ౨౬

గంధశ్చధారాహత పల్వలానాం । కాదంబ మర్ధోద్గతకేసరంచ
స్నిగ్ధాశ్చ కేకాః శిఖినాంబభూవు । ర్యస్మిన్నసహ్యాని వినాత్వయా మే॥ ౨౭

పూర్వానుభూతం స్మరతా చ యత్ర । కంపోత్తరం భీరుతవోపగూఢం
గుహావిసారీణ్యతివాహితాని । మయా కథంచిద్ఘనగర్జితాని॥ ౨౮

ఆసారసిక్తక్షితిబాష్పయోగా । న్మామక్షిణోద్యత్రవిభిన్నకోశైః
విడంబ్యమానా నవకందలైస్తే । వివాహధూమారుణలోచనశ్రీః॥ ౨౯

ఉపాంతవానీరవనోపగూఢా । న్యాలక్ష్యపారిప్లవ సారసాని
దూరావతీర్ణా పిబతీవఖేదా । దమూని పంపా సలిలాని దృష్టిః॥ ౩౦

అత్రావియుక్తాని రథాంగనామ్నా । మన్యోన్యదత్తోత్పలకేసరాణి
ద్వంద్వాని దూరాంతరవర్తినా తే । మయా ప్రియే సస్పృహమీక్షితాని॥ ౩౧

ఇమాం తటాశోకలతాం చ తన్వీం । స్తనాభిరామ స్తబకాభినమ్రాం
త్వత్ప్రాప్తిబుద్ధ్యా పరిరబ్ధుకామః । సౌమిత్రిణా సాస్రమహం నిషిద్ధః॥ ౩౨

అమూర్విమానాంతరలంబినీనాం । శ్రుత్వా స్వనం కాంచనకింకిణీనాం
ప్రత్యుద్వ్రజంతీవ ఖముత్పతంత్యో । గోదావరీ సారసపంక్తయస్త్వాం॥ ౩౩

ఏషా త్వయా పేశలమధ్యయాపి । ఘటాంబుసంవర్ధితబాలచూతా
ఆహ్లాదయత్యున్ముఖకృష్ణసారా । దృష్టా చిరాత్పంచవటీ మనో మే॥ ౩౪

అత్రానుగోదం మృగయానివృత్త । స్తరంగవాతేన వినీతఖేదః
రహస్త్వదుత్సంగనిషణ్ణమూర్ధా । స్మరామి వానీరగృహేషు సుప్తః॥ ౩౫

ఊడిపడినీదుచరణాబ్జ ♦ యోగరహిత । మాట దుఃఖమ్ముచే మౌన♦మందినట్టు
లున్న నీనూపురంబును ♦ గన్నులారం । గాంచినస్థల మ్మిదేసుమ్ము ♦ కంజనయన॥ ౨౩

నిన్ను దనుజుండు గొనిచన్న ♦ తెన్నుం జెప్పం । జాలకుండెడు నీలతల్ ♦ శాఖలందు
వంగి వ్రేళ్ళన బోలెడు ♦ పల్లవముల । సద్దెగన జూపె దయతో ♦ భయస్వభావ॥ ౨౪

ఆండుజింకలుగూడ ద♦ర్భాంకురముల । వీడి దక్షిణదిక్కున ♦ వీక్షణములం
బఱపియెత్తినరెప్పల ♦ పంక్తితోడం । దెలిపె నీజాడ నెఱుంగక ♦ తిరుగునాకు॥ ౨౫

అదిగొ శిఖరంబు గగనంబు ♦ నంటుచుండు । మాల్యవంతము చూడుము ♦ మగుడ యిచట
నేను నినుంబాసి కన్నుల ♦ నీరు గ్రయ్యం । గరగెనా తోడ జలదము ♦ గ్రొత్తనీరు॥ ౨౬

వర్షధారాహతంబగు ♦ పడియలందుం । గల్గుగంధంబు నఱపిచ్చు ♦ కడిమిపూలు
నెమలికేకారవంబులు ♦ నీవులేమి । నెంతయును సహ్యమై తోంచె ♦ నిచట నాకు॥ ౨౭

కంపము నమున్న నీవునన్ ♦ గాంగిలించు । కొన్న సంగతి స్మరియించు ♦ కొన్న నేను
దాళంజాలుదు నెట్టులు ♦ తరళనేత్రి । గిరిగుహలం బర్వ మండెడు ♦ నెఱుమలకును॥ ౨౮

వానచే భూమిం బొడవిన ♦ బాష్పమంది । యారి యిచ్చటం గల క్రొత్త ♦ యరంటిమొగ్గ
లతివ నీపెండ్లిపాగ నె♦త్తైన కసుల । ననుకరించుచుం బీడించె ♦ ననుం గరమ్ము॥ ౨౯

గట్టులేను జేపనసములు ♦ గప్పియున్న । పఱచకొంగలు కొంత క♦న్పడుచున్న
పంపపై దూరమందుండి ♦ వాలి తెనాదు । చూడ్కి తన్నీరములం ద్రావు ♦ మాడ్కి శ్రమను॥

ఈసరసిలో సరియుత్పల ♦ కేసరములం । గూర్మి నన్యోన్యము నమర్చి ♦ కొనుచు విడని
కోకవిధవాళి నెంతయుం ♦ గూర్మిం గంటి । నీకు దూరమ్ముగానుంట ♦ నెలంతమిన్న॥ ౩౦

సన్నదై పూలగుత్తుల ♦ జనులవాలు । తీరపుటశోకశాఖను ♦ దీనిం గాంచి
చిక్కితీవని యక్కునం ♦ జేర్పంబోవం । గంటనీర్వెట్టియాపె ల♦క్ష్మణుండు నన్ను॥ ౩౨

ఇవ్విమానంబు ననువేలి ♦ యింపు నింపు । పైడిగంటలసడిపిని ♦ పైకినెగసెం
జారుగోదావరీతీర ♦ సాగసములు । నినునెదరొక్కనాచ్చెనో ♦ యనెడునట్లు॥ ౩౩

నీవు తనమాధ్యకడనతో ♦ నీరువోసి । కూర్మిం బెంచినమామిడి ♦ గున్నయున్న
యొత్తిమోముగను కృష్ణ ♦ మృగము లున్న । పంచవటి చూడనెక్కడు ♦ ప్రమదమిడియె॥

తలంపునకు నచ్చె నిదిగొ గా♦ననిస్టలంబు । మాని యిట వేంట వీచికా ♦ మారుతముల
నెడలిబహళికపర్బుని ♦ యింటనొంటి । నీదు తొడమీంద దలనిడి ♦ నిద్రగనుట॥ ౩౫

భ్రూభేదమాత్రేణపదాన్మఘోనః । ప్రభ్రంశయాంయో నహుషంచకార
తస్యావిలాంభఃపరిశుద్ధిహేతో । ర్భౌమోమునేఃస్థానపరిగ్రహోఽయం॥ ౩౬

త్రేతాగ్నిధూమాగ్రమనింద్యకీర్తే । స్తస్యేదమాక్రాంతవిమానమార్గం
ఘ్రాత్వాహవిర్గంధిరజోవిముక్తః । సమశ్నుతే మేలఘిమానమాత్మా॥ ౩౭

ఏతన్మునేర్మానినిశాతకర్ణేః । పంచాప్సరో నామవిహారవారి
ఆభాతిపర్యంతవనంవిదూరా । న్మేఘాంతరాలక్ష్యమివేందుబింబం॥ ౩౮

పురాసదర్భాంకురమాత్రవృత్తి । శ్చరన్మృగైఃసార్ధమృషిర్మఘోనా
సమాధిభీతేనకిలోపనీతః । పంచాప్సరోయౌవనకూటబంధం॥ ౩౯

తస్యాయమంతర్హితసౌధభాజః । ప్రసక్తసంగీతమృదంగఘోషః
వియద్గతఃపుష్పకచంద్రశాలాః । క్షణంప్రతిశ్రున్ముఖరాఃకరోతి॥ ౪౦

హవిర్భుజామేధవతాంచతుర్ణాం । మధ్యేలలాటంతపసప్తసప్తిః
అసౌతపస్యత్యపరస్తపస్వీ । నామ్నాసుతీక్ష్ణశ్చరితేనదాంతః॥ ౪౧

అముంసహాసప్రహితేక్షణాని । వ్యాజార్ధసందర్శితమేఖలాని
నాలంవికర్తుంజనితేంద్రశంకం । సురాంగనావిభ్రమచేష్టితాని॥ ౪౨

ఏషోఽక్షమాలావలయంమృగాణాం । కండూయితారంకుశసూచిలావం
సభాజనేమేభుజమూర్ధ్వబాహుః । సవ్యేతరంప్రాధ్వమితఃప్రయుంక్తే॥ ౪౩

వాచంయమత్వాత్ప్రణతింమమైష । కంపేనకించిత్ప్రతిగృహ్యమూర్ధ్నః
దృష్టింవిమానవ్యవధానముక్తాం । పునఃసహస్రార్చిషిసన్నిధత్తే॥ ౪౪

అదఃశరణ్యంశరభంగనామ్న । స్తపోవనం పావనమాహితాగ్నేః
చిరాయసంతర్ప్యసమిద్భిరగ్నిం । యోమంత్రపూతాంతనుమప్యహౌషీత్॥ ౪౫

ఛాయావినీతాధ్వ పరిశ్రమేషు । భూయిష్ఠసంభావ్య ఫలేష్వమీషు
తస్యాతిథీనామధునాసపర్యా । స్థితాను పుత్రేష్వివపాదపేషు॥ ౪౬

ధారాస్వనోద్గారిద రీముఖోఽసౌ । శృంగాగ్ర లగ్నాంబుదవప్రపంకః
బధ్నాతి మే బంధురగాత్రిచక్షు । ర్దృప్తః కకుద్మాని వచిత్రకూటః॥ ౪౭

ఏషాప్రసన్నస్తిమితప్రవాహా । సరిద్విదూరాంతరభావతన్వీ
మందాకినీభాతినగోపకంఠే । ముక్తావలీకంఠగతేవభూమేః॥ ౪౮

ఎవఁడు బొమముడిమాత్రాన ♦ నింద్రపదవి । నుండి జార్చెనొ నహుషుని ♦ దుండగీని
నెవఁడు కలుషాంబుశుద్ధికి ♦ హేతువగునొ । యట్టిమౌనికి నిబ్భువి ♦ యాశ్రమంబు॥ ౩౬

అయ్యగస్త్యుఁడు నిర్మల ♦ యశుఁడు వెల్గు । హవ్యగంధంబుతో వచ్చి ♦ యభ్రయాన
మంటి తేరితాగ్నిధూమాగ్ర ♦ మస్మదాత్మఁ । దేల్చె సత్త్వగుణంబులో ♦ దుల్చి రజము॥ ౩౭

శాతకర్ణుఁడు జలకేళి ♦ సలుపునట్టి । కొలను పంచాప్సరంబిది ♦ గుణగణాఢ్య
చుట్టు వనముంట దూరానఁ ♦ జూచుటకును । దోయదంబుల నడిమి చం♦ద్రుగతిఁ దోఁచె॥

లేతదర్భలె తిని మున్ను ♦ లేళ్ళఁ గూడి । తిరుగు నీతని నిష్ఠకు ♦ వెఱచి వజ్రి
యంపవచ్చిన పంచాప్స ♦ రోబ్జముఖుల । యౌవనంబను వలఁ జిక్కె ♦ నటనితండు॥ ౩౯

అక్కొలనిలోని సౌధంబు ♦ నందునుండి । యాతని మృదంగవాద్య సం♦గీతరవము
చదలనంటుచుఁ బుష్పక ♦ చంద్రశాల । లందుఁ బ్రతిశబ్దములనీనె ♦ నిందువదన॥ ౪౦

ఇతఁడు మఱియొక తపసి జి♦తేంద్రియుండు । మాన్యతముఁడు సుతీక్ష్ణనా♦మంబువాఁడు
నలుదెసలనగ్నిమండఁగా ♦ నడుమ నిలిచి । తపనుఁ డులలాటమున గాల్పఁ ♦ దపమొనర్చె॥

ఇంద్రునికి శంక గొల్పెడు ♦ నితని మనముఁ । గలఁపఁజాలవు నవ్వుచూ♦పులును గాని
కడఁగి మిసమిసచూపు మే♦ఖలలు గాని । స్వర్గకాంతల యేవిలా♦సములు గాని॥ ౪౨

అక్షమాలయొ వలయమై ♦ యలరుచున్న । కుశలఁ గోయఁగ జింకల ♦ గోకుటకును
సాధనంబైన కుడిచేయి ♦ చాచె నిటకు । సత్కరింపఁగ నూర్ధ్వభు♦జంబు మాని॥ ౪౩

మౌననియమంబు నీ బుషి ♦ పూనియుంట । మత్ప్రణతి గైకొనెఁ గడల్చి ♦ మస్తకంబు
నభ్రయానంబు చేఁగన్న ♦ యడ్డువాయఁ । గోరి దృష్టి నివ్వరల చే♦వెలుఁగనైపు॥ ౪౪

పూతమిది శరభంగు త♦పోవనమ్ము । ఆర్తరక్షణుఁ డిమ్మౌని ♦ యాహితాగ్ని
యింధనమ్ముల జిరమగ్నిఁ ♦ దృప్తిపఱచి । నెమ్మి వేల్చెను మంత్రపూ♦తమ్ముతనువు॥ ౪౫

ఇప్పుడిటఁ శ్రమఁడమనీడ ♦ నెడలఁజేసి । తృప్తిగాఁ బక్వఫలములఁ ♦ దినఁగనొసఁగు
నతిథిసత్కారమాతని ♦ యమలపుత్రు । లనఁగనొప్పెడు తరువుల ♦ యందు నిలిచె॥ ౪౬

దరియొ మోమట ధారల ♦ ధ్వనియొ తేన్ను । శృంగములె కొమ్మలగ్రానఁ ♦ జేరుమొగిలె
చెలఁగు కోరాటయడు సిట్లు ♦ చిత్రకూట । మగపడె వృషేంద్రమన బంధు♦రాంగి చూడు॥

దూరమునను౦ట సన్నగాఁ ♦ దోఁచుచుండి । నిలిచి నిర్మలమౌ గశైల ♦ నికటమందుఁ
బాఱు మందాకినిం జూడు ♦ పడఁతి మిన్న । ధరయెఱుఁగనిడ్డ ముత్యాల ♦ సరముఁ బోలె॥ ౪౮

అయంసుజాతోను గిరంతమాలః । ప్రవాళమాదాయసుగంధియస్య
యవాంకురాపాండుకపోలశోభీ । మయావతంసః పరికల్పితస్తే॥ ౪౯

అనిగ్రహత్రాస వినీతసత్త్వ । మపుష్పలింగాత్ఫలబంధి వృక్షం
వనంతపః సాధనమేతదత్రే । రావిష్కృతోదగ్రతరప్రభావం॥ ౫౦

అత్రాభిషేకాయ తపోధనానాం । సప్తర్షిహస్తోద్ధృతహేమపద్మాం
ప్రవర్తయామాసకిలానసూయా । త్రిస్రోతసంత్ర్యంబకమౌళిమాలాం॥ ౫౧

వీరాసనైర్ధ్యానజుషామృషీణా । మమీసమధ్యాసితవేదిమధ్యాః
నివాతనిష్కంపతయా విభాంతి । యోగాధిరూఢా ఇవశాఖినోపి॥ ౫౨

త్వయాపురస్తాదుపయాచితోయః । సోయంవటః శ్యామఇతిప్రతీతః
రాశిర్మణీనా మివగారుడానాం । సపద్మరాగః ఫలితోవిభాతి॥ ౫౩

క్వచిత్ప్రభాలేపిభిరింద్రనీలై । ర్ముక్తామయీ యష్టిరివానువిద్ధా
అన్యత్రమాలాసిత పంకజానా । మిందీవరైరుత్ఖచితాంతరేవ॥ ౫౪

క్వచిత్ఖగానాం ప్రియమానసానాం । కాదంబ సంసర్గవతీవ పంక్తిః
అన్యత్రకాలాగరుదత్తపత్రా । భక్తిర్భువశ్చందనకల్పితేవ॥ ౫౫

క్వచిత్ప్రభాచాంద్రమసీతమోభి । శ్ఛాయావిలీనైః శబలీకృతేవ
అన్యత్రశుభ్రాశరదభ్రలేఖా । రంధ్రేష్వివాలక్ష్యనభః ప్రదేశా॥ ౫౬

క్వచిచ్చకృష్ణోరగభూషణేవ । భస్మాంగరాగా తనురీశ్వరస్య
పశ్యానవద్యాంగి విభాతిగంగా । భిన్నప్రవాహా యమునాతరంగైః॥ ౫౭

సముద్రపత్న్యోర్జలసంనిపాతే । పూతాత్మనామత్ర కిలాభిషేకాత్
తత్త్వావబోధేన వినాపిభూయ । స్తనుత్యజాం నాస్తి శరీరబంధః॥ ౫౮

పురం నిషాదాధిపతేరిదంత । ద్యస్మిన్మయా మౌళిమణింవిహాయ
జటానుబద్ధాస్వరుదత్సుమంత్రః । కైకేయి కామాః ఫలితాస్తవేతి॥ ౫౯

పయోధరైః పుణ్యజనాంగనానాం । నిర్విష్టహేమాంబుజరేణుయస్యాః
బ్రాహ్మంసరః కారణమాప్తవాచో । బుద్ధేరివావ్యక్తముదాహరంతి॥ ౬౦

జలానియాతీర నిఖాతయూపా । వహత్యయోధ్యా మనురాజధానీం
తురంగమేధావభృథావతీర్ణై । రిక్ష్వాకుభిః పుణ్యతరీకృతాని॥ ౬౧

పర్వతముచెంత నెంతయుఁ ♦ బరిమళించు । నిత్యమాలంపుఁదలిరుచే ♦ నింతనీకు
భూషగల్పించితిని వెల్ల ♦ బుగ్గమీఁద । నెసఁగెనుయ్యాలకుఁగంబట్టు ♦ లింపునింప॥ ౪౯

అత్రితపమునకిదిసాగ ♦ నాశ్రమంబు । భయములేకయెమచ్చిక ♦ పడిమృగాళి
పూలులేకయెపంక్తిఁబడి ♦ భూజపాళి । యతనిమహిమాతిశయమిందు ♦ వ్యక్తపఱుచు॥ ౫౦

శాలియతాదలముత్యాల ♦ మాలయగుచు । హేమపద్మమ్ములను సప్త ♦ ఋషులుగోయ
నిచ్చునీగంగనసూయ ♦ యిచటమునుల । కెలమిస్నానార్థమై ప్రవ♦హింపఁజేసె॥ ౫౧

గాలిలేమినొకింతయుఁ ♦ గదలకుండ । వేసవిమన్నరుజైన్నను ♦ వృక్షగణము
లచలవీరాసనమున యో♦గాభ్యాసము । లైనమునిశతులను బోలె ♦ నతివచూడు॥ ౫౨

మున్ను నీచేతసేసిన ♦ గన్నవటము । శ్యామనామముసత్ఫల ♦ సహితమగుచుఁ
బద్మరాగాలఁగూడిన ♦ పచ్చరాళ్ల । రాశియోయన రాజిల్లె ♦ రమణికంటె॥ ౫౩

నిర్మలప్రభలీనెడు ♦ నీలమణుల । సౌనరుముత్యాలసరమట్టు ♦ లొక్కచోట
నుత్పలమ్ములతోఁగూడి ♦ యుల్లసిల్లు । చందువెలిదమ్మి దండయ♦ట్లొక్కచోట॥ ౫౪

కృష్ణహంసలతోడ సం♦కీర్ణమైన । యుత్తమమరాళపంక్తియు ♦ ట్లొక్కచోటఁ
బత్రముల్ నల్లయగరుచే ♦ వ్రాయఁబడిన । నొప్పుచందనభూమియ♦ట్లొక్కచోట॥ ౫౫

నీడలందలిచీఁకటుల్ ♦ నెఱయుమెఱయు । చందువందాశ్రితపంబట్టు ♦ లొక్కచోట
నడిమిసంగులనింగి క♦న్పడఁగనమరు । మన్నశరదంబుదాళి య♦ట్లొక్కచోట॥ ౫౬

వెల్లబూడిదపూఁతపై ♦ నల్లకాఁకమ । లున్నశంకరుతనువట్టు ♦ లొక్కచోట
నీలయమునానదీతరం♦గాళిఁగలసి । పాలుగంగానదినిజూడు ♦ పావనాంగి॥ ౫౭

గంగయమునయుఁగలియు నీ ♦ సంగమమునఁ । గ్రుంకులిడునట్టి పుణ్యాత్ము ♦ కోటులకును
దనువువిడఁబడిన దేహబం♦ధములుమగలఁ । గలుగనేరవు తత్త్వంబు ♦ తెలియకున్న॥ ౫౮

ఇదినిషాదాధిపతిపురం ♦ బింతినేను । దీనిమకుటంబుజడల బం♦ధింపఁజూచి
కైకనీకోర్కిసఫలతఁ ♦ గాంచెనంచు । సచివుఁడునుమంత్రుఁడేడ్చిన ♦ స్థలమునమ్ము॥

నగరయోధ్యాపురీదీనికి ♦ జన్మభూమి । యతఁడుకాంతలకుచములు ♦ పాటకాజ్జ
గజమనుభవించుభ్రాత్మ్యాస ♦ గంబటించు । నాస్తపరులంద్రుబుద్ధి క♦వ్యాక్తమట్లు॥ ౬౦

తేటులనాటినయూప సం♦తతులనొప్పి । వాజిమేధావభృథము ని♦క్ష్వాకుకులులు
సలుపఁగాంచానంబైన ♦ జలముతోడఁ । దనరిప్రవహించె నిదిరాజ ♦ ధానినంటి॥ ౬౧

యాం సైకతోత్సంగసుఖోచితానాం । ప్రాజ్యైః పయోభిః పరివర్ధితానాం
సామాన్యధాత్రీమివ మానసం మే । సంభావయత్యుత్తరకోసలానాం॥ ౬౨

సేయం మదీయా జననీవ తేన । మాన్యేన రాజ్ఞా సరయూర్వియుక్తా
దూరేవసంతం శిశిరానిలైర్మాం । తరంగహస్తైరుపగూహతీవ॥ ౬౩

విరక్తసంధ్యాకపిశం పురస్తా । ద్యతో రజః పార్థివముజ్జిహీతే
శంకే హనూమత్కథితప్రవృత్తిః । ప్రత్యుద్గతో మాం భరతః ససైన్యః॥ ౬౪

అద్ధా శ్రియం పాలితసంగరాయ । ప్రత్యర్పయిష్యత్యనఘాం స సాధుః
హత్వా నివృత్తాయ మృధే ఖరాదీన్ । సంరక్షితాం త్వామివ లక్ష్మణో మే॥ ౬౫

అసౌ పురస్కృత్య గురుం పదాతిః । పశ్చాదవస్థాపితవాహినీకః
వృద్ధైరమాత్యైః సహ చీరవాసా । మామర్ఘ్యపాణిర్భరతోఽభ్యుపైతి॥ ౬౬

పిత్రా విసృష్టాం మదపేక్షయా యః । శ్రియం యువాప్యంకగతామభోక్తా
ఇయంతి వర్షాణి తయా సహోగ్ర । మభ్యస్యతీవ వ్రతమాసిధారం॥ ౬౭

ఏతావదుక్తవతి దాశరథౌ తదీయా । మిచ్ఛాం విమానమధిదేవతయా విదిత్వా
జ్యోతిష్పథాదవతతార సవిస్మయాభి । రుద్వీక్షితం ప్రకృతిభిర్భరతానుగాభిః॥ ౬౮

తస్మాత్పురస్సరవిభీషణదర్శితేన । సేవావిచక్షణహరీశ్వరదత్తహస్తః
యానాదవాతరదదూరమహీతలేన । మార్గేణ భంగిరచితస్ఫటికేన రామః॥ ౬౯

ఇక్ష్వాకువంశగురవే ప్రయతః ప్రణమ్య । స భ్రాతరం భరతమర్ఘ్యపరిగ్రహాంతే
పర్యశ్రురస్వజత మూర్ధని చోపజఘ్రౌ । తద్భక్త్యపోఢపితృరాజ్యమహాభిషేకే॥ ౭౦

శ్మశ్రుప్రవృద్ధిజనితాకృతివిక్రియాంశ్చ । ప్లక్షాన్ప్రరోహజటిలానివ మంత్రివృద్ధాన్
అన్వగ్రహీత్ప్రణమతః శుభదృష్టిపాతై । ర్వార్తానుయోగమధురాక్షరయా చ వాచా॥

దుర్జాతబంధురయమృక్షహరీశ్వరో మే । పౌలస్త్య ఏష సమరేషు పురః ప్రహర్తా
ఇత్యాదృతేన కథితౌ రఘునందనేన । వ్యుత్క్రమ్య లక్ష్మణముభౌ భరతో వవందే॥ ౭౨

సౌమిత్రిణా తదను సంససృజే స చైన । ముత్థాప్య నమ్రశిరసం భృశమాలిలింగ
రూఢేంద్రజిత్ప్రహరణవ్రణకర్కశేన । క్లిశ్యన్నివాస్య భుజమధ్యమురఃస్థలేన॥ ౭౩

రామాజ్ఞయా హరిచమూపతయ స్తదానీం । కృత్వా మనుష్యవపురారురుహుర్గజేంద్రాన్
తేషు క్షరత్సు బహుధా మదవారిధారాః । శైలాధిరోహణసుఖాన్యుపలేభిరే తే॥ ౭౪

సైకతోత్సంగమునసౌఖ్య ♦ చయముగాంచి । యతిశయంబుగఁబెరిగి ప♦యస్సమృద్ధి
వఱలునుత్కలకోసల ♦ ప్రభులకెల్ల । నెంతయుసమానధాత్రిగా ♦ నెంతుదీని॥ ౧౨

మాన్యనృపుఁబాసినట్టి మ♦న్మాతవోలె । నురుకృపనునన్నుదూరమం♦దుండఁగానె
సరయువిదిచల్లగాలితో ♦ నరతరంగ । హస్తములఁగౌఁగిలించిన ♦ యట్లుతోఁచె॥ ౧౩

ఎదుటలేచెడుభూరజం ♦ బెట్టిగాను । సంజకెంజాయవలెనుంట ♦ నాంజనేయుఁ
డెఱుఁగఁదెల్పిన వినినన్ను ♦ నెదురుకొనఁగ । వచ్చువనియెంతుభరతుండు ♦ బలముఁగూడి॥

దురమునఖరాదులనుజంపి ♦ మరలునాకు । నెలమినినుఁగాచిలక్ష్మణుం ♦ డిచ్చినట్లు
ప్రీతినదిర్చిననాకు ని♦గ్మలపుసిరిని । సాధువౌభరతుండిడు ♦ సత్యముగను॥ ౧౫

వెంటవృద్ధులసచివుల ♦ వెనుకసేన । ముందుగురునిడియర్ఘ్యంబుఁ ♦ బూనిచేత
వల్కలంబులుదాలిచి ♦ భరతుఁడడిగో । యెదురుకొనఁబాదచారియై ♦ యేగుదెంచె॥ ౧౬

ననుఁదలంచియెతోడనున్న ♦ జనకుఁడిడిన । ననుభవింపఁడు పడుచువాఁ♦డయ్యొసిరిని
నతికఠినమైనయసిధార ♦ యనెడువ్రతము । నిన్నియేండ్లామెతోసల్పు ♦ చున్నయట్లు॥

ఇట్లువచియించురాముని ♦ యిచ్చనెఱిఁగి । భరతువెంబడిలోకు ల♦బ్బురముతోడఁ
గనుఁగొనుచునుండ దివినుండి ♦ గగనయాన । మునువిమానాధిదేవత ♦ భువికిదింపె॥ ౧౮

ముందటవిభీషణుఁడునిల్చి ♦ భూమిఁదటిరుం । పటికరామెట్లమార్గంబు ♦ భక్తిఁజూప
సేవమెప్పించుసుగ్రీవు ♦ చేయిపట్టి । రాఘవుఁడుడిగ్గెను విమాన ♦ రాజమపుడు॥ ౧౯

సలిపెవందనమిక్ష్వాకు ♦ కులగురునకుఁ । బడసియర్ఘ్యంబుఁగౌఁగిట ♦ భరతుఁజేర్చి
కనులనీరొల్కమూర్కొనెఁ ♦ దనకుఁగాను । జనకరాజ్యాభిషేకంబుఁ ♦ గొననిశిరము॥

కరముఁబెరిగినశ్మశ్రులఁ ♦ గాంచివికృతి । వ్రేలునూడలప్లక్ష వృ♦క్షాలఁబోలు
వృద్ధసచివులుభక్తితో ♦ వినతులైనఁ । గూర్మిఁగని మంజువాక్కులఁ ♦ గుశలమరసె॥ ౨౧

ఈతఁడాప్తుండు ఋక్షక♦పీశ్వరుండు । ఇతఁడుపౌలస్త్యుఁ డనిమొన ♦ నేఁచువీరుఁ
డనుచురఘునందనుఁడు గొని♦యాడ భరతుఁ । డెరఁగెవారికిలక్ష్మణుఁ♦ డొలఁగియపుడు॥

భరతుఁడావల లక్ష్మణుఁ ♦ దఱిసిశిరము । వాల్చనతఁడెత్తి యింద్రజి♦చ్ఛస్త్రహరణములఁ
గఠినమైనట్టియురమునఁ ♦ గౌఁగిలించె । నతనివక్షమునొప్పింప ♦ నట్లుతోఁప॥ ౨౩

కపిచమూపతితతులు రా♦ఘవునియాజ్ఞ । నెక్కిగజముల మానవా♦కృతులతోడ
వానిపైనుండిమదధార ♦ పడుచునుండ । ఘనవగారోహణసుఖంబు ♦ ననుభవించె॥ ౨౪

సానుప్లవః ప్రభురపి క్షణదాచరాణాం । భేజే రథాన్దశరథప్రభవానుశిష్టః
మాయావికల్పరచితైరపి యే తదీయై । ర్న స్యందనైస్తులితకృత్రిమభక్తిశోభాః॥ ౭౫

భూయస్తతో రఘుపతిర్విలసత్పతాక । మధ్యాస్త కామగతి సావరజో విమానం
దోషాతనం బుధబృహస్పతియోగదృశ్య । స్తారాపతిస్తరలవిద్యుదివాభ్రబృందం॥ ౭౬

తత్రేశ్వరేణ జగతాం ప్రళయాదివోర్వీం । వర్షాత్యయేన రుచమభ్రఘనాదివేందోః
రామేణ మైథిలసుతాం దశకంఠకృచ్ఛ్రా । త్ప్రత్యుద్ధృతాం ధృతిమతీం భరతో వవందే॥

లంకేశ్వరప్రణతిభంగదృఢవ్రతంత
ద్వంద్యం యుగం చరణయోర్జనకాత్మజాయాః
జ్యేష్ఠానువృత్తిజటిలం చ శిరోఽస్య సాధో
రన్యోన్యపావనమభూదుభయం సమేత్య॥ ౭౮

క్రోశార్థం ప్రకృతిపురఃసరేణ గత్వా
కాకుత్స్థః స్తిమితజవేన పుష్పకేణ
శత్రుఘ్నప్రతివిహితోపకార్యమార్యః
సాకేతోపవనముదారమధ్యువాస॥ ౭౯

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీ కాళిదాసకృతౌ దండక
ప్రత్యాగమనో నామ త్రయోదశః సర్గః

రాముపనుపున రాక్షస♦రాజుగూడ । ననుచరులతోడ రథముల ♦ నధివసించె
నెంతమాయాకళలచేత ♦ నెసఁగుచున్న । దాశరథ్యాను వీనికిఁ ♦ దనరథములు॥ ౭౬

సజమించుల మించెడు ♦ జలదతతిని । బుధగురులతోడి చంద్రుండు ♦ వోలెమరలఁ
గావుగతిఁ దోష్ప ధ్వజములఁ ♦ గ్రాలు సభ్రి । యానమెక్కెను రాముఁడు ♦ సానుజుండు॥

ప్రళయావందుఁడి ధగను న♦ర హమూర్తి । శరదృతువు మేఘములనుండి ♦ చంద్రకాంతిఁ
గాచుగతి రాముఁ డద్దళ♦కంపనుండి । కాచిన సుధీగకెరఁగెను ♦ నైకకోడుకు॥ ౭౭

చ॥ పరిణతులుసేయు రాసణాని ♦ భంగమొనర్చు దృఢవ్రతంబుతో
జనులకు సంద్యమై వెలఁగు ♦ జానకి పాదయుగంబు శ్రేష్ఠ జ్యే
ష్ఠనిగతి దట్టమై తేసరు♦చుండు జడల్ ధరియించియున్న య
య్యనఘు శిరంబునుంగలసి ♦ యయ్యెఁ బరస్పరముఁ బవిత్రముల్॥ ౭౮

సీ॥ భూమిపై ముంపుల ♦ మోదంబుతోఁ బొంగి । జనులు గుంపులుగూడి ♦ చనుచునుండ
మీఁదినభంబుపై ♦ మిసిమికాంతులతోడఁ । గ్రాలుచుండెడు పుష్ప♦కంబునందు
వానంద మునమండ ♦ యానమొప్పాఁగాఁ । దానలకోసెడు ♦ దారిఁగడచి
శత్రుఘ్నగంజిపై ♦ చాల నొప్పుచునుండు । పటువాఁడపమ్మల ♦ భవ్యమైన
గీ॥ యతులసాకేత పురవరో♦ద్యానసీమ
సచ్చివిడిసెను కాకుత్స్థ♦వంశదీప
మై వెలింగెడునట్టి స♦త్యానుకీర్తి
సత్యనుతకీర్తి శ్రీరామ ♦ చంద్రమూర్తి॥ ౭౯

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు దండకప్రత్యాగమనంబను త్రయో
దశాశ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

చతుర్దశః సర్గః

—:o:—

భర్తుః ప్రణాశాదథ శోచనీయం । దశాంతరం తత్రసమం ప్రపన్నే
అపశ్యతాం దాశరథీ జనన్యౌ । ఛేదాదివోపఘ్నతరోర్వ్రతత్యౌ॥ ౧

ఉభావుభాభ్యాం ప్రణతౌ హతారీ । యథాక్రమం విక్రమశోభినౌ తౌ
విస్పష్ట మస్రాంధతయా నదృష్టౌ । జ్ఞాతౌ సుతస్పర్శ సుఖోపలంభాత్॥ ౨

ఆనందజః శోకజమశ్రుబాష్ప । స్తయోరశీతం శిశిరోబిభేద
గంగాసరయ్వో ర్జలముష్ణతప్తం । హిమాద్రి నిష్యంద ఇవావతీర్ణః॥ ౩

తేపుత్రయో ర్నైఋతశస్త్రమార్గా । నార్ద్రానివాంగేసదయంస్పృశంత్యౌ
అపీప్సితంక్షత్రకులాంగనానాం । నవీరసూశబ్దమకామయేతాం॥ ౪

క్లేశావహాభర్తురలక్షణాహం । సీతేతినామస్వముదీరయంతీ
స్వర్గప్రతిష్ఠస్యగురోర్మహిష్యా । వభక్తిభేదేనవధూర్వవందే॥ ౫

ఉత్తిష్ఠవత్సే ననుసానుజోసౌ । వృత్తేన భర్తాశుచినాతవైవ
కృచ్ఛ్రం మహత్తీర్ణ ఇతిప్రియార్హాం । తామూచతుస్తే ప్రియమప్యమిథ్యా॥ ౬

అథాభిషేకం రఘువంశకేతోః । ప్రారబ్ధమానంద జలైర్జనన్యోః,
నివర్తయామాసు రమాత్యవృద్ధా । స్తీర్థాహృతైః కాంచనకుంభతోయైః॥ ౭

సరిత్సముద్రాన్ సరసీశ్చగత్వా । రక్షఃకపీంద్రై రుపపాదితాని
తస్యాపతన్మూర్ధ్ని జలానిజిష్ణో । ర్వింధ్యస్య మేఘప్రభవా ఇవాపః॥ ౮

తపస్వివేష క్రియయాపితావ । ద్యఃప్రేక్షణీయః సుతరాంబభూవ
రాజేంద్ర నేపథ్యవిధానశోభా । తస్యోదితాసీ త్పునరుక్తదోషా॥ ౯

శ్రీ

రఘువంశము.

చతుర్దశాశ్వాసము.

---:O:---

గీతములు.

ప్రాపుగానున్న వృక్షంబుఁ ♦ బాసినట్టి । తీఁగెలను బోలె భర్తృవి♦యోగజనిత
శోకమున నున్నతల్లులఁ ♦ జూచి రోకట । రామలక్ష్మణులంత నా♦రామమందు॥ ౧

అరులఁ దెగటార్చి శౌర్యాన ♦ నలరుపుత్రు । లిర్వురును మ్రొక్కి తల్లుల ♦ కిర్వురకును
గరము నీరొల్కు కనులకుఁ ♦ గానరాక । తనుజసంస్పర్శనసుఖముచేఁ ♦ గనఁగనైరి॥ ౨

హిమగిరిఁ గఱఁగి పాఱెడు ♦ హిమఝరంబు । లుష్ణగంగానదీ సర♦యూజలములఁ
బాపుగతి వారిశోకోష్ణ ♦ బాష్పములను । హర్షశీతాశ్రువులు వాపె ♦ నద్భుతముగ॥ ౩

దనుజశస్త్రవ్రణంబు లా♦త్మజులనంటు । తల్లులకుఁ బచ్చిపుండ్లుగాఁ ♦ దాఁకుటయును
క్షత్రసతులెల్లఁ గాంక్షించు ♦ శబ్దమైన । వీరసూపదమునఁ గోర్కె ♦ వారికెడలె॥ ౪

పతికిఁ గష్టంబు గూర్చెడు ♦ పాపచరిత । సీత నేనని పేరును ♦ జెప్పికొనుచు
దివిఁ జనినమామ పట్టపు ♦ దేవులకును । సమశీలభక్తిఁ గోడలు ♦ సలిపె నతి॥ ౫

లెమ్ము కోడల నీసువృ♦త్తమ్మె కాదె । తమ్మతోఁ గూడఁ బతిని దుః♦ఖమ్మునుండి
దాఁటఁ జేసినదనుచుఁ ద♦థ్యంపుఁ బ్రియము । వారు ప్రేమాశ్రుధారలతోఁ ♦ బలికిరంత॥ ౬

ఆదితల్లుల హర్షబా♦ష్పాళిగాఁగ । స్వర్ణఘటములతీర్థంపు ♦ సలిలములను
వృద్ధసచివులు రఘువంశ ♦ వీరమణికి । సల్పిరభిషేకమెంతయుఁ ♦ సంతసమున॥ ౭

కపిదనుజనాయకుల్ చని ♦ కడలనుండి । తెచ్చిన సముద్రసరసీన♦దీజలములు
గురిసె జయశీలు రాముని ♦ శిరముమీఁద । శరదములనీరు వింధ్యపైఁ ♦ గురియునట్లు॥ ౮

తాపసుల వేషమును దాను ♦ దాల్చినపుడె । యెంతయో చూడనందమై ♦ యెసఁగినట్టి
రామచంద్రున కెన్నఁగా ♦ రాజచంద్రు । వేషమంతయుఁ బునరుక్తి ♦ దోషమయ్యె॥ ౯

సమౌల రక్షోహరిభిః ససైన్య । స్తూర్యస్వనానందిత పౌరవర్గః
వివేశ సౌధోద్గత లాజవర్షా । ముత్తోరణా మన్వయరాజధానీం॥ ౧౦

సౌమిత్రిణా సావరజేనమంద । మాధూతవాలవ్యజనో రథస్థః
ధృతాతపత్రో భరతేనసాక్షా । దుపాయసంఘాత ఇవప్రవృద్ధః॥ ౧౧

ప్రాసాదకాలాగరుధూమరాజి । స్తస్యాః పురో వాయువశేనభిన్నా
వనాన్నివృత్తేన రఘూద్వహేన । ముక్తాస్వయంవేణి రివాబభాసే॥ ౧౨

శ్వశ్రూజనానుష్ఠితచారువేషాం । కర్ణీరథస్థాం రఘువీరపత్నీం
ప్రాసాదవాతాయనదృశ్యబంధైః । సాకేతనార్యోంజలిభిః ప్రణేముః॥ ౧౩

స్ఫురత్ప్రభామండనమానసూయం । సా బిభ్రతీ శాశ్వతమంగరాగం
రరాజశుద్ధేతి పునఃస్వపుర్యై । సందర్శితా వహ్నిగతేవ భర్త్రా॥ ౧౪

వేశ్మాని రామః పరిబర్హవంతి । విశ్రాణ్య సౌహార్దనిధిః సుహృద్భ్యః
బాష్పాయమాణో బలిమన్నికేత । మాలేఖ్యశేషస్య పితుర్వివేశ॥ ౧౫

కృతాంజలిస్తత్ర యదంబసత్యా । న్నాభ్రశ్యత స్వర్గఫలాద్గురుర్నః
తచ్చింత్యమానం సుకృతం తవేతి । జహారలజ్జాం భరతస్యమాతుః॥ ౧౬

తథైవసుగ్రీవవిభీషణాదీ । నుపాచరత్కృత్రిమసంవిధాభిః
సంకల్పమాత్రోదితసిద్ధయస్తే । క్రాంతాయథాచేతసివిస్మయేన॥ ౧౭

సభాజనాయోపగతాన్సదివ్యా । న్మునీన్పురస్కృత్యహతస్యశత్రోః
శుశ్రావతేభ్యః ప్రభవాదివృత్తం । స్వవిక్రమే గౌరవమాదధానం॥ ౧౮

ప్రతిప్రయాతేషు తపోధనేషు । సుఖాదవిజ్ఞాతగతార్ధమాసాన్
సీతాస్వహస్తోపహృతాగ్ర్యపూజాన్ । రక్షఃకపీంద్రాన్విససర్జ రామః॥ ౧౮

తచ్చాత్మచింతాసులభంవిమానం । హృతంసురారేఃసహజీవితేన
కైలాసనాథోద్వహనాయభూయః । పుష్పందివఃపుష్పకమన్వమంస్త॥ ౨౦

పితుర్నియోగాద్వనవాసమేవం । నిస్తీర్యరామః ప్రతిపన్నరాజ్యః
ధర్మార్థకామేషుసమాంప్రపేదే । యథాతథైవావరజేషు వృత్తిం॥ ౨౧

సర్వాసుమాతృష్వపివత్సలత్వా । త్సనిర్విశేషప్రతిపత్తిరాసీత్
షడాననాపీతపయోధరాసు । నేతాచమూనామివకృత్తికాసు॥ ౨౨

2661[2]
2-3-73

సచివరాక్షసకపిసైన్య ♦ చయముతోడఁ । బ్రజలుతూర్యధ్వనుల నల♦రారఁజొచ్చె
రాఘవుఁడుతోరణోపేత ♦ రాజధాని । సౌధములనుండి లాజవ♦ర్షములుగురియ॥ ౧౦

సానుజుఁడులక్ష్మణుఁడువైన ♦చామరములు । గొడుగుభరతుండుపట్టఁగాఁ ♦ గూడిపోదలు
చతురుపాయసమంచిత ♦ సంఘమట్లు । పరిజ్వరిల్లెరథస్థుఁడౌ ♦ రాఘవుండు॥ ౧౧

భూరిసౌధమ్ములందుండి ♦ పౌడమివెడలు । నగరధూమము చెదరి మం♦దానిలమున
వనమునందుండిమరలితా ♦ స్వయము రాముఁ । డెడలిచినవీట్టివేనలి ♦ ముడిగఁదోఁచె॥ ౧౨

ప్రీతిశ్వశ్రులుగూర్చిన ♦ వేషమూని । యాలరుకర్ణిరథంబున ♦ నధివసించి
యమగుసీతకుసౌధవా ♦ తాయనముల । మోదుపులగపడమ్రొక్కిరి ♦ పురముసతులు॥ ౧౩

తనకునసూయ నిత్యమై ♦ తనర నిడిన । యంగరాగప్రభావలి ♦ నవనిజాత
మెఱసెఁదాశుద్ధయనుచున్ను ♦ మఱల్లఁబ్రజకుఁ । దెలుపఁబతికోరనప్పి నలో ♦ నిలిచినట్లు॥

అంత సౌజన్యనిధిరాముఁ ♦ డాత్మసఖుల । సర్వపరికరయుక్తవే♦శ్మములనునిచ్చి
తండ్రిపటమున్న పూజకా ♦ ద్రవ్యమున్న । నిలయమునుజొచ్చెఁగన్నుల ♦ నీరుగార॥ ౧౪

అంజలినిగూర్చి కైకేయి ♦ యమ్మఁజూచి । స్వర్గఫలమిదుసత్యంబు ♦ వల్లనమ్మఁదు
తండ్రిజారమి నీసుకృ♦తమునఁగాదె । యనుచురాముఁడుపోఁగొట్టె ♦ నామెలజ్జ॥ ౧౫

సిద్ధిసంకల్పమాత్రనఁ ♦ జెందఁగలుగు । నట్టిసుగ్రీవ దానవేం♦ద్రాదులెల్ల
విస్మయాక్రాంతమతులగు ♦ విధమునందు । సలిపెనుపచారములు వను♦సమితిఁగూర్చి॥

తన్నుఁగొనియాడనరుదెంచి ♦ యున్నదివ్య । మునివరులనుండితనశౌర్య ♦ మునకుమహిమఁ
గొలుపుదానినిదాఁబోరి ♦ గొన్నవైరి । జననమాదిచరిత్రను ♦ వినియెనతఁడు॥ ౧౭

అత్తపోధను లరుగ సౌ♦ఖ్యములనున్ని । యర్ధమాసమునెఱుఁగని ♦ యట్లుగడపి
భూమిజయొయిడ్డరాయుత్తమ ♦ పూజలందె । వెలయుకపిరాక్షసేంద్రుల ♦ వీడుకొలిపె॥

తలఁపఁగనెవచ్చునట్టి త♦ద్దైత్యవిభుని । ప్రాణములతోడఁగొన్నట్టి ♦ పసిసవమట్లు
దివివెలింగెడునట్టి య♦ద్దివ్యయాన । మంపె మరలఁ గుబేరు వా♦హనముగాఁగ॥ ౨౦

సలిపివనవాసమిట్టులు ♦ జనకువాజ్ఞ । రాజ్యభారమునవహించి ♦ రామనృపతి
యమలధర్మార్థకామమ్ము ♦ లందువలెనె । తమ్ములందునుసమముగాఁ ♦ దానుమెలఁగె॥

ఆఱుమోములఁజనుబాలు ♦ నానుగుహుఁడు । కృత్తికలసమముగ సత్క♦రించుకరణిఁ
దల్లులెందఱఁబేర్మిమించు ♦ తనయుఁడగుట । సమముగావారిరాముఁడు ♦ సత్కరించె॥ ౨౨

తేనార్థవాన్లోభపరాఙ్ముఖేన । తేనఘ్నతా విఘ్నభయం క్రియావాన్
తేనాసలోకః పితృమాన్వినేత్రా । తేనైవ శోకాపనుదేన పుత్రీ॥ ౨౩

సపౌరకార్యాణి సమీక్ష్య కాలే । రేమే విదేహాధిపతేర్దుహిత్రా
ఉపస్థితశ్చారువపుస్తదీయం । కృత్వోపభోగోత్సుకయేవ లక్ష్మ్యా॥ ౨౪

తయోర్యథాప్రార్థితమిన్ద్రియార్థా । నాసేదుషోః సద్మసు చిత్రవత్సు
ప్రాప్తాని దుఃఖాన్యపి దణ్డకేషు । సంచిన్త్యమానాని సుఖాన్యభూవన్॥ ౨౫

అథాధికస్నిగ్ధవిలోచనేన । ముఖేన సీతా శరపాణ్డురేణ
ఆనన్దయిత్రీ పరిణేతురాసీ । దనక్షరవ్యఞ్జితదోహదేన॥ ౨౬

తామఙ్కమారోప్య కృశాఙ్గయష్టిం । వర్ణాన్తరాక్రాన్తపయోధరాగ్రాం
విలజ్జమానాం రహసి ప్రతీతః । పప్రచ్ఛ రామాం రమణోఽభిలాషం॥ ౨౭

సాదష్టనీవారబలీనిహింస్రైః । సంబద్ధవైఖానసకన్యకాని
ఇయేష భూయః కుశవన్తి గన్తుం । భాగీరథీతీరతపోవనాని॥ ౨౮

తస్యై ప్రతిశ్రుత్య రఘుప్రవీర । స్తదీప్సితం పార్శ్వచరానుయాతః
ఆలోకయిష్యన్ ముదితామయోధ్యాం । ప్రాసాదమభ్రంలిహమారురోహ॥ ౨౯

ఋద్ధాపణం రాజపథం సపశ్యన్ । విగాహ్యమానాం సరయూం చ నౌభిః
విలాసిభిశ్చాధ్యుషితాని పౌరైః । పురోపకణ్ఠోపవనాని రేమే॥ ౩౦

సకింవదన్తీం వదతాం పురోగః । స్వవృత్తముద్దిశ్య విశుద్ధవృత్తః
సర్పాధిరాజోరుభుజోఽపసర్పం । పప్రచ్ఛ భద్రం విజితారిభద్రః॥ ౩౧

నిర్బన్ధపృష్టః స జగాద సర్వం । స్తువన్తి పౌరాశ్చరితం త్వదీయం
అన్యత్ర రక్షోభవనోషితాయాః । పరిగ్రహాన్మానవదేవ దేవ్యాః॥ ౩౨

కలత్రనిన్దాగురుణా కిలైవ । మభ్యాహతం కీర్తివిపర్యయేణ
అయోఘనేనాయ ఇవాభితప్తం । వైదేహిబన్ధోర్హృదయం విదద్రే॥ ౩౩

కిమాత్మనిర్వాదకథాముపేక్షే । జాయామదోషాముత సంత్యజాని
ఇత్యేకపక్షాశ్రయవిక్లబత్వా । దాసీత్సదోలాచలచిత్తవృత్తిః॥ ౩౪

నిశ్చిత్య చానన్యనివృత్తి వాచ్యం । త్యాగేన పత్న్యాః పరిమార్ష్టుమైచ్ఛత్
అపిస్వదేహాత్కిముతేన్ద్రియార్థా । ద్యశోధనానాం హి యశో గరీయః॥ ౩౫

దాతయతఁడౌటఁబ్రజలెల్ల ♦ ధనికులైరి । విఘ్నహరుఁడౌట సత్కార్య ♦ విహితులైరి
మనుమవాఁడౌటచేఁబిత్రు ♦ మంతులైరి । చింతఁబాపుటచేఁ బుత్ర ♦ వంతులైరి॥ ౨౩

జనులపనులనుదతీఁగని ♦ జక్కఁదీర్చి । యతఁడుతనతోడఁగ్రీడింప ♦ నందమైన
తనువుదాల్చినలక్ష్మియో ♦ యనఁగనొప్పు । జానకినిగూడివిహరించు ♦ సంతసమున॥ ౨౪

ఇంద్రియార్థములందు య♦థేచ్ఛముగను । జిత్రపటములగృహములఁ ♦ జెలఁగునపుడు
దండకారణ్యదుఃఖమ్ముఁ ♦ దలఁచుకొన్నఁ । దోఁచెసుఖముగనాదంప ♦ తులకుమదిని॥ ౨౫

జనకసుతనిగ్గులీనెడు ♦ కనులతోడ । రెల్లువలెఁజూడనెంతయుఁ ♦ దెల్లనగుచుఁ
జెప్పకయెచెప్పుగర్భంపుఁ ♦ జిహ్నమైన । మోముతోభర్తకానంద ♦ మూర్తియయ్యె॥

సిగ్గుగొన్నట్టిమిక్కిలి ♦ చిక్కినట్టి । చనుమొనలువల్లఁబడినట్టి ♦ యనుఁగుఁజెలువ
నెలమిఁదొడఁజేర్చి యేమికా♦వలెనటంచు । నడిగెరమణుండు రాముఁడే♦కాంతమందు॥ ౨౭

ఇడినబలిఁగ్రూరమృగములు ♦ గుడువనట్టి । చెలిమి మునికన్యకలతోడఁ ♦ గలుగునట్టి
గంగయొడ్డునదర్భలఁ ♦ గ్రాలునట్టి । మునివనములకేగమదిఁగోరె ♦ జనకుపట్టి॥ ౨౮

ఆమెకోరికదీర్పంగ ♦ ననుమతించి । యనుచరులతోడ నాకస ♦ మంటుమేడ
నెక్కెరఘుకులమణితన ♦ యేలుబడిని । బ్రమదమందునయోధ్య వై♦భవముఁజూడ॥ ౨౯

విపణిసంవృద్ధిగలరాజ ♦ వీధిఁజూచి । పఱచునోడల సరయువుఁ ♦ బాఱఁజూచి
స్త్రీయులుప్రియురాండ్రుపౌరులు♦వేడ్కఁదిరుగు। పురవరోద్యానములఁజూచి♦పొంగెనృపతి॥

చారుశేషోరుభుజుఁడు జి♦తారినరుఁడు । వాఙ్మ్ములకునగ్రగామియై ♦ వఱలువాఁడు
భద్రచరితుండురాముఁడు ♦ భద్రునడిగెఁ । దననడతఁగూర్చిజనులేమి ♦యనుదురనుచు॥

ఒత్తియడిగిననెనిట్టు ♦ లుర్వీపాల । రాక్షసునియింటనుండిన ♦ రాణినీవు
స్వీకరించినయదితప్ప ♦ వీటిజనులు । నీచరితలెల్లవినుతింత్రు ♦ నిక్కముగను॥ ౩౨

అతివకొదవిననిందాప ♦ యశమువినుట । వలన సీతేశుహృదయంబు ♦ వ్రయ్యలయ్యె
గట్టిగాఁబడ్డసమ్మెట ♦ పెట్టుచేతఁ । దప్తలోహంబువ్రయ్యువి ♦ ధమ్ముదోఁప॥ ౩౩

నాదునిందనుపేక్షింప ♦ న్యాయమగునొ । శుచినిగాంతనువిడుచుట ♦ యుచితమగునొ
యంచురామునిమనము చ♦లించుచుండె । నుయ్యెలంబోలెస్థిరగతి ♦ నొందకుండ॥ ౩౪

ఇంతివదలకయపవాద ♦ మెడలదంచు । నవ్విధిని ఱేఁడునిందఁ బా♦యంగఁగోరె
ఖ్యాతిధనులకుదేహంబు ♦ కంటెఁగీర్తి । గొప్పదనినింద్రియార్థముల్ ♦ చెప్పవలెనె॥ ౩౫

సపన్నిపాత్యావరజాన్ హతౌజా । స్తద్విక్రియాదర్శనలుప్తహర్షాన్
కౌలీనమాత్మాశ్రయమాచచక్షే । తేభ్యఃపునశ్చేదమువాచవాక్యం॥ ౩౬

రాజర్షివంశస్యరవిప్రసూతే । రుపస్థితఃపశ్యతకీదృశోఽయం
మత్తఃసదాచారశుచేఃకలంకః । పయోదవాతాదివదర్పణస్య॥ ౩౭

పౌరేషుసోఽహంబహులీభవంత । మపాంతరంగేష్వివతైలబిందుం
సోఢుంనతత్పూర్వమవర్ణమీశే । ఆలానికంస్థాణుమివద్విపేంద్రః॥ ౩౮

తస్యాపనోదాయఫలప్రవృత్తా । వుపస్థితాయామపినిర్వ్యపేక్షః
త్యక్ష్యామివైదేహసుతాంపురస్తాత్ । సముద్రనేమింపితురాజ్ఞయేవ॥ ౩౯

అవైమిచైనామనఘేతికింతు । లోకాపవాదోబలవాన్మతోమే
ఛాయాహిభూమేఃశశినోమలత్వే । నారోపితాశుద్ధిమతఃప్రజాభిః॥ ౪౦

రక్షోవధాంతోనచమేప్రయాసో । వ్యర్థఃసవైరప్రతిమోచనాయ
అమర్షణఃశోణితకాంక్షయాకిం । పదాస్పృశంతందశతిద్విజిహ్వః॥ ౪౧

తదేషసర్గఃకరుణార్ద్రచిత్తై । ర్నమేభవద్భిఃప్రతిషేధనీయః
యద్యర్థితానిర్హృతవాచ్యశల్యాన్ । ప్రాణాన్మయాధారయితుంచిరంవః॥ ౪౨

ఇత్యుక్తవంతంజనకాత్మజాయాం । నితాంతరూక్షాభినివేశమీశం
నకశ్చనభ్రాతృషుతేషుశక్తో । నిషేద్ధుమాసీదనువర్తితుంవా॥ ౪౩

సలక్ష్మణంలక్ష్మణపూర్వజన్మా । విలోక్యలోకత్రయగీతకీర్తిః
సౌమ్యేతిచాభాష్యయథార్థభాషీ । స్థితంనిదేశేపృథగాదిదేశ॥ ౪౪

ప్రజావతీదోహదశంసినీతే । తపోవనేషుస్పృహయాలురేవ
సత్వంరథీతద్వ్యపదేశనేయాం । ప్రాపయ్యవాల్మీకిపదంత్యజైనాం॥ ౪౫

సశుశ్రువాన్మాతరిభార్గవేణ । పితుర్నియోగాత్ప్రహృతంద్విషద్వత్
ప్రత్యగ్రహీదగ్రజశాసనంత । దాజ్ఞాగురూణాంహ్యవిచారణీయా॥ ౪౬

అథానుకూలశ్రవణప్రతీతా । మత్రిభిర్యుక్తధురంతురంగైః
రథంసుమంత్రప్రతిపన్నరశ్మి । మారోప్యవైదేహసుతాంప్రతస్థే॥ ౪౭

సానీయమానారుచిరాన్ప్రదేశాన్ । ప్రియంకరోమేప్రియఇత్యనందత్
నాబుద్ధకల్పద్రుమతాంవిహాయ । జాతంతమాత్మన్యసిపత్రవృక్షం॥ ౪౮

కన్గొని రాముఁడు దనుఁ జూచి ♦ కుందునట్టి | తమ్ములను గూర్చి వారికిఁ ♦ దనకుఁ గల్గి
నట్టినిందను దెల్లమా ♦ నట్లు తెలిపి | మఱియు నిట్లనె వారితో ♦ మనుజవిభుఁడు॥ ౩౬

ప్రవిమలాచారవంతిమై ♦ రవికిఁ బుట్టి | యొసఁగు నీ రాజఋషికుల ♦ మెట్టి కందు
వందె నాచేతఁ గంటిరే ♦ యూపిగాలి | చేతను గళంకమద్దంబు ♦ చెందినట్లు॥ ౩౭

నీటితరఁగల పైఁబడి ♦ నెఱయునట్టి | తైలబిందువు వలెఁ బౌర ♦ జాలమందుఁ
బర్వె నా తప్పవాదంబు ♦ నోర్వఁజాల | నుద్గజముకట్టుకంబంబు ♦ నోర్వనట్లు॥ ౩౮

పూర్ణగర్భంబుతో డనె ♦ బొల్చుచున్న | వీడఁగా నిండువైదేహి ♦ వీడు వాఁడ
మన్న సంద్రంబుచుట్టిన ♦ భూమి యెల్ల | జనకునానతి పీడిన ♦ చందమునను॥ ౩౯

భూమినీడను బరిశుద్ధ ♦ సోమమీఁది | మైలగాఁ బజవాడుట ♦ మనము వినమె
దేవి పావనురాలని ♦ తెలిసియున్నఁ | దలఁతు గొప్పగ లోక ని ♦ దనఁ గరితి॥ ౪౦

రావణుని వధపగను దీ ♦ ర్పఁగనె యాట | వ్యర్థమైచనలేదు ప్ర ♦ యాసమెన్నఁ
బాము కోపించి తొ ♦ క్కినవానిఁ బట్టి | కఱచునే రక్తమును ద్రావు ♦ కాంక్ష చేత॥ ౪౧

పాసి యపవాదశల్యంబు ♦ ప్రాణములను | దాల్చి నేను జిరంబుండఁ ♦ దలఁతునేని
సాదు నిశ్చయమును దీని ♦ మీఁదయార్ద్రి | భానములఁ జేసియాటంక ♦ పఱుపఁ జనదు॥ ౪౨

ఇట్లు జనకాత్మజను గూర్చి ♦ యొన్నఁగాని | పరుషమును దాల్చియున్నట్టి ♦ ప్రభువునకును
భ్రాతలందెవ్వరును మాఱు ♦ పల్కఁగాని | చనియనుసరింపఁగాఁగాని ♦ చాలరైరి॥ ౪౩

అఖిలజగములు కీర్తించు ♦ యశము వాఁడు | సత్యసంధుఁడు రాముఁడు ♦ సౌమ్యయనుచు
నాజ్ఞ మన్నించు లక్ష్మణు ♦ నపుడు బిలిచి | యతని శాసించె నిట్టులే ♦ కాంతమందు॥ ౪౪

దేవి గర్భిణి యాటఁ దా ♦ పోసనమ్ము | చూడ వాంఛించె సామిష ♦ తోడ నామె
రథము నందుంచికొని పోయి ♦ రమ్ము విడిచి | యమ్మవాముని వాల్మీకి ♦ యాశ్రమమున॥ ౪౫

పరశురాముఁడు జనకుని ♦ పనుపుఁజేసి | శత్రువును వాలెఁ దల్లినిఁ ♦ జంపెననుచు
విన్న సౌమిత్రి తలఁదాల్చె ♦ నన్న యాజ్ఞ | గురులయానతి శంకింపఁ ♦ గూడదు గద॥ ౪౬

విని నువాగ్ర్తను బొంగెడు ♦ జనకసుతను | బెదురులేనట్టి గుఱ్ఱాలఁ ♦ బాదలునట్టి
వాగెలను మంతుఁడనువుగాఁ ♦ బట్టినట్టి | యరదమున నుంచి సౌమిత్రి ♦ యరిగె వెంట॥ ౪౭

చనుచు మార్గాన రమ్యదృ ♦ శ్యములఁ జూచి | కాంతుఁ డెంతయుఁ బ్రియుఁడని ♦ కాంత తలఁచెఁ
గల్పవృక్షత్వమును మాని ♦ ఇద్దపత్రి | కృత్యభానముఁ గొనియుంట ♦ నెఱుఁగదయ్యె॥ ౪౮

జుగూహతస్యాఃపథిలక్ష్మణోయత్ । సవ్యేతరేణస్ఫురతాతదక్ష్ణా
ఆఖ్యాతమస్యైగురుభావిదుఃఖ । మత్యంతలుప్తప్రియదర్శనేన॥ ౪౯

సాదుర్నిమిత్తోపగతాద్విషాదాత్ । సద్యఃపరిమ్లానముఖారవిందా
రాజ్ఞఃశివంసావరజస్యభూయా । దిత్యాశశంసేకరణైరబాహ్యైః॥ ౫౦

గురోర్నియోగాద్వనితాంవనాంతే । సాధ్వీంసుమిత్రాతనయోవివత్సుః
అవార్యతేవోత్థితవీచిహస్తై । ర్జహ్నోర్దుహిత్రాస్థితయాపురస్తాత్॥ ౫౧

రథాత్సయంత్రానిగృహీతవాహా । త్తాం భ్రాతృజాయాం పులినేపతార్య
గంగాం నిషాదాహృతనౌవిశేష । స్తతార సంధామివ సత్యసంధః॥ ౫౨

అథవ్యవస్థాపిత వాక్కథంచిత్ । సౌమిత్రిరంతర్గత బాష్పకంఠః
ఔత్పాతికోమేఘ ఇవాశ్మవర్షం । మహీపతేః శాసనముజ్జగార॥ ౫౩

తతోభిషంగానిల విప్రవిద్ధా । ప్రభ్రశ్యమానా భరణప్రసూనా
స్వమూర్తిలాభ ప్రకృతిం ధరిత్రీం । లతేవ సీతా సహసాజగామ॥ ౫౪

ఇక్ష్వాకువంశప్రభవః కథంత్వాం । త్యజేదకస్మాత్ పతిరార్యవృత్తః
ఇతిక్షితిః సంశయితేవ తస్యై । దదౌప్రవేశం జననీనతావత్॥ ౫౫

సాలుప్త సంజ్ఞాన వివేదదుఃఖం । ప్రత్యాగతాసుః సమతప్యతాంతః
తస్యాః సుమిత్రాత్మజ యత్నలబ్ధో । మోహాదభూత్ కష్టతరః ప్రబోధః॥ ౫౬

నచావదద్భర్తురవర్ణమార్యా । నిరాకరిష్ణోర్వృజినాదృతేపి
ఆత్మానమేవస్థిరదుఃఖభాజం । పునఃపునర్దుష్కృతినం నినింద॥ ౫౭

ఆశ్వాస్యరామావరజఃసతీంతా । మాఖ్యాతవాల్మీకినికేతమార్గః
నిఘ్నస్యమేభర్తృనిదేశరౌక్ష్యం । దేవిక్షమస్వేతిబభూవనమ్రః॥ ౫౮

సీతాసముత్థాప్యజగాదవాక్యం । ప్రీతాస్మితేసౌమ్యచిరాయజీవ
బిడౌజసావిష్ణురివాగ్రజేన । భ్రాత్రాయదిత్థంపరవానసిత్వం॥ ౫౯

శ్వశ్రూజనంసర్వమనుక్రమేణ । విజ్ఞాపయప్రాపితమత్ప్రణామః
ప్రజానిషేకంమయివర్తమానం । సూనోరనుధ్యాయతచేతసేతి॥ ౬౦

వాచ్యస్త్వయామద్వచనాత్సరాజా । వహ్నౌవిశుద్ధామపియత్సమక్షం
మాంలోకవాదశ్రవణాదహాసీః । శ్రుతస్యకింతత్సదృశంకులస్య॥ ౬౧

దారినిమఱంది దెల్పక ♦ దాచియున్న । విభునిప్రియదర్శనంబిఁక ♦ వీడెననెడు
ముందురాఁబోవుకీడును ♦ మొదలె తెలిపె । నదరికుడికన్నుసీతకు ♦ నమలగుణకు॥ ౪౯

దుర్నిమిత్తంబు చేఁగన్న ♦ దుఃఖమునను । వాడియున్నట్టియానసా ♦ బ్జంబుతోడ
సీతప్రార్థించెననుజన ♦ మేతముగను । నృపతిసుఖముగనుండంగ ♦ హృదయమందు॥ ౫౦

అన్నయానతి లక్ష్మణుం♦డడవిలోన । విమలసాధ్వినిజానకి ♦ విడువనున్న
నలలనెడుహస్తములనెత్తి ♦ యడ్డుపడెనొ । యనఁగఁదోఁచెనుజాహ్నవి♦ యతనిముందు॥

రథ్యములనిల్పసారథి ♦ రథమునుండి । సత్యసంధుఁడు సౌమిత్రి ♦ సైకతమున
నదినెడింపి నిషాదుని ♦ పడవనెక్కి । గంగను బ్రీతి జిద్దిర్చిన ♦ గతినిదాఁటె॥ ౫౨

బాష్పరోధంబు చేతను ♦ బల్కుఁజెడిన । కంఠమునుసద్దుకొని కడుఁ♦గష్టమునను
ఘనశిలాసృష్టి నుత్పాత ♦ ఘనమగుకరియు । నట్లువెలిఁబుచ్చెలక్ష్మణుం♦డధిపునాజ్ఞ॥ ౫౩

పరిభవానిలమునఁగొట్టఁ ♦ బడినసీత । రత్నభూషణపుష్పముల్ ♦ రాలుచుండఁ
దనశరీరంపుమాలమై ♦ తనరుచుండు । ధాత్రిపైఁదీఁగవలెఁ బడెఁ ♦ దత్క్షణంబ॥ ౫౪

పుట్టెనిక్ష్వాకుకులమునఁ ♦ బుణ్యమూర్తి । యేలవిడుచునునిన్ను ని♦ ర్హేతుకముగ
ననుచుశంకించినట్టులు ♦ జననిధరణి । చేరనీలేదులోనికి ♦ సీతనపుడు॥ ౫౫

మూర్ఛలోఁజింతయామెను ♦ ముట్టలేదు । లేచినంతనె హృదయంబు ♦ నేచఁజొచ్చె
మూర్ఛలోకంటెసౌమిత్రి ♦ తేర్చినపుడె । దుఃఖమెంతయు నధికమై ♦ తోఁచెసతికి॥

ఆర్యురాలామెనిర్దోషి♦యైన తన్నుఁ । దొలఁగిననుభర్తనెప్పుడు ♦ దూఱలేదు
దుఃఖములకైజనించిన ♦ దుష్టురాల । ననుచుఁ దనుఁదానె నిందించు ♦ కొనును సతము॥

సాధ్వినోదార్చి వాల్మీకి ♦ సదనమునకు । నరుగుమార్గముఁజూపి రా♦మానుజుండు
తల్లి పలియాజ్ఞనేఁ బర♦తంత్రుఁడగుట । కార్యముఁక్షమింపవేయని ♦ కాళ్లకెరఁగె॥

సీతయాతనినెత్తి యీ♦రీతిఁబలికెఁ । బ్రీతనైతిని జిరము జీ♦వింపుమయ్య
జిష్ణునకు విష్ణువట్లు నీ♦జ్యేష్ఠునకును । నీవు పరతంత్రగతినుంట ♦ నిక్కమయ్య॥ ౫౯

అత్తలందఱకెరఁగితి ♦ ననుచుఁదెలిపి । నాదుగర్భాన వారినం♦దనునిచేతఁ
బొదలుచుండెడుబిడ్డకు ♦ ముదముతోడఁ । బెంపుమదిఁగోరఁగా విన్న♦వింపుమయ్య॥

నాదుమాటలననుమిట్లు ♦ నాథుకడను । నీయెదుట నగ్నినిల్పనే ♦ నిర్మలనని
యట్టినన్ లోకులనుమాటఁ ♦ బట్టివిడువ । నీకులప్రజ్ఞలకుఁ దగ్గ ♦ నీతియగునె॥ ౬౦

కల్యాణబుద్ధేరథవా తవాయం । నకామచారో మయిశంకనీయః
మమైవజన్మాంతరపాతకానాం । విపాకవిస్ఫూర్జథురప్రసహ్యః॥ ౬౨

ఉపస్థితాంపూర్వమపాస్యలక్ష్మీం । వనంమయాసార్థమసిప్రపన్నః
తదాస్పదంప్రాప్యతయాతిరోషాత్ । సోఢాస్మినత్వద్భవనేవసంతీ॥ ౬౩

నిశాచరోపప్లుతభర్తృకాణాం । తపస్వినీనాంభవతఃప్రసాదాత్
భూత్వాశరణ్యాశరణార్థమన్యాం । కథంప్రపత్స్యేత్వయిదీప్యమానే॥ ౬౪

కింవాతవాత్యంతవియోగమోఘే । కుర్యాముపేక్షాం హతజీవితేస్మిన్
స్యాద్రక్షణీయంయదిమేన తేజ । స్త్వదీయమంతర్గతమంతరాయః॥ ౬౫

సాహంతపఃసూర్యనివిష్టదృష్టి । రూర్ధ్వంప్రసూతేశ్చరితుంయతిష్యే
భూయోయథామేజననాంతరేపి । త్వమేవభర్తానచవిప్రయోగః॥ ౬౬

నృపస్యవర్ణాశ్రమపాలనంయత్ । సఏవధర్మోమనునాప్రణీతః
నిర్వాసితాప్యేవమతస్త్వయాహం । తపస్విసామాన్య మవేక్షణీయా॥ ౬౭

తథేతితస్యాఃప్రతిగృహ్యవాచం । రామానుజేదృష్టిపథంవ్యతీతే
సాముక్తకంఠంవ్యసనాతిభారా । చ్చక్రందవిగ్నా కురరీవభూయః॥ ౬౮

నృత్యంమయూరాఃకుసుమానివృక్షా । దర్భానుపాత్తాన్విజహుర్హరిణ్యః
తస్యాఃప్రపన్నే సమదుఃఖభావ । మత్యంతమాసీద్రుదితంవనేపి॥ ౬౯

తామభ్యగచ్ఛద్రుదితానుసారీ । కవిఃకుశేధ్మాహరణాయయాతః
నిషాదవిద్ధాండజదర్శనోత్థః । శ్లోకత్వమాపద్యతయస్యశోకః॥ ౭౦

తమశ్రునేత్రావరణంప్రమృజ్య । సీతావిలాపాద్విరతావవందే
తస్యై మునిర్దోహదలింగదర్శీ । దాశ్వాన్సుపుత్రాశిషమిత్యువాచ॥ ౭౧

జానేవిసృష్టాం ప్రణిధానతస్త్వాం । మిథ్యాపవాదక్షుభితేన భర్త్రా
తన్మావ్యథిష్ఠావిషయాంతరస్థం । ప్రాప్తాసి వైదేహి పితుర్నికేతం॥ ౭౨

ఉత్ఖాతలోకత్రయ కంటకేపి । సత్యప్రతిజ్ఞేప్యవికత్థనేపి
త్వాం ప్రత్యకస్మాత్ కలుషప్రవృత్తా । వస్త్యేవ మన్యుర్భరతాగ్రజే మే॥ ౭౩

తవోరుకీర్తిః శ్వశురః సఖామే । సతాంభవోచ్ఛేదకరః పితా తే
ధురిస్థితాత్వం పతిదేవతానాం । కింతన్నయేనాసి మమానుకంప్యా॥ ౭౪

మేలెయొనరించుబుద్ధితో ♦ మెలఁగునీవు । కోరి యిటుసల్పితని యను ♦ కొనఁగఁజాల
నాపురాకృతపాపమ్మె ♦ సైఁపరాని । వజ్రపాతమ్మవలెనిట్లు ♦ పరిణమించె॥ ౬౨

నిన్నుఁబొందిన లక్ష్మిని ♦ మున్నువదలి । నన్నుఁగూడి వనంబు ♦ చన్నకతన
నతికుపితయామె నీయాల ♦ యంబునందు । నేను వసియించియుంట స ♦ హింపదయ్యె॥

దనుజ పీడితపతులగు ♦ మునిసతులకు । శరణమునొసంగిభద్రదీయ ♦ కరుణచేతఁ
బెరలనేనెట్టులభయంబు ♦ వేడఁబోదు । నీవు జేదీప్యమానుఁడై ♦ నెగడుచుండ॥ ౬౪

గర్భ్యముగ నీవు నాదు గ ♦ ర్భమ్మునందు । నునిచిన సుతేజమద్దమై ♦ యుండదేని
యీనవబుకెపడియుండ నే ♦ జీవితంబు । నీకు మోగాన నెంతయు ♦ నిష్ఫలంబు॥ ౬౫

ప్రసవమగుదుగ దృష్టిని ♦ రవినిజేర్చి । యొంటరయిన ఘోరతప మొన ♦ రింతు నేను
మాఱుజన్మమునను గూడ ♦ మరల నీవె । భర్తయౌనట్టు లెడబాటు ♦ పడకునట్లు॥ ౬౬

వర్ణములయాశ్రమమ్ముల ♦ పాలనంబు । నృపతులకు ధర్మమని విధి ♦ యించె మనువు
గాన విడనాడి నను గూడఁ ♦ గరుణతోడ । మునులకోఁ బాయు నన్నును ♦ మనుపవలయు॥

అనినవిని యామె పలుకుల ♦ కనుమతించి । తొలఁగి సౌమిత్రి కంటికి ♦ దూరమగుచుఁ
బట్టరానట్టిశోకాన ♦ భయముగొన్న । కురిసెలె సీతకంఠంబు ♦ దెబ్బదియేడ్చె॥ ౬౮

వృక్షములు పూలనెమళులు ♦ నృత్యములను । వీడు లాస్యంపుదర్భల ♦ వీడియుండె
నామెతో సమముగ దుఃఖ ♦ మందియున్న । వనమునందు మరోదన ♦ ధ్వనులు నిండె॥ ౬౯

సమిధలను దర్భలను గూర్పఁ ♦ జనెడునట్టి । బోయచంపినపక్షికిఁ ♦ బొగులునటులు
పద్యమైవెట్టె వాల్మీకి ♦ ప్రథమకవి । వచ్చె నాక్రందనధ్వనిఁ ♦ బట్టియటకు॥ ౭౦

కుశినికొని కన్ననేడుపు ♦ నడిగిసీత । యమ్మహర్షికి వందన ♦ మాచరించె
నామె గర్భిణిగానుంట ♦ నతఁడు దెలిసి । కాంచుము సుపుత్రునను చు దీ ♦ వించిపలికె॥

కల్లయపవాదమున మది ♦ కలఁగిభర్త । తొలఁగె నినుధ్యానమహిమచే ♦ నెఱిఁగినాడ
వడలఁబోకుము పరదేశ ♦ మందునుండు । జనకుని-యు సేరితివి నీవు ♦ జనకతనయ॥ ౭౨

అజ్ఞతట్టుంటకునిఁబోలి ♦ యంగఁజేసి । పూనిసత్యంబు దంభంబు ♦ మానియున్నఁ
గారణము లేక నీయందు ♦ గర్హ్యవృత్తిఁ । జూపుటను నాదు రాముపైఁ ♦ గోపమొదవె॥

సర్వమతకీర్తి మీ మామ ♦ సఖుఁడు నాకు । సజ్జనభవాళిఁ దొలఁచ నీ ♦ జనకుఁడరయ
గరితలందెల్ల నీయగ్ర ♦ గణ్యురాల । వింక నాడియా నీమీఁద ♦ జేలరాదు॥ ౭౪

చతుర్దశః సర్గః

తపస్వి సంసర్గవినీత సత్త్వే । తపోవనే వీతభయావసాస్మిన్
ఇతో భవిష్యత్యనఘప్రసూతే । రపత్యసంస్కారమయో విధిస్తే॥ ౭౫

అశూన్యతీరాం మునిసన్నివేశై । స్తమోపహంత్రీం తమసాం విగాహ్య
తత్సైకతోత్సంగ బలిక్రియాభిః । సంపత్స్యతే తే మనసః ప్రసాదః॥ ౭౬

పుష్పం ఫలం చార్తవమాహరంత్యో । బీజంచ బాలేయమకృష్టరోహి
వినోదయిష్యంతి నవాభిషంగా । ముదారవాచో మునికన్యకాస్త్వాం॥ ౭౭

పయోఘటైరాశ్రమబాలవృక్షా । న్సంవర్ధయంతీ స్వబలానురూపైః
అసంశయం ప్రాక్తనయోపపత్తేః । స్తనంధయప్రీతి మవాప్స్యసి త్వం॥ ౭౮

అనుగ్రహప్రత్యభినందినీం తాం । వాల్మీకిరాదాయ దయార్ద్రచేతాః
సాయం మృగాధ్యాసితవేదిపార్శ్వం । స్వమాశ్రమం శాంతమృగం నినాయ॥ ౭౯

తామర్పయామాస చ శోకదీనాం । తదాగమ ప్రీతిషు తాపసీషు
నిర్విష్టసారాం పితృభిర్హిమాంశో । రంత్యాం కలాం దర్శ ఇవౌషధీషు॥

తా ఇంగుదీస్నేహకృతప్రదీప । మాస్తీర్ణమేధ్యాజిన తల్పమంతః
తస్యై సపర్యానుపదం దినాంతే । నివాసహేతోరుటజం వితేరుః॥ ౮౧

తత్రాభిషేకప్రయతా వసంతీ । ప్రయుక్తపూజా విధినాతిథిభ్యః
వన్యేన సా వల్కలినీ శరీరం । పత్యుః ప్రజాసంతతయే బభార॥ ౮౨

అపి ప్రభుః సానుశయోఽధునా స్యా । దిత్యుత్సుకః శక్రజితోఽపి హంతా
శశంస సీతా పరిదేవనాంత । మనుష్ఠితం శాసనమగ్రజాయ॥ ౮౩

బభూవ రామః సహసా సబాష్ప । స్తుషారవర్షీవ సహస్యచంద్రః
కౌలీనభీతేన గృహాన్నిరస్తా । న తేన వైదేహసుతా మనస్తః॥ ౮౪

నిగృహ్య శోకం స్వయమేవ ధీమా । న్వర్ణాశ్రమావేక్షణ జాగరూకః
స భ్రాతృసాధారణభోగమృద్ధం । రాజ్యం రజోరిక్తమనాః శశాస॥ ౮౫

తామేకభార్యాం పరివాదభీరోః । సాధ్వీమపి త్యక్తవతో నృపస్య
వక్షస్య సంఘట్టసుఖం వసంతీ । రేజే సపత్నీరహితేవ లక్ష్మీః॥ ౮౬

